ఆర్యానంద సుధాలహరి

(సూరత్ తఖ్సీం విభాజ్యజ్యోతి)

గ్రంథకర్తలు :

గురుదేవులు షేక్ ఖాదర్ మస్తాన్ ఆలీషా ఖాదరిగారు

,, షేక్ దరియాహుస్సేన్ అలీషా ఖాదరిగారు

ముద్రణ ప్రదాతలు :

జనాబ్ 1 పఠాన్ ఖాశీమ్‌ఖాన్‌గారు

,, 2 సయ్యద్ గోపాలరావుగారు

,, 2 సయ్యద్ మహాబూబ్‌గారు

,, 4 సయ్యద్ బడేసాహెబ్‌గారు

కాపీరైట్ రిజిష్టర్డు 701/48
ముద్రణ ; నల చైత్రం
ప్రతులు 1000
26-4-1976

: 4-00

గ మ ని క

ఈ గ్రంథమునకు సంబంధించిన సర్వహక్కులు నా యధీనములు నా యనుమతి పొందనిది ఇందలి యే భాగము అచ్చువేయకూడదు సంగ్రహించకూడదు.

షేక్ ఖాదర్ మస్తాన్ అలీషా ఖాదరి
(గ్రంథకర్తగారి దౌహిత్రుడు)
కొమ్మాలపాడు
అద్దంకి తాలూకా - ప్రకాశం జిల్లా

ముద్రణ :
జూపిటర్ ప్రింటింగ్ ప్రెస్,
7వ లైను అరండల్ పేట, గుంటూరు-2.
ఫోన్ నెం. 21907



శ్రీమతి మస్తానమ్మగారు

(గ్రంధకర్త గారి రెండవ కుమార్తె)

కృతజ్ఞత

శ్రీ మదాత్మీయ భక్తాగ్రేసరులారా!

శ్రీ ఖాదర్ మస్తాన్ ఆలీషాఖాదరిగారు మా మాత మహనులు. వీరు ఆచల సిద్ధాంత కోవిదులు. అద్వైతతత్త్వవిదులు. బహుకాల తపస్సంపన్నులు. వీరు పరమాత్మ సాక్షాత్కార మునుబొంది తాము తరించుటయేగాక తమ సదుపదేశము వలన చెక్కుమందిని తరింపజేసి వీరు అరువదినాల్గవయేట దేహ మును చాలించిరి. యిప్పటికి డెబ్బది రెండువత్సరములైనది.

వీరి కుమారుడు షేక్ దర్యాహుసేని ఆలీషా ఖాదరి. తమతండ్రిగారివద్దనే ఉపదేశమునుపొంది తదుపరి తండ్రిగారి వద్దనే ఖిలాఫత్ అనగా పీఠాధిపత్యమును బడసి, తండ్రిగారి శిష్యులకు తమశిష్యులకు సర్వధర్మములు బోధించి, తమ మధుర సుభాషితములచే ప్రజలకానంద పరవశులచేసి. వీరి ముప్పది మూడవయేట పరలోకప్రాప్తులైరి. వీరు పరలోకమునకుచేరి, యిప్పటికి అరువదిరెండు సంవత్సరములయ్యెను. యీ తండ్రి కుమారుల ఉరుసు తదాది మొదలు యిప్పటివరకు చాలా వైభవముగానే జరుగుచున్నది.

శ్రీ మామాతా మహుని శిష్యులలో శ్రీ మామాయయ్య గారి శిష్యులలో అనేకమంది పండితులు, కవులు, పీఠాధిపత్యము

కృతజ్ఞత

శ్రీ మదాత్మీయ భక్తాగ్రేసరులారా!

శ్రీ ఖాదర్ మస్తాన్ ఆలీషా ఖాదరిగారు మా మాత మహులు. వీరు అచల సిద్ధాంత కోవిదులు. అద్వైతతత్వవిదులు. బహుకాల తపస్సంపన్నులు. వీరు పరమాత్మ సాక్షాత్కారమును బొంది తాము తరించుటయేగాక తమ సదుపదేశము వలన వెక్కుమందిని తరింపజేసి వీరు అరువదినాల్గవయేట దేహమును చాలించిరి. యిప్పటికి డెబ్బది రెండువత్సరములైనది.

వీరి కుమారుడు షేక్ దర్యాహుసేని ఆలీషా ఖాదరి. తమతండ్రిగారివద్దనే ఉపదేశమునుపొంది తదుపరి తండ్రిగారి వద్దనే ఖిలాఫత్ అనగా పీఠాధిపత్యమును బడసి, తండ్రిగారి శిష్యులకు తమశిష్యులకు సర్వధర్మములు బోధించి, తమ మధుర సుభాషితములచే ప్రజలకానంద పరవశులచేసి. వీరి ముప్పది మూడవయేట పరలోకప్రాప్తులైరి. వీరు పరలోకమునకుచేరి, యిప్పటికి అరువదిరెండు సంవత్సరములయ్యెను. యీ తండ్రి కుమారుల ఉరుసు తదాది మొదలు యిప్పటివరకు చాలా వైభవముగానే జర్గుచున్నది.

శ్రీ మాతామహుని శిష్యులలో శ్రీ మామాయయ్య గారి శిష్యులలో అనేకమంది పండితులు, కవులు, పీఠాధిపత్యము

పొందినవారు కలరు. కాని, (శ్రీ)వారి రచన భక్తుల వాఙ్మాలవ నున్నది. అవిసేకరించి, వక గ్రంథముగా తయారుచే పాఠకలోకమున కందించవలయునను తలంపు యేవక్కరి కలుగక పోవుటచాల శోచనీయమైన విషయము. కొంతకాలమ నకు మాతల్లిగారగు (శ్రీ) మస్తానమ్మగారు బయలుదేరి తం గారి అన్నయ్యగారి శిష్యులకు సర్వధర్మములు బోధించి అనే సమావేశములలో పాల్గొని తండ్రిగారి అన్నయ్యగారి కీర్తి చాటెంచి, తండ్రికి తగిన కుమార్తె, అన్నకు తగిన చెల్లెల పించుకొని, కొమ్మాలపాడు పీఠము సజీవముగనున్నదని నిరూ పించిన ఘనత మా తల్లిగారికే దక్కినది.

తదుపరి కొంతకాలమునకు నన్ను వెంటబెట్టుకొని కేవలము పుత్రవాత్సల్యతోగాక, శిష్యవాత్సల్యతో సర్వ ధర్మములు బోధించుచుండెడువారు. కాని, యెందరెందరో మహానుభావుల రచనలు గ్రంథరూపముగా ప్రతిచోట గన్పించుచున్నవి. మన మహాపురుషుల రచనలెందున గానరాకుండుట చూచి చాల విచారముగలిగి అమ్మ తాతగారి మామగారి తత్వములు వక చోటవున్నవా యని అడిగితిని, అందుకు మా తల్లి గారు అచట చట శిష్యులవద్ద యున్నవి కాని గ్రంథరూపముగ వ్రాసినవారు లేరని చెప్పిరి.

1946వ సంవత్సరములో వినుకొండ తాలూకా ముప్పాళ్ల భక్తులు మమ్ములను ముప్పాళ్ళ వచ్చులాగున కోరిరి. వారి

పొందినవారు కలరు. కాని, (శ్రీ)వారి రచన భక్తుల వాఙ్మాలము నున్నది. అవిసేకరించి, ఒక గ్రంథముగా తయారుచేసి పాఠకలోకమున కందించవలయునను తలంపు యేవక్కరికి కలుగక పోవుటచాల శోచనీయమైన విషయము. కొంతకాలము నకు మాతల్లిగారగు (శ్రీ) మస్తానమ్మగారు బయలుదేరి తండ్రి గారి అన్నయ్యగారి శిష్యులకు సర్వధర్మములు బోధించి అనేక సమావేశములలో పాల్గొని తండ్రిగారి అన్నయ్యగారి కీర్తిని చాటించి, తండ్రికి తగిన కుమార్తె, అన్నకు తగిన చెల్లెలని పించుకొని, కొమ్మాలపాడు పీఠము సజీవముగనున్నదని నిరూ పించిన ఘనత మా తల్లిగారికే దక్కినది.

తదుపరి కొంతకాలమునకు నన్ను వెంటబెట్టుకొని కేవలము పుత్రవాత్సల్యతోగాక, శిష్యవాత్సల్యతో సర్వ ధర్మములు బోధించుచుండెడువారు. కాని, యెందరెందరో మహానుభావుల రచనలు గ్రంథరూపముగా ప్రతిచోట గన్పించుచున్నవి. మన మహాపురుషుల రచనలెందున గానరాకుండుట చూచి చాల విచారముగలిగి అమ్మ తాతగారి మామగారి తత్వములు వక చోటవున్నవా యని అడిగితిని, అందుకు మా తల్లిగారు అచట చట శిష్యులవద్ద యున్నవి కాని గ్రంథరూపముగ వ్రాసినవారు లేరని చెప్పిరి.

1946వ సంవత్సరములో వినుకొండ తాలూక ముప్పాళ్ళ భక్తులు మమ్ములను ముప్పాళ్ళ వచ్చులాగున కోరిరి. వారి

కోరికపై మాతల్లిగారు నేను ముప్పాళ్ళ వెళ్ళినాము. అచట భక్తుల సమక్షములో యీ తత్వములు గానము చేసినాము. ఆ భక్తులు విని యీ తత్వముల గ్రంథము కావలయుననికోరిరి. అందుకు యీ గ్రంథములు అచ్చు వేయలేదని సమాధానము చెప్పితిమి. అపుడు ఆ గ్రామస్తులు పులుకూరి వెంకయ్యగారు వీరి ధర్మపత్ని రమణమ్మగారు నాయన యీగ్రంథము అచ్చు వేయుటకయ్యే ఖర్చు మేము భరిస్తామని ప్రయత్నము చేయ వలసిందిగా వాగ్దానము చేసిరి. ఆమాటవిని నేను మాతల్లిగారు స్వస్థానము చేరినాము.

కాని యీ తత్వములు ఒక్కచోట చేరుటెట్లు అనేది చాల చీకాకుకలిగినది. అపుడు మా తల్లిగారు నాయన యిదివరలో మా నాయనగారి శిష్యుడు తంగెడ వాస్తవ్యులైన శ్రీ నరసింహ్మయ్యగారు అచ్చు ప్రయత్నము చేసియున్నారు. కాని అది యేకారణముచేతనో ఆగిపోయినది. ఆగ్రంథమక్కడ లభించవచ్చునని చెప్పినారు. కాని ఆసమయమునకు వారు లేకపోవుట నాకు సహాయముగానుండె మా అన్నయ్యగారు లేకపోవుట. నాజన్మకుపూర్వమే మాతాతమహులు, మేనమామ గారు లేకుండుట చాల దురదృష్టమని కొంతసేపు విచారించి, తదువరి బయలుదేరి నరసరావుపేటవచ్చి విచారించగ శ్రీ నరసింహ్మయ్యగారి ధర్మపత్నియగు లక్ష్మీనరసమ్మగారు వారి శిష్యులవద్దకొచ్చియున్న విషయము తెలిసి అచటకెళ్ళి వారిని విచారించగా యెత్తివ్రాసియున్న గ్రంథము నాకొప్పజెప్పిరి.

కోరికపై మాతల్లిగారు నేను ముప్పాళ్ళ వెళ్ళినాము. అచట భక్తుల సమక్షములో యీ తత్వములు గానము చేసినాము. ఆ భక్తులు విని యీ తత్వముల గ్రంథము కావలయుననికోరిరి. అందుకు యీ గ్రంథములు అచ్చు వేయలేదని సమాధానము చెప్పితిమి. అపుడు ఆ గ్రామస్తులు పులుసూరి వెంకయ్యగారు వీరి ధర్మపత్ని రమణమ్మగారు నాయన యీగ్రంథము అచ్చు వేయుటకయ్యే ఖర్చు మేము భరిస్తామని ప్రయత్నము చేయవలసిందిగా వాగ్దానము చేసిరి. ఆమాటవిని నేను మాతల్లిగారు స్వస్థానము చేరినాము

కాని యీ తత్వములు ఒక్కచోట చేరుటెట్లు అనేది చాల చీకాకుకలిగినది. అపుడు మా తల్లిగారు నాయన యిదివరలో మా నాయనగారి శిష్యుడు తంగెడ వాస్తవ్యులైన శ్రీ నరసింహ్మయ్యగారు అచ్చు ప్రయత్నము చేసియున్నారు. గాని అది యేకారణముచేతనో ఆగిపోయినది. ఆగ్రంథమక్కడ లభించవచ్చునని చెప్పినారు. కాని ఆసమయమునకు వారు లేకపోవుట నాకు సహాయముగానుండె మా అన్నయ్యగారు లేకపోవుట. నాజన్మకుపూర్వమే మాతామహులు, మేనమామగారు లేకుండుట చాల దురదృష్టమని కొంతసేపు విచారించి, మరి బయలుదేరి నరసరావుపేటవచ్చి విచారించగ శ్రీ నరసింహ్మయ్యగారి ధర్మపత్నియగు లక్ష్మీనరసమ్మగారు వారి ష్యులవద్దకొచ్చియున్న విషయము తెలిసి అచటకెళ్ళి వారిని విచారించగా మెత్తివ్రాసియున్న గ్రంథము నాకొప్పజెప్పిరి.

[illegible] శ్రీ [illegible] చన భక్తుల వాగ్మూలము [illegible] గ్రంథముగా తయారుచేసి [illegible] తలంపు యేవక్కరికి [illegible] విషయము. కొంతకాలము [illegible] శ్రీ [illegible] గారు బయలుదేరి తండ్రి [illegible] ధర్మములు బోధించి అనేక [illegible] గారి అన్నయ్యగారి కీర్తిని [illegible] అన్నకు తగిన చెల్లెలని [illegible] సజీవముగనున్నదని నిరూ[illegible] నది.

[illegible] వెంటబెట్టుకొని కేవలము [illegible] సర్వ ధర్మములు [illegible] మహానుభావుల [illegible] గన్పించుచున్నవి. మన [illegible] చూచి చాల [illegible] మామగారి తత్వములు పక [illegible] మా తల్లిగారు అచట [illegible] గ్రంథరూపముగ వ్రాసినవారు [illegible]

[illegible] తాలూకా ముప్పాళ్ల [illegible] నమ్మలాగున కోరిరి. వారి

కోరికపై మాతల్లిగారు నేను ముప్పాళ్ళ వెళ్ళినాము. అచట భక్తుల సమక్షములో యీ తత్వములు గానము చేసినాము. ఆ భక్తులు విని యీ తత్వముల గ్రంథము కావలయుననికోరిరి. అందుకు యీ గ్రంథములు అచ్చు వేయలేదని సమాధానము చెప్పితిమి. అపుడు ఆ గ్రామస్తులు పులుకూరి వెంకయ్యగారు వీరి ధర్మపత్ని రమణమ్మగారు నాయన యీ గ్రంథము అచ్చు వేయుటకయ్యే ఖర్చు మేము భరిస్తామని ప్రయత్నము చేయ వలసిందిగా వాగ్దానము చేసిరి. ఆమాటవిని నేను మాతల్లిగారు స్వస్థానము చేరినాము.

కాని యీ తత్వములు ఒక్కచోట చేరుటెట్లు అనేది చాల చీకాకుకలిగినది. అపుడు మా తల్లిగారు నాయన యిదివరలో మా నాయనగారి శిష్యుడు తంగెడ వాస్తవ్యులైన శ్రీ నరసింహ్మయ్యగారు అచ్చు ప్రయత్నము చేసియున్నారు. కాని అది యేకారణముచేతనో ఆగిపోయినది. ఆగ్రంథమక్కడ లభించవచ్చునని చెప్పినారు. కాని ఆసమయమునకు వారు లేకపోవుట నాకు సహాయముగానుండె మా అన్నయ్యగారు లేకపోవుట. నాజన్మకుపూర్వమే మాతామహులు, మేనమామ గారు లేకుండుట చాల దురదృష్టమని కొంతసేపు విచారించి, తదువరి బయలుదేరి నరసరావుపేటవచ్చి విచారించగ శ్రీ నరసింహ్మయ్యగారి ధర్మపత్నియగు లక్ష్మీనరసమ్మగారు వారి శిష్యులవద్దకొచ్చియున్న విషయము తెలిసి అచటకెళ్ళి వారిని విచారించగా యెత్తివ్రాసియున్న గ్రంథము నాకొప్పజెప్పిరి.

అప్పుడా గ్రంథసహాయముచే పులుకూరివారి ద్రవ్యసహాయముచే ప్రథమకూర్పు అచ్చు వేయించగలిగినాము. కాని అచ్చు పొరపాట్లు జరిగినందువలన మనసు తృప్తిజెందలేకపోయినది.

1956వ సంవత్సరములో నేను మాతల్లిగారు విప్పర్ల గ్రామమునకు వెళ్ళినాము. అచట మాచవరం పేకు మస్తాన్ సాహెబ్ కలసి నాయన యిక్కడికి సమీపమున కొత్తపల్లి యను నొకగ్రామమున్నది. అచట శ్రీమతి కొల్లి కోటీశ్వరమ్మ గారి ఆధ్వర్యమున నొక ఆరాధన యీ రోజున జరుగనున్నది. రావలసినదిగా కోరినారు. సరేనని కొత్తపల్లి వెళ్ళినాము. అప్పుడు యీ పేకు మస్తాన్ సాహెబ్ శ్రీమతి కొల్లికోటేశ్వరమ్మ గారితో అమ్మ వీరు కొమ్మాలపాడు శ్రీ ఖాదరార్యులవారి కుమార్తె మస్తానమ్మగారు వీరి కుమారుడు ఖాదరయ్యగారని చెప్పినారు. అప్పుడు యెంతో ఆనందముకలిగి భక్తి శ్రద్ధలతో సమీపించి నాయన తమ రాకకోసము యెన్నో పర్యాయములు తమకు కబురంపినాను. కాని దైవికముగ తమరాక మమ్ములను ఆనందాబ్ధిలో ముంచినదని, పట్టరానిసంతోషముచే వెంటనే మొగల్ దావులమ్మగారికి, పఠాన్ ఖాశింఖాన్ గారికి తెలియ చేసిరి. ఆమాటవిని వెంటనె వారొచ్చి మమ్ములను కలుసుకొని చాల ఆనందించిరి.

ఆరాత్రి భక్తాదులందరుకలసి సత్కాలక్షేపముజరిపినారు. తెల్లవారి ప్రయాణము చేయుచుండగ శ్రీమతి కొల్లి కోటేశ్వరమ్మగారు, మొగల్ దావులమ్మగారు, పఠాన్ ఖాశింఖాన్ గార్లు

షేక్ ఖాదర్ మస్తాన్ అలిషా ఖాదరిగారు బేగం జాన్ బీబీ.

కలసి నాయన తమరు మమ్ములను మరువక అప్పటప్పుడు వస్తుండ వలసినదిగా యెంతో భక్తితో కోరిరి. సరేనని మాటయిచ్చి, ఆమాట ప్రకారము కొత్తపల్లి తరచుగ వెళ్ళటము జరుగు చున్నది. అచట చాలమంది శిష్యులేర్పడిరి. పఠాన్ ఖాశిం ఖాన్‌గారి రెండవ బావమరిదియగు సయ్యద్ మహాబూబ్, వీరి ధర్మపత్ని సుబహాన్‌బీబి యీ ఉభయులు నావద్దనె ఉపదేశము పొందిరి.

గడచిన ఆరాధన సమయమందు మన గ్రంథము కొరకెందరో తహ తహ పడటము మహా బూబ్ విని నాయన ఆ గ్రంథములు అచ్చు ప్రయత్నము చేయుట మంచిది. దానికయ్యే ఖర్చు నేను భరిస్తానని మాట యిచ్చినారు.

గ్రంథమంత పొరపాట్లున్నవి. దీనిని సంస్కరించి శుద్ధ ప్రతి తయారుచేయు వారెవారాయని ఆలోచించి శ్రీ మహావాది వెంకటరత్నముగారైతే దీనినిసరిచేసి యివ్వగలరని ఆసించి వారివద్దకు వెళ్ళిచెప్పినాము సరేనని గ్రంథము తీసుకొని దాతల వంశావళి గ్రంథకర్తగారిస్తవము శ్రీవారి జీవిత చరిత్ర కొన్ని తత్వములుయెత్తి వ్రాయగలిగినారు. వారు బహుకార్యభారము వహించి యున్నందున సమయమునకు తీరుబాటు చిక్కక, అసంపూర్తిగానే గ్రంథమొప్పజెప్పిరి.

అయ్యో దైవమా ఈ పని ఆగిపోవలసినదేనా యని యంతో విచారము కలిగినది. నాకు సహాయపడువారెవరాయని విచారించితిని. వెంటనే వకమాట గుర్తుకొచ్చినది. మునగపాడు

వాస్తవ్యులు టీచర్ షేక్ మొహిద్దీన్ పీరాగారైతే నాకు సహాయపడగలుగుతారని వారివద్దకు మనిషిని పంపినాను. వెంటనే వారు బయలుదేరి వచ్చి యీ విషయంవిని చాల హర్షించి నాకు సహాయముగ వుండి మిగిలిన తత్వములన్నియెత్తి వ్రాసి మాతల్లిగారి స్తవము కొన్ని పద్యములు వ్రాసి, నూరుల్ తఖ్సీం. అనుమహమ్మద్ ప్రవక్త గారి చరిత్ర ఉర్దులో మా మాత మహులు వ్రాసి యున్నారు. కొంతమంది పెద్దల కోరికపై నేను తెనుగించి యున్నాను. దానికికూడ కొంతవరకు సంస్కరించి శుద్ధ ప్రతి తయారుచేసియిచ్చినారు.

(శ్రీ) మహావాది వెంకటరత్నముగారికిన్ని శ్రీ మొహిద్దీన్ పీరా గారికిన్ని సర్వదాకృతజ్ఞుడను. పక వంశములో పరిశుద్ధులు జన్మించిన వారి మున్నూడు తరములవారు పరిశుద్ధులగుదురని పెద్దలు వచించినట్లుగా, సయ్యద్ మౌలాసాహెబ్ గారి వంశము లోను, పఠాన్ ఖాశిం ఖాన్ గారి వంశములోను సర్వులు ఆయురారోగ్య అయిశ్వర్యాభివృద్ధితో పుత్ర పౌత్రాభివృద్ధి, కలిగి దైవానుగ్రహము బడయుట కొరకు దేవుని ప్రార్థించి వారి కృతజ్ఞతను బడయ గోరెదను.

ఇట్లు,

షేక్ ఖాదర్ మస్తాన్ ఆలీషా ఖాదరి,

గ్రంథకర్త గారి దౌహిత్రుడు.

కొమ్మాలపాడు.

శ్రీ ఖాదర్ మస్తాన్ అలీషాఖాదరీ

సంస్తవము

రచయిత : *మహావాది వేంకటరత్నము*

స్థిరసంకల్పుఁడవై మహాఘనుఁడవై దివ్యప్రభావుండవై
పరమార్థంబును దెల్పు కేవలుఁడవై బ్రహ్మంబవై ఘోరసం
సరణాంభోధిఁ దరింపఁజేసెడి సదాచార్యుండవై యొప్పు ని
న్నెఱుఁగన్ ఖాదరుదేశికేంద్ర! తరమా నే యెట్లుమాబోంట్లకున్?

కామక్రోధ మదాదులం జదిమి, లోకశ్రేయముం గూర్పఁగా
భూమిం బుట్టి మహోపదేశికుఁడవై బోధించి తత్త్వార్థముల్
నీమం బొప్పఁ దరింపజేసితి ప్రజానీకంబు; ఖాదర్ గురూ!
నీ మహాత్మ్య మెఱింగి చెప్పఁగల పాండిత్యంబు మాకున్నదే?

సీ. పరతత్త్వ విద్యయే పట్టుపడ్డది కాని
ఐహిక విద్య నీ కసలు రాదు;
సంసృతి మర్మంబు చాటి చెప్పితి కాని
శాస్త్రరహస్యాలు చదువలేదు;
వేదాంతవీథుల విహరించితివి కాని
భోగభాగ్యాలకై పాకు లేదు;
పరహితకారివై ప్రతికితివే కాని
స్వార్థంబునకు శ్రమంపడఁగ లేదు;

గీ. మహిమ గలవాఁడవయ్యు సామాన్యునట్లు
మెలఁగితివి కాని గొప్పలు వలుక లేదు;
నిన్ను వర్ణింప మేమేమి నేర్తుమయ్య
దివ్యగుణవర్య! ఖాదరు దేశికార్య!

సీ. నిగమాగమార్థముల్ నీకు నీవే నేర్చి
తెలియని వారికు బోధించినావు;
విషయేచ్ఛ తగదని వివరించి చెప్పంగ
విజితేంద్రియుండవై వెలిఁగినావు;
భవతారకంబైన పరతత్వముం దెల్పి
మంచి మార్గంబు చూపించినావు;
భగవదంశంబున బ్రభవించి పెంపొంది,
శిష్యలోకమును రక్షించినావు;

గీ. నీకు సరినీవె గాక యీలోకమందుఁ
బరులతో నిన్నుఁ బోల్పంగ భావ్యమగునె?
సగుణ నిర్గుణములకును సాక్షివీవు
దివ్యగుణసాంద్ర! ఖాదరు దేశికేంద్ర!

సీ. గురుఁడే పరుండని గుర్తింపవలెనంచు
పరమార్థలాభంబు పంచినావు;
భవ మనిత్యంబని భావింపవలె నంచు
భాగవతార్థమ్ము పలికినావు;

ఆశ పాశంబని యరయఁగావలెనంచు
నిష్కామయోగంబు నేర్పినావు;
ఇహము శూన్యంబని యెఱుఁగంగవలెనంచు
వైరాగ్య గీతంబు పాడినావు;

గీ. భక్తలోకంబుపాలి కల్పంబవగుచు.
పామర జనంబుపాలి దీపంబ వగుచు,
వఱలినావు; నిత్యుండవై మెఱసినావు;
దివ్యగురుచంద్ర! ఖాదరు దేశికేంద్ర!

సీ॥ కల్యంధమునఁ జిక్కి కనలేని జగతికి
వెలుతురుబాట చూపించినావు;
జీవరూపముగాక శివరూపము ధరించి,
సమబుద్ధితోఁ బనుల్ జరిపినావు;
కలరూపెఱిఁగి పద్మదళ కంకణంబట్లు
ప్రజలలో నొకఁడుగా బ్రతికినావు;
ధర్మస్వరూప తత్త్వము నెల్ల గ్రహించి,
స్వపర భేదంబును జంపినావు;

గీ. అచలతత్త్వ రహస్యంబు నవగతంబు
చేసికొన్నావు; జగతికిఁ జెప్పినావు;
అరయ సామాన్య నరులు నిన్నెఱుఁగ లేరు
పరమ గుణగణ్య! ఖాదరు గురువరేణ్య!

సీ. ఇషణత్రియంబున కేనాఁడు లొంగక,
తగ గృహస్థుండవై తనరినావు;
తాపత్రియమునకు దాసోహ మనఁబోక,
పరమాత్మ సేవలో బ్రతికినావు.
అంతర్విరోధుల కాశ్రయ మియ్యక,
విషయదూరుండవై వెలిఁగినావు;
ఆశాపిశాచికి నంజలింపఁగఁ బోక,
నిత్యతృప్తుఁడవై నెగడినావు;

గీ. ముక్తిసాధని వాసివై మూఢమతుల
నెందఱెందఱినో కృపనేలినావు;
నీ మాహాత్మ్యంబు గొండాడ నేర రెవరు;
దివ్యగుణధుర్య! ఖాదరు దేశికార్య!

క. అచలుండని నిను గొప్పగ
సుచరిత్రులు వలుకుచుంద్రు శుద్ధమనస్కుల్;
కుచరిత్రులు నీ భగవ
ద్వచనమ్ములు వినఁగఁబోరు పాపమనస్కుల్.

గీ. తావకీన కైవల్య తత్వంబు మాకు
నెఱుఁగరానిది ఖాదరు గురువరేణ్య!
భక్తితో నీ సమాధికిఁ బ్రాంజలింతు
మయ్య! మముఁ బ్రోవుమయ్య! దయాంబురాశి!

* * *

శ్రీ దరియా హుస్సేన్ ఆలీషా ఖాదరి

సంస్తవము

రచయిత : శ్రీ మహావాది వెంకటరత్నము

శ్రీ రమణీయమై సుజనసేవితమై పరతత్వ బోధలం
గోరిన భక్తులెల్ల రకుఁ గోర్కెలొసంగెడు కల్పభూజమై
తీరని కర్మబంధములఁ దీర్చెడు శ్రీ దరియా మహత్వమున్
వారక సన్నుతించెద మపారభవాంబుధి నిస్తరింపఁగన్.

సీ. తండ్రికిఁ దగినట్టి తనయుఁడంచు నుతింపఁ
ప్రజలకుఁ బూజ్యుఁడై పరగినాఁడు
కారణ జన్ముఁడై కల్మష దూరుండై
నిత్య ప్రకాశుఁడై నెగడినాఁడు
విశ్రుత జ్ఞానియై వేదాంత వేదియై
ధర్మవారాశియై తనరినాఁడు
కొమ్మాల పాడులో నిమ్ముగా వసియించి
చిన్మయానందుఁడై చెలఁగినాఁడు

గీ. శిష్యకోటికి తత్వంబు చెప్పినాఁడు
విబుధులకు ముక్తిపథము చూపించినాఁడు
అతఁడు సామాన్యుఁడే దరియా గురుండు
పుడమి నవతరించిన సిద్ధమూర్తిగాక!

సీ. సంసార బంధాలు సడలిపోవుటకునై
హంస స్వరూపంబు నమరఁ దెలుపు
విపరీత భావాలు విరిసిపోవుటకునై
మంత్రోపదేశంబు మాటి యొనర్చు
పదిలంబుగ మనస్సుఁ బట్టి యుంచుటకునై
చిన్ముద్రిభావ వైచిత్రి చెప్పు
పరమాత్మపై బుద్ధి స్థిర మొనర్చుటకునై
ఆత్మావలోకన మందఁజేయు

గీ. తనకడకువచ్చు దీనుల దయను గనును
ఉన్నదున్నట్లు చెప్పఁ బ్రసన్నుఁ డగును
అతఁడు పరమాత్ముఁడే దరియా హుసేను
పుడమి నవతరించిన సిద్ధమూర్తిగాక!

గీ. ఆ ఫరీద్బీబి యేమి పుణ్యంబువలన
పొందెనో నిన్ను గురురాయ! పుత్రకునిఁగ
ఆమె నిజముగా ధన్యరా; లేముగూడ
ధన్యులము శిష్యులముగాన; దయను గనుము,

* * *

శ్రీ ఖాదర్ మస్తాన్ అలీషా ఖాదరి

వంశావళి

శ్రీనిలయమ్మైన గుంటూరుసీమలోనఁ
కలదు నాయనివల్లెనా గ్రామ మొకఁడు;
భిన్న భిన్న మతస్థు లందున్న నేమి
బ్రదుకుచుంద్రు సగర్భ్యుల వగిది నెపుడు

గీ. సాహెబులలోన సాలారుషా యనంగ
నొక్క ముస్లిము గలఁడు గుణోత్తరుండు;
వానిభార్య ఖాశింబీబి-పరమసాధ్వి;
వల్లెవారి కాదర్శదంపతులువారు.

క. ఈదంపతులకు వాసిగ
ఖాదరు మస్తానలీష ఖాదరి-మఱి యా
మీఁద మహమ్మదు ఖాశిము
సోదరులై పుట్టినారు సుభగచరిత్రుల్.

అనుజునికంటె-అన్న మహితాత్ముఁడు; చిన్నతనంబునుండియే
ఘనగతులం జరించుచు, నఖండ మహత్తుల వెల్లడించుచున్,
గనుఁగొను వారికిం బమలు గప్పుచు, తాత్త్విక చింతనమ్ముతో
ననిశము నొప్పె తా నొక మహత్తర యోగ సమాధినిష్ఠతో

అతఁడు తపస్వియయ్యు గృహిస్థుఁడై తనదార ఫరీదుబీబితో
హితవుగఁ గాఁపురించుచు, మతేగతి మాయకు లోనుగాక సం
తతిఁగనె నొక్క నందనుని-నందన లిర్వుర; తత్త్వవేత్తయై
బ్రతుకు తరింపఁజేసికొనె; పామరకోటికిఁ జూపె సద్గతుల్.

గీ. ఆ కుమారుఁడు (శ్రీ)దరియాహుసేను
బాల్యదశయందె యెల్లర బ్రమ పడంగ
మునుపు చదివిన చందాన ముచ్చటించె
అమ్మహాచలతత్త్వ రహస్యములను.

తనయుని తత్త్వశేముషికి తండ్రి కడుంగడు తృప్తినొంది, యిం
కను నతఁడే మహర్షి యెటుఁగన్ వలెనో యది చెప్పి, దిద్దితీ
ర్చెను తనయంతవానిఁగ; విశేషమతిన్ దరియాహుసేనునున్
జనకునివోలె నొప్పె బుధసన్నుతుఁడై గురుశేఖరుండునై.

సీ. తండ్రిపోయినమీఁద తనపెద్దతోడు ఖా
తుంబీబిపెండ్లి ముందుగనొనర్చె;
ఆమె మగండు మహమ్మదు సాహెబు;
గనికపూడి యనెడు గ్రామవాసి;
తానుగృహస్థుఁడై తన చిన్నతోడు మ
స్తాన్‌బీబి పెండిలి జరిపె నతఁడు;
ఆమెభర్త చినమహమ్మదు ఖాశిము;
బంధువు - కొమ్మాలపాటివాసి;

గీ. అక్క సెల్లెంద్రయం దక్క అన్నిగతుల
చదువుకొన్నది; తండ్రికిఁ జాలినయది;
ఓనమాలైన రావు మస్తానుబీబి;
కైననేమామె ఆయమ్మ యన్నియెఱుఁగు

సీ. ఒకసారి విన్నది యిఁక మర్చిపోవదు;
ఆమె మేధాశక్తి యద్భుతంబు;
ఏమి రాకున్నను ఏన్నో యెఱిఁగినట్లు
బ్రహ్మతత్వముఁగూర్చి పలుకఁగలదు;
ఏ మతగ్రంథము నెఱుఁగ కున్ననునేమి
గీతా ఖురానుల నీతిచెప్పు;
అరయ శబ్దజ్ఞాన మసలు లేకున్నను
నిర్దుష్టముగఁ బల్కనేర్చు సభల

ఆ. దైవభక్తియందు - తత్త్వబోధనమందు
తండ్రికన్న కేమి తగ్గఁ బోదు;
మంచితనమునందు మస్తాను బీబికి
సాటిలేదు; వేఱుమాటలేదు.

సీ. ఆ తల్లి కడుపున నైదుగురు కుమాళ్ళు
పుట్టిరి తొలిపుట్టు పున్నమునను;
మాతామహుని పేర మఱి పెద్దవాఁ డొప్పు;
అతనితమ్ములు దరియా హుసేను.

మహాబూబు సుబహాని, మహామదుఖాశిము,
నాయబ్ రసూలనునల్వు; రండు
పెద్దవాఁడన్నింట పెద్దవాఁడై గుణ
వంతుఁడై కొమ్మాలపాడులోని

సీ. అచలగురుపీఠికాధిపత్యము వహించి,
తన్నుఁ గనవచ్చు శిష్యసంతానమునకు
తత్త్వబోధలుసేయుచు, తాతగారి
పేరు నిలఁబెట్టె; విజ్ఞానభిక్షు పెట్టె.

క. ఖాదరు మస్తానలిషా
ఖాదరి తాతయ్యకీర్తి కడలుకొనంగా
తా దారసుతాదులతో
ఆదర్శ మహోపదేష్టయై మనుచుండెన్.

క. ఆయమ ఖాతూన్‌బీబీ
ఈయన తొలిజాయ పుణ్యగృహిణిగ నొప్పెన్
నాయబ్ మాలా పుత్రిక;
ఆయముఁ డామెను వారించె నతిసర్దయుఁడై.

గీ. ఆమె కిద్దఱు పుత్రిక - లందగత్తె;
లొక్క పుత్రుఁడు గల్గిరి; దిక్కులేని
వారలంజేసి యాతల్లి స్వర్గమేఁగె;
దైవనిధిదాట నెవ్వరి వశముగాదు.

గీ. ప్రియసతీమణి దుఃఖమ్ము పెద్దమ్రింగి
కాఁపురము పాడుగాకుండ ఖాదరయ్య
ఆమె చెల్లెలు - జాన్ బీబి - నతివమిన్నఁ
గోరి పెండ్లాడె మనుగడ కొనలుసాఁగ.

గీ అక్కనన్నింట మఱపించి యధికభక్తిఁ
ప్రాణనాథునిఁ గొల్చుచు, జానుబీబి
కడుపుఫలియింప సుతపంచకంబుఁ గాంచె;
ఖాదరీ వంశమభివృద్ధి గాంచె నిట్లు.

* * *

శ్రీమతి మస్తానమ్మ స్తుతి పద్యావళి

రచయిత : షేక్ మొహిద్దీన్ పీరా

శ్రీ అల్లాః కరుణామయుండు హితుల న్నేమంబు నన్బ్రోచుచున్
ఆ అల్లాః దయతోడ హీనగతుల న్నజ్ఞానము న్ద్రుంచగన్
శ్రీ అల్లాః కరుణ న్రసూలు ప్రభు సుశ్శీలాత్ము బంపెన్మహిన్
శ్రీ యా మహమ్మదు వంశమందు వెలసెన్ శ్రీ ఖాదరార్యుండిలన్.

సీ॥ నాయుని పల్లెలో నారాధ్య ధనుడవై
కొమ్మాలపాడులో కొలువు దీర్చి
జ్ఞాని షరీఫ్బీబి రాణితో సుఖియించ
దర్యా హుశేని యుద్ధరణి వెలిగ
మస్తాను బీబియు మమతల పుట్టిల్లు
కూతురై జన్మింప కోర్కెదీర
శిష్యులం గూడి యశేష జ్ఞానంబుల
గాన మొనర్చు నో! ఖాదరయ్య.

గీ. ఏమి చెల్పుదు నీదివ్య సచ్చరిత్ర
వంశమర్యాదలెవ్వడు వసుధనిల్వ
మస్తనమ్మ సుగర్భాన మరలబుట్టె
ఖాదరై తిరిగై కొమ్ము వందనములు

గీ. అమ్మ సిరులమ్మ మాయమ్మ అర్యులమ్మ
కాలజ్ఞానమ్మ సురలమ్మ ఘనులకమ్మ
పాసగ జీవాత్మ పరమాత్మ బోధలమ్మ
కానలేమమ్మ మస్తాను ఖాదరమ్మ

చిఱునగు మోమునందు సిరిచిందులు ద్రొక్కుచునుండు నిండుసం
బరమున చంద్రబింబమటు బంగరు తేజము వెల్గుచుండు తా
మరియుచు బోధ సేయ మణిముత్యములచ్చట రాలుచుండు నా
తిరుగుణ శీలి లేదుకద దేవుని చెంతకు జేరె స్వర్గమున్.

సీ. ఎచ్చోట నిలుచున్న నెనలేసి నీ దివ్య
పదములు ప్రేమతో ప్రజలు మ్రొక్కు
ఎచ్చోట కూర్చున్న నెందరెందరో గూడి
వినుచుండ్రు నీనోటి వేదవాక్కు
ఎవ్వడొత్తురోయంచు నెదురు జూచుచునుండు
శిష్యుల భక్తుల చేరదీసి
మనసార దీవించి మహతంబు బోధించి
విజ్ఞాన ధనమును వెలుగునిచ్చి

గీ. మమ్ము బ్రోచితివిగదమ్మ మరువమమ్మ
ఆరబోదమ్మ నీజ్యోతి యవనియందు
మమ్ము కరుణించి దీవించు మస్తనమ్మ
ఖాదరయ్యతో స్వర్గాన గంతులిడుచు.

* * *

ఓమ్

శ్రీ ఖాదర్ మస్తాన్ అలీషాఖాదరి

పవిత్ర జీవిత చరిత్ర

ఇది యీనాటి కథకాదు; క్రీస్తుశకము పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్థమునకు చెందినది.

అది వాయనివల్లె; ప్రకాశం జిల్లా - చీరాల తాలూకా వేటపాలెం శివారు. ఆపల్లెలో అన్ని తెగల ప్రజలు ఉన్నారు. హిందువులతోపాటు మహమ్మదీయులును పెక్కుమందిఉన్నారు. వారిలో శ్రీ గాలబ్ షరీఫ్ షా ఖాదరి - షేక్ దరియాషా - సహోదరులు. వీరు గురు పరంపరకు చెందినవారు. పెద్దవారైన గాలబ్ షరీఫ్షా శ్రీనాసర్ మహమ్మదువలీగారి గురువుగారు.

షేక్ దరియాషా కుమారుడు షేక్ సాలార్ షా. ఈయన ధర్మపత్ని ఖాశింబీబీ. ఈ దంపతులకు ఇద్దరు పుత్రులు జన్మించిరి. పెద్దవారు శ్రీ ఖాదర్ మస్తాన్ అలీషా ఖాదరి చిన్నవారు శ్రీ మహమ్మద్ ఖాశిం అవులియా.

పూవుపుట్టగనే పరిమళించునన్నట్లు ఖాదర్ మస్తాన్ అలీషా అతి బాల్యమునుండియు సత్ప్రవర్తన కలవారు. మూడేండ్ల వయస్సులోనే ఏకాంతవాసము కోరినవారు, ఊరి

బయటికిపోయి, ఒంటరిగా బాసికపట్టు వేసికొని, ఇసుకలో కూర్చుండేవారు. తన చుట్టునున్న ఇసుకను పోగుచేసి, సమాధులు గట్టేవారు. వాటిని చెరిపి, వాటిమీద జాము ప్రొద్దెక్కువఱకు వెల్లకిల పరుండేవారు. ఆ పరుండినప్పుడు బాహ్యమును మఱచి, నిశ్చలధ్యాన సమాధిలో మునిగిపోయేవారు. ఇది ఆ బాలునకు అనుదినచర్య; ఉల్లాసకరమైన ఒక బాల్యక్రీడ.

ఐదేండ్లవారైనప్పటినుండి ఖాదరుమస్తాను ఈ క్రీడలో తామొక్కరేగాక మరికొంతమంది పిల్లలనుగూడ చేర్చుకొని, వారిచేతను ఇసుక సమాధులు కట్టించుచుండేవారు. ఆపిల్లలంతా గొడ్లు కాసుకొనేవాళ్ళు.

ఒకనాడు ఈ బాలబృందమంతా సమాధుల ఆటలలో మునిగి ఉండగా గొడ్లు దగ్గఱలో నున్న లేత సర్వేతోటలోపడి, అందలి పంటపైరుమేసి, సరుగుడు మొక్కలను త్రొక్కి, తోటంతా పాడుచేసినవి. అదిచూచిన రైతు మండిపడుచువచ్చి ఆ పిల్లలను నోటికివచ్చినట్లు తిట్టుచు, చెంపలువాయగొట్టెను. ఆ దెబ్బలకు తాళలేక పిల్లలంతాగొల్లున నేడ్చుచు, "మమ్మల్ని కొడతావెందుకు? అదుగో! అటుచూడు అక్కడకూర్చున్న ఖాదర్ మస్తాను ఈ సమాధులు కట్టమంటే కట్టుతున్నాము. మాకేమీ తెలియదు. మమ్మల్ని ప్రేరేపించిన అతన్ని దండింపక మామీద మండిపడతావెందుకు?" అనిగోలపెట్టిరి.

వారి మాటలకు రైతు మరింత రెచ్చిపోయి, "ఇదంతా నీ మహిమా నాయనా!" అంటూ ఖాదర్ మస్తాను దగ్గరకు పోయి, అయిదు వ్రేళ్ళు అంటునట్లు ఆతని చెంపమీద చెళ్ళున కొట్టెను. ఆదుశ్చర్యకు తొమ్మిదేండ్ల వాడైన ఖాదర్ మస్తాను కోపించి, "ఏదో పిల్లలు ఆడుకొంటూంటే నోరులేని పశువులు చేలోపడి మేసినవే అనుకో, ఆమాత్రానికి ఇంతగా కోపించి మమ్ము తిట్టికొట్టెదవా? మూర్ఖుడా! ఏ చేతితో మమ్మల్ని కొట్టితివో ఆచేతి వ్రేళ్ళు తెగిపోవునులే! నీ తోట దగ్ధమై పోతుందిలే! "అంటూ ఇంటికి పోయెను.

ఆశ్చర్యము! ఆబాలకుని మాటలు శాపవాక్కులుగా ఒకవారము లోపల ఆరైతు సర్వతోట దగ్ధమైపోయింది. అతని చేతి వ్రేళ్ళు తెగిపోయినవి

ఆ విచిత్ర సంఘటనకు గ్రామీణులంతా విస్తుపోయిరి. బాల మస్తానును గురించి యేమేమో గొప్పలు చెప్పుకొనిరి. వారు మాత్రము ఇంక ఆపల్లెలో ఉండనొల్లక, తమపినతల్లి రహామత్ బీబీ నివసించుచున్న కొమ్మూరునకు పోయెను. ఆమె పోషణలో ఒక సంవత్సరముండెను.

అక్కడ ఉన్నప్పుడు ఖాదరు మస్తానయ్య ప్రతిదినము సూర్యోదయమునకు ముందుగనే లేచి, స్నానార్థము గ్రామము వెలుపలనున్న ఒక దిగుడు బావివద్దకు వెళ్ళేవారు. ఆ బావిలో దిగి స్నానముచేసి, గట్టుమీదికివచ్చి, గంటల తరబడి పద్మాసన

నము వేసికొని, కూర్చుండేవారు. ఆ సమయంలో వారికి బాహ్యస్మృతి ఉండేదికాదు. "ఎంత ప్రొద్దెక్కినా పిల్లవాడు రాలేదే?" అని రహమత్ బీబి ఎంతో ఆరాటపడుచు, బావి దగ్గఱకు పోయేది. కొడుకునకు బాహ్యస్మృతి కలిగించేది. ఇంటికి వెంటబెట్టుకొని వచ్చేది పాలు – పండ్లు తినబెట్టేది. ఇది ఆమెకు ఒక దినచర్యయైపోయింది.

ఇట్లు మరికొంత కాలము గడచెను. ఒకనాడు ప్రొద్దుననే లేచి, ఎప్పటివలె బాల మస్తానయ్య స్నానార్థము బావికడకు పోయెను. కాని వెంటనే స్నానముచేయక, కొంతసేపు గట్టు మీద కూర్చుండెను. ఆ సమయాన ఎవ్వరో ముగ్గురు సాధువులు అచ్చటికి వచ్చిరి; వీరిని చూచిరి. అంతే పలుకరించ లేదు; వీరి దగ్గఱకైనా పోలేదు. బావిలోదిగి, స్నానముచేసి, పైకివచ్చి. మరొకసారి వీరివంక చూచి, తమదారిన తాము పోయిరి;

వారు వెళ్ళినకొద్ది సేపటికి ఖాదర్ మస్తానుగారు లేచి, స్నానముచేయుటకై బావిలోనికి దిగెను. చివరిమెట్టుమీద ఒక చిన్న చెంబు ఉండెను అది సాధువులదేమో? అక్కడపెట్టి మఱచిపోయినారేమో? అనుకొని, వారు దానిని చేతబుచ్చు కొని, పైకివచ్చి, నలుదిక్కులు కలయజూచెను. కాని వారు కనిపించలేదు. ఎటు వెళ్ళిరో తెలియనులేదు. అయినా ఆ చెంబును వారి కప్పగించవలెనన్న తలంపుతో మస్తాను వీరికి వీరే ఒకదారి నిర్ణయించుకొని, ముందుకు సాగిపోయెను. దారి

పొడుగునా ఎదురుపడినవారినెల్ల వారినిగూర్చి ప్రశ్నించుచు, నేను పోవుచున్నది. సరియైన మార్గమే అని తెలిసికొని, మొత్తముమీద మూడు క్రోసులదూరము పోయి, ఆసాధువులను కలిసికొనెను. వారిచెంబు వారికప్పగించెను. అప్పుడైనా వీరితో వారేమీ మాట్లాడలేదు. వీరుకూడ "ఇదిగో మీ చెంబు" అనుటతప్ప మరేమీ మాట్లాడలేదు. తిరిగి ఇంటిదారి పట్టెను.

అప్పుడొక సాధువు మస్తానయ్యను పోనీక, దగ్గఱకు పిలచి, "నీవు మా వెంట వత్తువా?" అని యడిగెను. అందుకు వీరు బదులు పలుకక, 'సరే' అన్నట్లు వారితో బయలుదేఱి పోయెను. ఇంటిచింత వీరికి లేనేలేదు.

కొంతకాలమునకు వారు నలువురు భద్రాచలము చేరుకొనిరి. అచ్చట మస్తాను సాధువులతో మూడు నెలలపాటు కలిసియుండి, తరువాత విడిపోయెను. అప్పటికి వీరివయస్సు పదకొండేండ్లు అంత చిన్నవయస్సులోనే ఒంటరిగా - ఆకలిదప్పుల చింతలేక - జంతుభయములేక - వీరు "ఘేరండ తలాటము" అను మహారణ్యమునకు వెళ్ళి, అందున్న శ్రీ బలేరామ సిద్ధేంద్రులవారి ఆశ్రమములో ఉండిపోయెను పంద్రెండు సంవత్సరములు మహాభక్తితో ఆసిద్ధుని సేవించెను. ఆ సేవలకు మెచ్చి, ఆ మహాత్ముడు మస్తానును అనుగ్రహించెను.

అప్పటికి వీరి వయస్సు ఇరువది మూడేండ్లు. ఒకనాడు బలేరామ సిద్ధేంద్రులవారు వీరిని ఏకాంతముగా తనవద్దకు రప్పించుకొని, "నాయనా! నీవింక మాదగ్గర ఉండవలసిన పని లేదు. విరాగివి కానక్కరలేదు. నీకు భార్యగా ఒక బాలిక జన్మించి పెరుగుచున్నది. ఆమెవలన నీకు సంతాన ప్రాప్తి కలదు. నీమూలమున లోకములో ఎందరెందరో తరింపనున్నారు. కాబట్టి నీవు స్వస్థానమునకు వెళ్ళవచ్చు"నని చెప్పగా వీరు గృహాభిముఖులయ్యెను.

అదేమి చిత్రమో కాని ఇంతవయస్సు వచ్చినప్పటికి మస్తానయ్యకు ఇంటిమీద ధ్యాసలేదు. ఏకాంతవాసమే ఇష్టము. కాని గురునాజ్ఞ దాటరానిది. దారిపొడుగునా అడవిలో దొరికిన పండ్లు-దుంపలు-వేళ్ళు మున్నగువాటితో పొట్టనింపు కొంటూ మూడేండ్లు కాలినడకన పయనించి. చివరకు వీరు గుంటూరు జిల్లాలోని బెల్లంకొండ కొండమీదికి చేరెను. ఇక్కడ కూడ ఇతరులకు తెలియకుండా మూడేండ్ల పాటు ఏకాంతముగా ఉండెను. కాని ఆ కొండమీద మేకల మేపుకొనువారు వీరి ఉనికి ఎట్లో తెలుసుకొని. గ్రామములోనికిపోయి, పెద్దలకు చెప్పిరి. వారంతా వీరిని ఊళ్లోకి తీసుకొనివచ్చుటకై వెంటనే బయలుదేరిరి. కాని వారు కొండపై రాకమునుపే మస్తాను కొండదిగివచ్చి. నాగేశ్వరస్వామి దేవాలయమువద్దనున్న చింత చెట్టు క్రింద ఉపవిష్టులయ్యెను.

అప్పుడు పుల్లలేరుకొనుటకై అచ్చటికివచ్చిన హుస్సేన్ బీబీ- ఆమె కూతురు - ఖాశీ బీబీ - వీరిని చూచి, కొండపై ఉన్న మహాత్ముడు వీరే కావచ్చునని - ఒక్కరొక్కడ ఉండి, మరొకరు గ్రామములోనికి వెళ్ళి పెద్దలకు చెప్పిరి. అది వినుచే తడవుగా గ్రామమునసబు సయ్యద్ లతీఫ్ సాహెబును, సయ్యద్ ఇమాం సాహేబును. భాగ్గరం లాల్ అహమ్మదు సాహెబును, పిలిపించి ఆసంగతి వారితో చెప్పెను వారంతా చేరెల్లి ఖోజా సాహెబు దగ్గఱకుపోయి, ఆయననుగూడ కలుపు కొని ఖాదరు మస్తానయ్య ఉన్న చింతచెట్టునొద్దకు పోయిరి. ఎంతో ప్రాధేయపడి వారిని గ్రామములోనికి తీసుకొని వచ్చిరి. మొదట వీరిని చూచిన ఆతల్లికూతుళ్ళ ఇంటిలోనే ఉంచిరి. ప్రతిదినము వారికి కావలసినపాలు-పండ్లు పంపించుచు, తల్లి కూతుళ్ళను ఎక్కడికిపోకుండ వారిని కనిపెట్టుకొని ఉండవలసిన దిగా చెప్పి. వారి పోషణభారముగూడ వహించిరి.

ఈ క్రమముగా మూడు నెలలు గడచిపోయెను, అంతలో ఖాదరు మస్తానుకు స్ఫోటకము పోసెను. ఆతల్లికూతుళ్ళు కంటికి రెప్పవలె ఉపచారము చేయించవల్సి కాపాడిరి. ఇరువదిరోజుల తర్వాత అమ్మవారు నిమ్మళించినది. వారిని స్నానముచేయించిరి. [illegible] వాలుఇచ్చిరి. మరికొన్నిరోజులకు వారికి ఆరోగ్యము [illegible] కనిపెట్టుకొని ఉండవలసిన పనిలేదు.

ఒకనాటి ప్రొద్దున ఆతల్లికూతుళ్ళు గింజలు దంపుకొనుటకై దొడ్డిలో ఉన్నరోటిదగ్గరకు పోయి. దంచుకొంటూ ఇట్లనుకొనిరి.

"మస్తానయ్యకు ఆరోగ్యము చక్కబడింది. ఇంక ప్రొద్దస్తమానమూ మనము కనిపెట్టుకొని ఉండవలసిన పని లేదు. అందువల్ల ఇతరుల పోషణలో బ్రతుకుట మనకు భావ్యముగాదు. కూలినాలి చేసుకొని, ఇదివఱకు మాదిరిగనే మన పొట్టలు మనము నింపుకొందము."

ఇట్లనుకొని, దంపుడుపని ముగించుకొని, వారు ఇంటి లోనికి పోయి, చూతురుగదా ఖాదరు మస్తానయ్య కనుపించ లేదు. ఎటుపోయినది, ఏమైపోయినది తెలియక వారు చాలా తహ తహ పడిరి. చుట్టుప్రక్కల వెదకిరి. కనుపించిన వారినెల్ల అడిగిరి. కాని వారి జాడ తెలియలేదు. ఈ సంగతి సుడిగాలి వలె గ్రామములోను వ్యాపించెను. గ్రామస్థులంతా తలకొక దిక్కుగా పోయి వెదకిరి. కాని ప్రయోజనము శూన్యము. వారు కనుపించనందుకు గ్రామమంతా విచారపడెను. అందఱి కంటె ఆతల్లికూతుళ్ళు మరింత విచారమునకులోనై "ఆ మహాత్మునినోట ఒక్క మంచిమాటైనా వినకపోతిమిగదా! నాలుగు నెలలనుండి వారు మౌనముగానే ఉన్నారుకాని మనతో ఒక్కసారైనా మాట్లాడలేదు గదా! ఇదంతా మన దురదృష్ట" మనుకొని లోలోన చాలా బాధపడిరి.

నాలుగురోజులు గడచినవి. అయిదవనాడు రెండు గడియల పొద్దెక్కినప్పటికి-ఎక్కడనుంచో చుక్క ఊడిపడినట్లు మస్తానయ్య వారి ఇంటిలోనే వారికి దర్శనమిచ్చెను. వీరిని చూచి ఆతల్లికూతుళ్ళు పొందిన సంతోషమునకు మేర లేదు. ఎప్పటిమాదిరిగనే వారిని సేవింపజొచ్చిరి. వీరును వారికి మంచి మాటలు చెప్పుచు, పరమార్థమును బోధించెను. దానితో వారి జన్మ తరించెను. అప్పటికే మస్తానయ్యకు మహిమోన్నతులు గలవు కాని యథార్థస్వరూపస్థితిని బోధించినవారుమాత్రము లేరు,

వీరు బెల్లంకొండలో ఉన్నప్పుడు (శ్రీ)సయ్యద్ హుస్సేన్ అలీషా వారు తమ శిష్యులను చూచుటకై అచ్చటికి వచ్చెను. వీరు పూర్వమెప్పుడో బాగ్దాద్ షరీఫ్ నగరమునుండి హైదరాబాదుకు వచ్చినట్టి సయ్యద్ షాహ్ సులేమాన్ బహెరుల్ ఖాదరీ సంతతిలోనివారు. ఈసంతతివారు గురుపరంపరకు చెందినవారుకాబట్టి సయ్యద్ హుస్సేన్ అలీషా ఖాదరీకూడ గురుపీఠమలంకరించినవారు. అందుకనే వారికి బెల్లంకొండలో శిష్యులుండిరి. వారు వచ్చినసంగతి ఖాదర్ మస్తాన్ అలీషా తెలిసికొని, వారిదగ్గరకుపోయి, అక్కడ వారు ఉన్నంతకాలము వారిని సేవించి, వారివల్ల యథార్థస్వరూపస్థితి తెలిసికొని, [illegible]మును పొందెను.

తరువాత [illegible]గారి ఆజ్ఞతో బెల్లంకొండ వదలి గొట్టాలపాడు సమీపములో ఉన్న బొగ్గులకొండకు మస్తానయ్య

వెళ్ళెను. ఆ కొండమీద ఇతరులకు తెలియకుండ మూడు మాసములుండెను. ఒకనాడు ఆగుట్టచుట్టును ఉన్న పొలములో అరకలు దున్నుచున్నవారికి వీరి ఉనికి తెలియవచ్చెను. వారు వెంటనే చేరువలో ఉన్న తమగ్రామము కూకట్లపల్లెకేగి, ఆసంగతి పల్లెపెద్దలకు చెప్పిరి. అప్పుడు శ్రీ పగడాల కోటయ్య మరికొంతమందిపెద్దలు ఆకొండకుపోయి. శ్రీ ఖాదర్ మస్తాన్ అలీషాను దర్శించి, తమగ్రామమునకు రావలసినదని ప్రార్థించిరి. వారి ప్రార్థనను కాదనక మస్తానయ్య కూకట్లపల్లెకు వెళ్ళి, శ్రీ పగడాల కోటయ్యగారి గృహములో షుమారు ఆరు సంవత్సరములుండెను. ఆకాలములో ఆగ్రామనివాసి-గుంటుపల్లి రామయ్య అనే బ్రాహ్మణుడు వారిని సేవించి, వారివల్ల ఉపదేశమునుపొంది, వారికి ముఖ్యశిష్యుడై తరించెను.

ఈ రీతిగా మఱికొంతమంది గ్రామీణులు మస్తానయ్యకు శిష్యులైరి. వారిప్రభావము కొంతవఱకు పరిసర గ్రామములందును వ్యాపించెను. అప్పుడు కొమ్మాలపాడు గ్రామమునుండి శ్రీ కాశేసాహెబుగారి కుమారుడు మహమ్మదు గాలిబ్ సాహెబు కూకట్లపల్లెకు వెళ్ళి, శ్రీ ఖాదర్ మస్తాన్ అలీషా ఖాదరిని ఎంతగనో ప్రార్థించి, తమ గ్రామమునకు తీసుకొనిపోయెను. మోతాదు సయ్యద్ సాహెబు గృహములో ఉంచెను. వీరికి సేవలు చేయుచు, భోజనాదికములు చక్కగా జరుపజొచ్చెను. ఇచ్చటనే శ్రీ ఖాదర్ మస్తాన్ అలీషాకు అన్నముతినే అలవాటు కలిగెను.

ఇట్లు ఒక యేడాది గడచెను. గాలీబుసాహెబుకు ఒక అన్న ఉండెను ఆయనకు ఒకకూతురు ఆమెపేరు ఫరీద్ బీబీ. ఆమె బాల్యమునుండి సచ్చరిత్ర; పరమ పవిత్రురాలు. కాని నేత్రవ్యాధిచే బాధపడుచుండెను. ఎన్ని మందులు వాడినను ఆవ్యాధి తగ్గలేదు. గాలీబ్ సాహెబు ఆమెను శ్రీ ఖాదర్ మస్తాన్ అలీషా ఖాదరీగారికి చూపించి. "స్వామీ! ఈ బాలిక మా అన్నకూతురు. కంటిజబ్బుచే చాలకాలమునుండి బాధపడుచున్నది. మీరు మహాత్ములు; తపశ్శక్తిమంతులు. మీ మహిమవలన ఈమె నేత్రవ్యాధిని మాన్పుడు. ఆజన్మాంతము మీకు సేవ చేయగలదు. మీ చరణ దాసిగా ఈమెను అనుగ్రహింపు"డని ప్రార్థించెను మస్తానయ్యాయు చిఱునవ్వు మొగముతో ఆ బాలికామణిని వీక్షించుచు. తన పవిత్రహస్తముతో ఆమె నేత్రములు తుడిచెను. చూపు చక్కబడునని ఆమె నాశీర్వదించెను.

ఆశ్చర్యము! అంతకాలమునుండి ఏ మందులకు నయము కాని ఆమె నయనవ్యాధి ఆయన హస్తస్పర్శతో – ఆయన ఆశీర్వచన ప్రభావముతో – ఏ మందు మాకులు లేకుండ – కొద్దికాలములోనే నయమయ్యెను. ఆమెచూపు చక్కబడెను. ఆ చూపులలో ఒకానొక దివ్యకాంతి తొణికిసలాడెను. తరువాత గాలీబుసాహెబు ఫరీద్ బీబీని శ్రీ ఖాదర్ మస్తాన్ అలీషా ఖాదరీగారికిచ్చి, వివాహము చేసెను. ఆ దంపతులు మరెక్కడికిపోక, కొమ్మాలపాడులోనే కాపురముండిరి. వారిది ఆదర్శదాంపత్యము.

కొంతకాలమునకు వారికి ఒక కుమారుడు - ఇద్దరు కొమార్తెలు-కలిగిరి. కుమారుడు (శ్రీ) దరియా హుసేను. పెద్ద కూతురు ఖాతూన్‌బీబీ; విద్యావతి. చిన్నకూతురు మస్తాన్‌బీబీ; వీరికి ఏచదువు రాదు.

దరియా హుసేను బతికిపోయినారన్నమాటయే కాని గురువునొద్ద నేర్చుకొన్నది ఏమీ లేదు. అంతచిన్నవయసులో తనకుతానే తత్త్వార్థములు భాషింపజొచ్చెను. అది యెఱింగిన తండ్రి కుమారుని బడికి పంపుటమాని, తమవద్దనే ఉంచుకొని తెలుపవలసిన తత్త్వరహస్యములన్నింటినీ తెలిపి, తమయంత వానిగా దిద్ది తీర్చెను. మఱికొంతకాలమునకు కుమారునకే సర్వాధికారముతో పీఠాధిపత్యము కట్టబెట్టి, యెంతమందినో తరింపజేసి (శ్రీ) ఖాదరు మస్తాన్ అలీషా ఖాదరి 1904 సం॥ ఫిబ్రవరి 16వ తేదీకి సరియగు శోభకృతునామసంవత్సర మాఘ బహుళ అమావాస్య మంగళవారము హిజరి 1323 బందెనవాజ్ నెల 28వ తేదినాడు సిద్ధిపొందెను, అప్పటికి ఆ మహాత్ముని వయస్సు 64 సంవత్సరములు.

వీరి కుమారుడు (శ్రీ) దరియా హుసేన్ అలీషా ఖాదరి చిత్రభాను సంవత్సర చైత్రశుద్ధనవమినాడు జన్మించెను. తండ్రిగారు సిద్ధిపొందిన తరువాత కొంతకాలమునకు వీరు తమ పెద్ద సోదరి ఖాతూన్‌బీబీకి వివాహము చేసెను. ఆమె భర్త (శ్రీ) మహమ్మదు సాహెబు; గుంటూరు తాలూకా గనికపూడి.

అద్దంకి వాస్తవ్యుడు ఈ పెండ్లి జరిగిన తరువాత వీరు మస్తాన్ బీబీని పెండ్లాడెను. ఆమె తాలూకా -మణికేశ్వరం గ్రామనివాసి యైన శ్రీ పాషా సాహెబు పుత్రిక. తమ వివాహము జరిగిన మఱికొంత కాలమునకు శ్రీ దరియా హుసేను తమ రెండవ తో బుట్టువైన మస్తాన్ బీబీకి పెండ్లి చేసెను.

ఈమె భర్త శ్రీ చినమహమ్మదు ఖాశింసాహెబు; కొమ్మాలపాటి వాస్తవ్యుడు, పూర్వము శ్రీ ఖాదరు మస్తాన్ అలీషా ఖాదరీగారిని కూకుట్లపల్లెనుండి కొమ్మాలపాడునకు తీసుకొనివచ్చిన శ్రీ మహమ్మదు గాలీబుసాహెబు మూడవ కుమారుడు. మస్తాన్ బీబీ ఏ చదువురానివారైనను మంచి లోకజ్ఞానము గలవారు; సమస్త ధర్మములు తెలిసినవారు; ఒకరికి తెలుపగలిగినవారు నిర్దుష్టముగా భాషింపగలవారు; గీతా ఖురానుల పరమార్థ మెఱింగినవారు.

శ్రీ దరియా హుసేను నిజజనకువలెనే అచలతత్వవేత్తయై పరమార్థములను బోధించెను. ఎంతమంది శిష్యులనో తరింపజేసెను. మంచిపేరు గడించెను. పరమశాంతమూర్తి అనిపించుకొనెను; కాని అనపత్యుడు శిష్యులే వారికి సంతానము పరమతత్వజ్ఞుడైన ఆ మహాత్ముడు తమ ముప్పదిమూడవయేట అనగా ఆనందనామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ విజయదశమి సోమవారమునాడు (28-9-1914) బ్రహ్మైక్య మొందెను. హిజరి 1333. జుందెనవాజ్ 10-వ తేది.

(శ్రీ) ఖాదరు మస్తాన్ అలీషా ఖాదరీగారి సహోదరుడు (శ్రీ) మహమ్మద్ ఖాశిం అవులియాగారు ఆజన్మ బ్రహ్మచర్యము నెఱపి ఎందరెందరికో పరమార్థమును బోధించి, పరిశుద్ధులై, పవిత్రాత్ములై తమ డెబ్బదవయేట- అనగా 1923 ఏప్రియల్ 16-వ తేదీన పరమ పదించిరి.

(శ్రీ) దరియా హుసేన్ అలీషా ఖాదరీ సిద్ధిపొందిన పిమ్మట నాలుగు సంవత్సరములకు అనగా 1918 వ వీరి తల్లి ఫరీద్ బీబీ కొమ్మాలపాడులోనే సిద్ధిపొందెను. ఈ తండ్రి కుమారుల యొక్కయు, పినతండ్రి మహమ్మద్ ఖాశిం అవులియాగారి యొక్కయు సమాధులు కొమ్మాలపాడులోనే ఉన్నవి.

ఈ తండ్రి కొడుకుల సమాధులపైన డాబా కట్టించవలెనని (శ్రీ) దరియా హుసేనుగారి శిష్యురాలు-మక్కెనవారిపాలెం కాపురస్థురాలు - (శ్రీ)మతి మద్దుకూరి చుక్కమ్మ శిష్యుల సహాయముతో కొంతవఱకు రాతిగోడలు కట్టించి, ద్రవ్యాభావముతో పని ఆపివేసెను. ఆ తరువాత నరసరావుపేట వాస్తవ్యులు- (శ్రీ) దరియా హుసేనుగారి శిష్యులు - (శ్రీ)మతి గొల్లపూడి చెంచమ్మ, ఆమె కుమారుడు- (శ్రీ) వెంకటాద్రియయ్య ఆ డాబా నిర్మాణము పూర్తిగావించిరి.

(శ్రీ) ఖాదర్ మస్తాన్ అలీషా ఖాదరీగారి పెద్దకూతురు- ఖాతూన్ బీబీ మహాసాధ్వికి ఒక పుత్రుడు, కొంతమంది పుత్రికలు కలిగిరి. పుత్రుని జననము క్రీ. శ. 1921; హిజరి 1341

ఈ పుత్రునకు మేనమామగారిపేరే పెట్టిరి. అంటే (శ్రీ) దరియా హుసేన్ అలీషా ఖాదరీగారిపేరు. ఆ కుమారుడు గురుసంప్రదాయ ప్రకారము శ్రీ ఖాదరు మస్తాన్ అలీషా ఖాదరీగారివల్ల పీఠాధిపత్యము నొందిన శ్రీ అబ్దుల్ రజాక్ అలీషా ఖాదరీగారి వల్ల ఉపదేశమును పొంది, నరసరావుపేట వాస్తవ్యులు- (శ్రీ) ... అలీషా ఖాదరీదగారివల్ల ఖిలాఫతును (పీఠాధిపత్యము) పొంది కొంతమంది శిష్యులను తరింపజేసి తన 22-వ యేట- ... గారిగనే గనికపూడి గ్రామములో 1943 సం॥ ఆగష్టు ...-వ తేదికి సరియగు స్వభాను నామ సంవత్సర శ్రావణ శుద్ధ ... శుక్రవారమునాడు- సిద్ధిపొందెను తదుపరి వీరితల్లి గారు ... ఖాతూన్‌బీబిగారు 1965 వ సంవత్సరము సిద్ధిపొందెను. ... తల్లి కుమారుని సమాధులు గనికపూడిలో వున్నవి.

శ్రీ ఖాదరు మస్తాన్ అలీషా ఖాదరీగారి రెండవకుమార్తె (శ్రీ) ...మస్తాన్ బీబీ పతిదేవతకు అయిదుగురు కుమారులు ... పెద్దవారు మాతామహుని పేర నొప్పు (శ్రీ) ఖాదర్ మస్తాన్ అలీషా ఖాదరి. రెండవవాడు దరియా హుసేని. మూడవ వాడు మహాబూబు సుబహాని. నాల్గవవాడు మహమ్మద్ ఖాశిం ... వాడు నాయబ్ రసూల్.

పెద్దకుమారుడైన (శ్రీ) ఖాదర్ మస్తాన్ అలీషాఖాదరి ... క్రీ. శ. 1923. హిజరి 1343. ఈయన (శ్రీ) అబ్దుల్ ... గారివల్ల ఉపదేశమును పొంది, వారు

పరమపదించిన తరువాత నరసరావుపేటలోని శ్రీ ఖాశిం అలీషా ఖాదరీగారివల్ల ఖిలాఫతు వడసెను. వీరి ఇప్పుడు కొమ్మాల పాడు పీఠాధిపతి.

ఈ పీఠాధిపతి మొదటిభార్య ఖాతున్‌బీబీ. శ్రీ నాయబ్ మౌలానాసాహెబ్ గారి కూతురు, ఈమెకు సమీరాఉన్నిసా, నూర్జ హాన్ అను నిద్దరు పుత్రికలు తాజుద్దీన్ అను నొక కుమారుడు కలిగిరి. ఈసాధ్వి కన్నుమూసిన తర్వాత ఈమె చెల్లెలు జాన్ బీబీని శ్రీ ఖాదరుమస్తాన్ అలీషా ఖాదరి రెండవ భార్యగ స్వీక రించెను. ఈ సచ్చరిత్రకు అబ్దుల్ సత్తార్, కరీముల్లా, అబ్దుల్ రజాక్, షాహుల్ హామీద్, ఖాజా మొయినుద్దీన్ అను నైదు గురు కుమారులు కలిగిరి.

తదుపరి. శ్రీ ఖాదర్ మస్తాన్ అలీషా ఖాదరిగారి రెండవ కుమార్తెయగు మస్తానమ్మగారు 1972 వ సం॥ మార్చి అయి దవ తేదీకి సరియగు హిజరి 1392 సం॥ మొహరం నెల 20-వ తేదీ. అనగా విరోధి కృత్ నామ సంవత్సర, పాల్గుణ బహుళ పంచమి ఆదివారము రోజున సిద్ధిబొందెను. వీరి సమాధి వయ్యా సంటి మీరాసాహెబ్ కుమారుడు దర్యాహుసేని తన సొంత ధనముతో కట్టించెను. తరువాత మహమ్మద్ ఖాశిం అవులియా వారి సమాధిపైన శ్రీ మస్తానమ్మగారి సమాధిపైన శ్రీ కాళె షాహెబ్ గారి చినమస్తాన్ సాహెబ్ కుమారుడు షేకుహుసేన్

సాహెబ్ వయ్యేకంటి మీరాసాహెబ్ కుమారుడు దర్యా ఖాన్ కీని ఈ ఉభయులు కలిసి డాబా కట్టించిరి.

ఈ పవిత్రి కుటుంబమునకు పరమేశ్వరుడు సమస్త సంప దల అనుగ్రహించుగాత. శ్రీ ఖాదర్ మస్తాన్ అలీషాఖాదరిగారి సేవ.

భూమిమీద చిరకాలము నిలుచుగాత

ఇ తి శి వ మ్

పరిష్కర్త.

శ్రీ మహావాది వెంకటరత్నము

మదిలోని మాట

శ్రీ సర్వేశ్వరుడు తాను సృష్టించిన ఈ భూనభోంతరాళము లందున్న ప్రతియణువునకు నొక్కొక్క యుపయుక్తమైన సహజ గుణమును ప్రసాదించి యున్నాడు. దాని నాధారముతో దైవ సంకల్పమార్గాన పయనించి, తన ప్రసాదిత గుణంబులను పరుల మేలుకు వినియోగించి, తనజన్మకు న్యాయమును చేకూర్చుకొనుటయే మానవలక్షణము. మానవుడు తనచుట్టు యావరింప బడియున్న దుష్టత్వమునకు లొంగి తనలోని జీవుడు మందలించు చున్నను, లెక్కజేయక, రాక్షస జన్ముడై, సంచరించు చున్నాడు. అట్టితరి దయామయుండగు భగవానుడు, కాలాను గుణ్యముగ కొందర మహానుభావుల సృష్టించి, దద్వారా రాక్షసత్వమును ఉపశమింప జేయుచున్నాడు. అచల సిద్ధాంతమును రూపొందించి మానవశ్రేయస్సునకు పాటుబడి ఎనలేని యశస్సును, సముపార్జించుకొన్న మహానుభావులు శ్రీ కొమ్మాలపాడు వాస్తవ్యులు శ్రీశ్రీ ఖాదర్ మస్తాన్ అవులియా గారు మరి వారి వంశజు లతి ప్రశంశనీయులు.

శ్రీమాన్ సద్గురుమూర్తులు సద్వంశ యశస్సానుసారిణి మహాపండితోత్తములు, మృతజీవులై వెల్గొందుచున్న శ్రీశ్రీశ్రీ ఖాదర్ మస్తాన్ అవులియాగారిచేతను, శ్రీశ్రీ దరియా హుస్సేనలీషా ఖాదరీగారిచేతను రచింపబడి అనాదినుండి మెచ్చుబెచ్చ

టనో మరుగిడియున్న తత్త్వములు, గేయములు మరియు పద్యముల, నతి వ్యయప్రయాసలకోర్చి, వాటన్నిటి నొక్కచో పొందుబరచి, అచ్చువేయించు కార్యక్రమమునకు పూనుకొన్న (శ్రీ) ఖాదరుమస్తాన్ అవులియాగారి, పుత్రికారత్నము (శ్రీ)మతి మస్తానమ్మగారి గర్భమందు జన్మించి మాతామహుల దయా సంపాదితులైన (శ్రీ) ఖాదర్ మస్తాన్ సద్గురు మూర్తులు చిర స్మరణీయులు. వారికృషి యుదాత్తమైనది. సుఫల మనోరంజిత మైనది. ఈ గ్రంథము నచ్చొత్తించి భగవాను చిద్విలాసము ప్రవక్తల జన్మరహస్యములు, మొదలగున వెన్నెన్నో దృగ్గోచర ములయిన యమూల్య సృష్టి రహస్యములను, ప్రజాబాహుళ్య మునకర్థమగు శైలిలో వ్రాయించి, మేలొనరించిన చిరంజీవులు (శ్రీ) ఖాదర్ మస్తాన్ సద్గురుమూర్తులకు మాహృదయపూర్వక ధన్యవాదము లర్పించుచున్నాము.

ఈ కార్యక్రమము నుత్తేజపరచి ధన, వస్తు, శ్రమ దానముల నందించి సహాయపడిన శిష్యకోటికి భక్తాగ్రేసరులకు అభిమానధనులకు మా నమోవాకములు.

ఈ రచనలన్నియు యేనాటివో యగుటవలన యందలి గుణదోషముల, సవరించి నిస్వార్థకృషిసల్పిన శ్రీశ్రీ మహావాది వేంకటరత్నం పంతులుగారికి మా నమస్కృతులు.

ఈ గ్రంథ రచయిత లిద్దరు తండ్రి కుమారులగుట గొప్ప విశేషము. అంధకార బంధురంబైన యీ నిస్సార జగతిలో,

దుష్టగుణ బహుళ్యముచే నావరింపబడి, దారితెన్నులుగానక, చిక్కులంబడి కొట్టుమిట్టాడుచున్న, ధన, మోహ, మద మాత్సర్యాలయిన, నెందరెందరినో, తరింపజేసి, వారిజన్మముల సార్థకపరచి, నమ్మినవారిని బయటకులాగి, అన్ని విధాలా నిస్వార్థసేవలొనర్చి మృతజీవులని పేరుగాంచి, ప్రజా మన్న నలగొన్న భగవత్స్వరూపులు లెక్కకు మించిన శిష్యకోటిని అలరించి, స్వర్గలోక నివాసులై యున్నారు. వారు ప్రజా హృదయాలనుండి మరుగుపడరనుట లోకవిదితమైన సువార్త

ఆ పుణ్యద్వయ కారణజన్ములు నిరక్షరాస్యులని జెప్పంబడుచున్నది. గాని వారి విరచితంబులగు తత్వ, గేయ, పద్యంబులు సులక్షణసారముననుసరించి గోచరించుచున్నవి. వారి మృదుమధురశైలి పండితులమేధస్సును మించియున్నది. భావపూరితంబులు మెండుగానుండి హృదయానందము గల్గించుచున్నవి. ఏది యెట్లైన "దైవమహాత్మ్యంబులంబడసిన మహానుభావులకు వేరొండు నేర్పవలసిన పని లేదుగద."

శ్రీ ఖాదరార్య విరచితంబైన "నూరల్ తఖ్సీం" మరియు శ్రీ దరియాహుస్సేనీగారు రచించిన "దండమిదె నీవందుకోవయ్యా" అను తత్వంబులు మా హృదయముల నుప్పొంగజేసి తన్మయులం జేసినవి.

ఈ పొత్తంబునందలి మధురసూక్తులు ఇటు మహమ్మదీయులకు అటు హైందవసోదరులకు సమ్మతమైన ధర్మముల

నుపదేశించుచున్నవి సర్వమత సమ్మేళనమునకు దోహాదం చానట్టి వుపదేశంబు లనేకములున్నవి అందువల్లనే వీరి శిష్య కోటిలో ఇ సువర్గములవారు సఖ్యతచే మనియుండుట గమనార్హము.

ఈ గ్రంథ రాజంబు బహుళప్రచార యోగ్యంబయి జనాదరణబొంది తద్భావానుసారములోగొని, చాలమంది బాగుపడుదురని నాయాకాంక్ష.

శ్రీశ్రీ ఖాదర్ మస్తాన్ అవులియాగారి దౌహిత్రులం. చిరంజీవులు శ్రీ ఖాదర్ మస్తాన్ సద్గురుమూర్తుల పాదపద్మము లకు మా హృదయపూర్వక నమస్కృతులు.

ఇట్లు
విశ్వాసపాత్రుడు,
యస్. యం. పీరా
టీచరు, మునగపాడు.

జనాబ్ సయ్యదు బడేసాహెబు

వంశావళి

రచయిత : ***మహావాది వేంకటరత్నము***

(శ్రీ) నరసరావుపేట మేల్ సీమలోనఁ
గలదు కొత్తపల్లి యనంగ గ్రామ మొకఁడు;
అందు హిందువుల్ ముస్లిము లనవరతము
రవ్వ పొరపొచ్చెములు లేక బ్రతుకుచుండ్రు.

అట్టి ముస్లిములందు సయ్యదు బడెయ్య
మూలవ్యాధికిఁ గంటిజబ్బులకుఁ దాను
పెట్టినది పేరుగా గొప్ప పేరు మోసె;
అతనియిల్లాలు ఖాసింబి; అమలచరిత.

ఆ జంటకుం బుట్టె అల్లమాబి కుమారి
  వెన్నుచల్లనితల్లి పెద్దబిడ్డ;
కూఁతురు తరువాత కులవర్ధనులు గల్గి
  రిద్దఱుకొడుకులు; పెద్దవాఁడు
సామాన్య సంసారి - సయ్యదు ఏలుసా
  హెబు; కల్లకపటంబు లెఱుఁగఁడెట్లు;
అతని సోదరుడు సయ్యదు మౌలసాహెబు;
  తండ్రి కన్నివిధాల తగినకొడుకు;

ఇంటఁబుట్టిన వైద్యమే వృత్తిగాఁగ
ధర్మపథమున బ్రతికిన ధన్యుఁడతఁడు;
వాని యిల్లాలు సాక్షా న్మస్తానుబీబి;
వారిగృహజీవితము పాలుపంచదార.

మేదురము కొత్తపల్లి ప్ర
జాదరమును చూఱఁగొన్న యతిపుణ్యులు - మహా
హ్లాదంపతులకుఁ గల్గిరి
మోదముగాఁ గూఁతురొకతె - ముప్వురు కొడుకుల్.

కలికి మీరాబీబి తొలికాన్పు; ఆమెతోఁ
బుట్టులు వరుసగా ముప్వురిట్లు
సయ్యదు ఖాశిము-సయ్యదు మహబూబు-
చిట్టి సయ్యదు బడే చివరివాఁడు;
ఆమె మగఁడు మేనత్తకొడుకు-పఠాన్
ఖాశిముఖాను దక్షతగలాఁడు;
కనుకొండపేటలో వనికుంటలోఁ బుట్టి
మాలలకుఁ గంటిజబ్బులకు గొప్ప

[illegible] అనకాపల్లి పట్టణమున
[illegible] స్థాపించి, అమిత ధనము
[illegible] నార్జించినాఁడు; కాదనఁగఁబోక
[illegible] అగణితులను.

లేదతనికి మతభేదము;
పేదల - సాదుల - ఫకీర్ల - పెద్దల సతండ
త్యాదరమునఁ బూజించును;
లేదనఁ డేధర్మకార్య లేశమ్మునకున్.

అతనికి మీరాబీబీ
సతియందు జనించినారు సరసిజనేత్రల్
సుతలిద్దఱు; మతిమంతులు
సుతులిద్దఱు; పూర్వజన్మసుకృత ఫలమ్ముల్.

అతని పెద్దకొమార్తె - అతివ మదార్ బీబీ;
మఱి మొగల్ పెదహసన్ మగువభర్త;
అతని రెండవకూఁతురా అల్లమాంబీబి;
సయ్యదు మస్తాను చానమగఁడు;
సూనులం బెద్ద వతాను ఖాశిముఃఖాను;
లాల్ బీబి వాని యిల్లాలు సుగుణ;
సూనులం జిన్న వతాను మాలాఖాను;
వడఁతి ఖాశిఁ బీబి వానిభార్య;

ఇవ్విధంబున వంశంబు వృద్ధిపొంద
టక్కులెఱుఁగని కొడుకు కోడండ్రతోడ
లోప మెఱుఁగని కూఁతురల్లుండ్రతోడ
చక్కఁగా సాఁగె వాని సంసారయాత్ర.

కొమ్మాలపాడు గురు పీ
ఠమ్మును పీఠస్థులను పఠాన్ ఖాశిముఖాన్
నమ్మి భజించును; రవ గ
ర్వమ్మెఱుఁగఁ డతండు సత్ప్రవర్తనుఁ డెందున్.

తనమఱందు లందఱిని బాల్యమునుండియుఁ జేరఁదీసి, విద్యా వినయ ప్రవర్తనము లాదిగ నన్నిట దిద్దితీర్చి; సద్భావముతోడ ముగ్గురి వివాహములన్ జరిపించె ఖానుఁడీ ఖానను బోలినట్టి గుణవంతులు దక్కుట యెంతవారికో?

* * *

అక్కబావల పెంపున నట్లువృద్ధి
పొందిన సహోదరులు ముగ్గురందు పెద్ద
వాఁడు సయ్యదు ఖాశిము; నేఁడతఁడు
పెద్దగోపాలరావుగాఁ బేరుకెక్కె.

ఇంచుల శోకగాథ యిట్లు చెప్పెదరు: మీరా
బీబికూఁతు తర్వాతఁదమకుఁ
బుట్టిన బిడ్డలు పుట్టినట్లే పోవు
చుండుటచే దుఃఖమోర్వ లేక,
మతము పేరెత్తక, వాలయ్యదంపతుల్
కొడుకులకోసము గుళ్ళపల్లి
వెలసినట్టివరాల వేల్పు పేరంటాలు
తిరువతమ్మనుగొల్చి, దేవికృపకుఁ

శ్రీమతి సయ్యద్ మస్తాన్ బీబి

(దాతల మాతృమూర్తి)

పాత్రులైనారు కనిరి సుతత్రయంబు;
పెద్దకొడుకున కాసతి ప్రియునిపేర
పెద్దగోపాలరావని పేరుపెట్టి
నారు; నేఁడదే వ్యవహార నామమయ్యె.

హిందూనామము దాల్చెను
హిందూపాత్రల నటించె; హిందువుఁడని పే
ర్కొందమ? ఖాశిము యవనుం
డందమ? కలవిట్టికథలు హైందవులందున్

తాతతండ్రులవోలె నీతండు గూడ
మూలవ్యాధులఁ గంటిజబ్బులఁ గుదుర్చు
ప్రజ్ఞగలవెజ్జు; సొంతరాష్ట్రంబునందె
కాక పరరాష్ట్రములఁగూడ గణుతికెక్కె.

చాలాసీమల - ఆసుపత్రులను సంస్థాపించి, వైద్యంబులో
చాలా ప్రజ్ఞగల్గిడాక్టరన-నుస్వాంతుఁడనన్-రొక్కముల్
వేలార్జించె; కులక్రమాగత యశోపీఠం ప్రయాణించె; గో
పాలుం డివ్వి డవన్ని మానుకొనియున్ స్వగ్రామభూస్వామియై;

ఆనాఁడు వైద్యుఁడై యీనాఁడు కృషికుఁడై
వఱలిన పెద్దగోపాలరావు
నాటకరంగాన నటకావతంసుఁడై
పేరుమోసెను పెక్కువేషములను;

ఉద్యోగ విజయాల నొగిధర్మరాజుగా
దుర్యోధనుండుగా స్తుతికి నెక్కె;
మాయశకునిగా మఱి బ్రహ్మమంత్రిగా
గొప్పగా నటియించి మెప్పుగాంచె;

ప్రజ్ఞతో కలకత్తా పురంబునందు
ఆ సుయోధను పాత్రను నభినయించి
ప్రథమ బహుమతి తానిటీవలనె పొందె;
పాటలోఁగూడ నతనికి సాటిలేదు.

సాహెబయ్యను శబ్దదోషంబు లేక
చదువ-వ్రాయంగఁ-బలుకంగఁ-జాలునతఁడు;
వానిలోఁ దోడఁ గలదంట పద్మరేఖ;
అతని ఘనతకుఁ గారణ మదియె యంట!

ఈ సదస్యుడు ఖాశిం వరపు పెదగోపాలరావు భార్య హలిమా బీబీ: కొత్తపల్లి వాస్తవ్యుఁడైన పఠాణ్ ఖాశింఖాన్ కొమార్తె; అన్ని విధముల భర్తకుఁ దగిన భార్య. ఈయన పెద్ద కూఁతురు లాల్‌బీబీని అక్క-మీరా బీబీ పెద్దకుమారుఁడైన పఠాన్ ఖాశింగారు కిచ్చి పెండ్లి చేసె ఈ ఖాశింఖాన్ ప్రస్తుతము బొంబాయి పట్టణములో డాక్టరుగా జీవయాత్ర సాగించుచుండె.

*　　　*　　　*

సయ్యదు ఖాశిము తమ్ముఁడు
సయ్యదు మహబూబు నిజము సచ్చరితుఁడు; తా
తయ్యాలవలె గృహవైద్యము
తియ్య మెలర్పంగఁ జేయు ధీశాలి సుమా!

వానిభార్య సుబాన్‌బీబి ప్రాజ్ఞురాలు;
భర్త కనుకూలవతి; దైవభక్తి గలది;
చేడె తండ్రి పఠాను హుస్సేనుఖాను;
వన్నె వాసియుఁ గల కొత్తపల్లి వాసి.

కంటిజబ్బులెంత గడ్డురోగములైన
మూలవ్యాధులెంత మొండివైన
మందు మాకు లిచ్చి మాన్చును మహబూబు
శస్త్రకర్మమంత సలుపకుండ.

తన వంశీయులలో నితండె కలకత్తాలోన మున్ముందుగా
ఘనుఁడై కన్నులనొప్పులా మలలరోగాలన్ గుదుర్పంగఁజా
లినవాఁడై యొక ఆసుపత్రి నెలకొల్పెన్; నేఁటికిం దత్పురం
బున నే వైద్యము చేయుచుండెఁ బ్రజకాప్తుండై మహాముఖ్యుఁడై

గుణములలో నడతలో తనబావ నన్నింట
మఱపించి తనలోన మఱుగుపఱచె;
తన కృతజ్ఞతచూప వనికుంట బావకు
[illegible]ంచి సమాధికట్టించెఁ [illegible]చట

భక్తితో ఖాదరు బాబా సమాఖ్యతో
మానుగా నిర్మించె మఠ మొకండు;
కుంటి గ్రుడ్డికి సాధుకోటి కధ్యాగులకు
నిరతాన్నదానంబు జరుగునందు;

తాను అయ్యాశ్రమమునకు ధర్మకర్త
గాఁగ ప్రతివత్సరము బావగారి పేర
ఒప్పుగాఁ జేయునారాధనోత్సవంబు;
ఘనుఁడు మహాబూబు వాని కేజనుఁడు సాటి

నెమ్మి కొమ్మాలపాడు పీఠమ్ముపట్ల
బావకుంబోలె పీఠాధిపతుల పట్ల
భక్తిగలవాఁడు; తన అక్క—భార్య—తాను
ఖాదరి గురూపదేశ భాగ్యంబు గనిరి

ఖాదరు మస్తాన్ అలిషా
ఖాదరి పీఠాధినేత ఘనగురుఁడైయే
తాదృశ్య శిష్యతమాపి
చేఁదన మొనరించుచుండె స్వీయప్రభతో.

* * *

మహాబూబు తమ్ముఁడు వజీ సయ్యదు బడెయ్య
అన్న లిద్దరుబోలెఁ గొన్నినాళ్ళు
నాటువైద్యమే ముఖ్యవృత్తిగాఁ గైకొని,
సాగించినాఁడు సంసారయాత్ర;

స్వగ్రామ మగు కొత్తపల్లిలో పెద్దన్న
గోపాలరావుతోఁ గూడి యిపుడు
వ్యవసాయ వృత్తితో బ్రతుకుచున్నాఁడు
కూడు గుడ్డలకేమి కొఱఁత లేదు;

వాని యిల్లాలు లాల్‌బీబి వంగవోలు
సీమలో గంగపాలెము గ్రామవాసి
యగు మొగల్ బడేసాహేబు నసుఁగుబిడ్డ;
కనులవిందుగదా వారి కాఁపురంబు.

* * *

మహాబూబు గల్లుఁడు — మఱియు మేనల్లుఁడు
పడఁతి ఖాశింబీబి ప్రాణవిభుఁడు
వైద్య శాస్త్రంబులో పట్టభద్రుఁడు — పఠాన్
మహాలఖాను; నిగర్వి — మంచివాఁడు;
తనవృత్తిలో మేటి; తండ్రి కట్టించిన
అయ్యనకాపల్లి ఆసుపత్రి
ఘనత యిబ్బడిగాఁగఁ బని చేయుచున్నాఁడు;
గడియించినాఁడెంతో గౌరవంబు;

కథలు — నవలలు — మఱి నాటికలు రచించి
శక్తి కొలఁది భాషాసేవ సలిపినాఁడు;
సిరి కొలఁది దానధర్మాలు చేసినాఁడు;
చేయుచున్నాఁడు; సన్మార్గజీవి యతఁడు.

* * *

ఈ వంశము ధరణిఁ బహు
ధావర్ధిలుఁగాత చిరము ధర్మగుణములతో
శ్రీ విభవముతో నుత్తమ
భావముతో విశ్వపతి కృపాపాత్రంబై.

*   *   *

శ్రీ ఖాదర్దేశిక ప్రభు గురు పరం పరా

శ్లో॥ ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా సంప్రదాయ
కర్తృభ్యో వంశఋషిభ్యో మహద్భ్యో నమో
గురుభ్యః సర్వోప ప్లవరహిత ప్రజ్ఞాన ఘన ప్రత్యగర్థో
బ్రహ్మైవాహ మస్మి అహం పదార్థ రహితః॥

శ్లో॥ శ్రీ బ్రహ్మవిద్యాగురుర్దైవ మల్లారనూలెకి బ్రియా
అబూబక్రెసిద్దీఖ్ శ్రీ ఉమ్మరీశం వుస్మాన్ హైదర్
వందేఽహ మనిశం గురుపాద యుగ్మమ్.

శ్లో॥ నిర్గుణం నిర్విశేషం చ ఇమామేహసన్ పాహవే
మూసన్నా నామసంస్తుత్య అబూసాలేహ నమోస్తుతే॥

శ్లో॥ నిత్యానందం నిరుపమానం నిర్మలం నిజమూర్తిం
శబ్దాతీతం శివం శాంతం యోగిహృద్ధ్యాన
గమ్యం ఏదేశం నిష్కళం నిత్యం భావ మంతర్నిరూ
వం శ్రీదస్తగీర్స్వామి పదపద్మం హృన్నిలయం
నమా మ్యహం॥

శ్లో॥ అచింత్య మవ్యక్త మచలప్రబోధం శ్రీదస్తగీర్స్వా
మివంశ ప్రసిద్ధం ప్రప్రథమ గురుపీఠాధ్యక్షం ప్రశస్తం
శ్రీ పరమహంసా ద్యధికారంబిరుదం భటముఖ్యాసేవ్యం
షేరీపతాళం రాజేంద్ర శ్రీ నరసరావుపేట భావం

మల్లాజు (శ్రీ) గుండరాయక్షితీంద్రం హృది సన్నివాసం
శిష్యాప్రపాలం (శ్రీ) మోహిదీన్ పాశ్చస్వామి ప్రణామ్యాం।

శ్లో॥ వందే వేదాంతపారీణం వందే భక్తాను పాలనం
వందేహం మొదీన్ పీర్షాం ఘ్రిం వందేహం జగద్గురుః॥

శ్లో॥ ఆచార్య మఖిలోపాంసో విధాతాం ఆ
చార్య మవరోక్ష బోదాంబుజాక్షం ఆచార్య
విద్యాక్షయకాల రుద్రాం హుసేనలీషార్య మహంభజామి

శ్లో॥ ఆర్యావర్త దేశాఖ్యాం కృష్ణగౌతమి మధ్యమాం
గోల్కొండపీఠ మధ్యాక్షం హుసేన్షా గురుపాలనం॥

శ్లో॥ శ్రీ వేమనార్యసంజననం కొండవీడునిలయం సదా
సత్రమోపాధిసహితం శ్రీ హుసేన్గురు చంద్రమాః॥

శ్లో॥ శ్రీమన్నాయునివల్లెజనన మతులం వాగర్తి
ప్రాంతపురి ప్రాయం శైశవ ముత్తరం సముచితం
కంగల్వతీరం తపః దేవ్యోపాసన ద్వాదశా
బ్దే ఫలదం సేవ్యో హుసేన్షాగురుః (శ్రీ) కళ్యాణ.
ప్రదం గురోద్గురుప్రభుం కొమ్మాలపాటీశ్వరం
విద్యాంధ్రముఖాద్యభాషరచనం ఫరీద్భబిదే
కీపతిః కలా పంచసహస్రాంగతాబ్దత్రయం
విశ్వభక్తలోపాయనం మాఘాంతం శివరా
త్రిపర్వానుదినే బ్రహ్మోవబ్రహ్మస్వయం నిర్యాణం

దాతలు



సయ్యద్ గోపాలరావు	సయ్యద్ మహాబూబ్	సయ్యద్ బడేసాహెబ్

నిజదేశికవతారం నిగమాంతసంచారిణం శ్రీభా
ధర్మస్వామిగురుపదాంఘ్రిధ్యాయే సదా మద్గురుమ్ ॥

శ్లో. కొమ్మాలపాటిపురస్య ప్రకాశం జ్ఞానస్వరూ
పం నిజబోధయుక్తం ఆసేతుశీతాచల గౌరవ శ్రీ
సామ్రాజ్యసింహాసనపట్టభద్రం భాష్యోపనిష
దంతబహుళాబ్ధి బిరుదం శ్రీభాదరార్యస్యపు
త్రైకరత్నం భక్తార్తిభవబంధభ్రాంత్యోపశ
మనం కలౌపంచసహస్రగతపక్షమబ్దం ఆనం
దనామాఖ్యా మార్గశీర్షయుజశుద్ధ శశివార త్రభృశీ
శ్రీ విజయదశమి అవతారనిర్యాణ మఖిలేశరూ
పం దర్యాపహుసేన్నార్యా ధ్యాయే సదాహం.

శ్లో. శ్రీకౌండిన్యపవిత్రగోత్ర తిలకం నరసింహార్యా
ర్యసుధీ అద్వైతానుభవ ప్రవీణగీర్వాణాం ధాదిష
డ్భాసితం సోమం దేశికవంశపూర్ణ జలధౌ రాకా
శశాంకోరివారివా నిత్యం శ్రీ మహీపాసారాంత కైకృ
పాలాబ్దాదివిభవోజ్జ్వలం శ్రీమత్తుమ్మల వెంక
యాఖ్యపౌత్రం గురుపీఠాధ్యక్షాధికారిణాం ధీ
మాన్ శిష్యహితోపదేశనిపుణః పల్నా
డువాసస్థలి కాసమ్మమణిరామయాఖ్యతనయం
వేదాంత శాస్త్రోదయః కుర్వే తంగెడనగరభా
సమానం సర్వం సహోపాలనం॥

శ్లో. అస్మద్గురు సమారంభాం ఖాదర్శేశికమ
ధ్యమాం శ్రీదస్తగీర్వామి వర్యంతాంపాదే
గురువర్యాంపరాం.

ప్రార్థన

ఖాదను గురురాయా। యేదిరాసీదుదాయా।
పోదురనన్నిడిమాయా। లేదుర యే నదుపాయా. ॥ఖాద॥

సన్నుతి జేసెదరార। సరగున రావదేర.
విన్నపమేరధీర వేదనబాపవేర. ॥ఖాద॥

సదానందరూప। సాధులహృత్కలాప
ఖేదమునాదిబాప। రాదేర నీప్రతాప. ॥ఖాద॥

సాధన సంతుష్టావ। బోధను దెలిపిపావ
గాథలు మాన్పి అవ। వాదములు బల్మావ. ॥ఖాద॥

అల్లవృకీ వెయల్లా। యుల్లము సంతసిల్లా
చల్లగ నేలు కల్లా। వల్లను చెడు తామల్లా. ॥ఖాద॥

అంతటనీ వెనట। ఇంతగవుందీమాట
వంతములెడిచ్చోట। సంతసమిడవెబాట. ॥ఖాద॥

ఆగమ నిగమవేద్య। బాగుగ బ్రోచ భేద్య
వేగమెవాసగుచోద్య। రాగారహితనాద్య. ॥ఖాద॥

అరమరయేలరార। దర్శనుబ్రోచిపోర
మరి మరి వేడెదరార। బిర బిరతిడుదును శూర. ॥ఖాద॥

శేశిని నరహరిదాసి। నేసటలీడి దోసిల్
జాలికిమిద్భవనాసి। మీగరలేర ఎజూచీ. ॥ఖాద॥

ఓమ్

ఆర్యానంద సుధాలహరి

శ్రీ ఖాదర్ మస్తానలీషా ఖాదరీ రచించిన తత్వములు

1. రాగము - నాదనామక్రియ - చతురశ్రజాతి లఘువు

గురుడజుడు గురుడభవుడు గురుడచ్యుతుం డనుచు
గురు మంత్రసిద్ధి ధరణి
గురు పరాత్పరు డనుచు గురినిల్పు ఘనులెల్ల
గుర్తించు యోగకరణి॥ గురు॥

కమల జాదులకైన కారణుడు లేకుంటె
కలియవచ్చునె లక్ష్యము
అమలుమై స్వచ్ఛమై ఆద్యంత శూన్యమై
ఆవరించెడు మోక్షము॥ గురు॥

నారదాదులకైన నాథుడే గురుడంచు
నమ్మకంబై యున్నది
కారణపతి దేవు గన్పింపగను దన్ను
గనుట కాస్పదమైనది॥ గురు॥

సకల వస్తువులందు సంభ్రమై వ్యాపించె
సంజ్ఞ యెవ్వరు కానరు
అకలంక గురుకరుణ నందనేర్చిన ఘనులు
అది పొందకను మానరు॥ గురు॥

వేదాంత రహస్యమై వెలుగుచున్నా మరుగు
వేద్యమై కనరానిది
మోదములరగ గురుని బోధగల్గినచోట
నాదాంతమై యున్నది॥ గురు॥

చావుపుట్టుక లేని సంజ్ఞయొక్కటియుండు
సకల జనులకు తెలియదు
కావునను గురుమూర్తి తావుచూపెడు తెలివి
చావుపుట్టుక గలియదు॥ గురు॥

మనసు నొక్కటిచేసి మరిగురుని నమ్మితే
మరి రాద మోక్షమునకు
అనుచు వినుచు గురుని ఆజ్ఞకలిగిన ఘనులు
అంటరిల తీక్ష్ణములకు॥ గురు॥

దుష్టులను శిక్షించి భయముబాపెడు హుస్సేన్
భాగ్యశాలురకు మూర్తి
ఇమ్ము కోర్కని ఖాదరు ఓహాటిల్లలకనిచ్చు
[illegible] ఒడుమాటలు॥ గురు॥

[illegible] - శంకరాభరణము - మిశ్రజాతి లఘువు

నాకిక [illegible] కనరాలేక ఒకటైన సమకూడునా
నాముల్కైన [illegible] దేశులకైన వనవాసులకైన నుల్లాసులకైన నను॥
[illegible] పటుకులైన ఘనసీచములకైనా నూ॥

ఎంతో చిత్రితమైన వింతవంతలకైన
సంతకూటమైయున్న సంసారమునకైన॥ వాసి॥

అంగనామణులంతరంగ మందున పురుష సంగమ్మునను చేరియు
శృంగారముగ నెంతో సుఖము పొందుచునున్న
మంగళప్రదమైన మహింపావనులకైన॥ వాసి॥

కానిపనులకైన కాగల్గు పనికైన పూనిచేయుటకైనను
హానివృద్ధులు రెండు దేనిచేగలుగునో దానికైన యంతవాని
కైనగాని॥ ॥వాసి॥

స్థూలసూక్ష్మములకు మూలము కారణలీల తేజమునకైనను
కాలమై యచ్చోట చాల మహిమలు చూపి
ఓలలాడుచునున్న బాలామణికైన॥ వాసి॥

గగనమాదిగనున్న ఘనభూతములకైన కల్పమ్ములకునైనను
పగలు రేయిగనున్న పట్టువిడుపులకైన
సగుణమై వ్యాపించెనిగ మాగమములకైన॥ వాసి॥

ప్రాకటముగ నిట్టి రాకపోకలకైన నాకనరకములకైనను
లోకత్రయము తనలోపల దిరుగుచు
సాకారమైయున్న సకలరూపులకైన॥ వాసి॥

ఖండాఖండమైయున్న మండలమ్ములకైన కుండలింద్రునికైనను
నిండుగనున్న బ్రహ్మాండలోకముకైన
ఖండమై వెలుగు మార్తాండ తేజమునకైన॥ వాసి॥

భోగాత్ములకునైన యోగాత్ములకునైన రాగద్వేషులకైనను
రాగద్వేషములను త్యాగము జేసిన
యోగాత్ములకు మోక్షసాగరులకైన॥ వాసి॥

హరిహరాదులకైన అమరేశ్వరునికైన అవనీపతులకైనను
సరిగ వైరులబట్టి సాధించుటకునైన
సంతసముగ బుధులు సంతరించుటకైన॥ వాసి॥

మందానులైనట్టి వరయోగులకునైన వసుధ ప్రాజ్ఞులకైనను
అంధాత్ములకునైన మందమతుల కయిన
కందర్పులైన ప్రబంధ సహితులకైన॥ వాసి॥

చోరులకైన నిలజారులై తిరుగు సంచారమతులకైనను
శూరులై వరనారి దూరులై యోగసం
చారులైనట్టి గంభీరాత్ములకునైన॥ వాసి॥

వేదవేద్యులకైన మోది మరల గురుబోధకులకునైనను
సాధనములు నాల్గు సమకూడుటకునైన
బాధయెఱుగని గొప్పపదవి పొందుటకైన॥ వాసి॥

అతిమోదంబున హుస్సేనార్యునిదయకైన అందిపొందుటకైనను
మదిని బాయక ఖాదర్ మహానాయకునివల్లె
[illegible] ఇమాం పదవి చేరుటకైన॥ వాసి॥

3. రాగము - పూరికల్యాణి - చతురశ్రజాతి లఘువు

[illegible] జగత్ ప్రభువైన విభుడు
[illegible] బుధుల నాదరించినాడు. ॥ప్ర॥

క్షరమ్ము లేని యక్షరుండు కారణ శరీరమ్ము పూని
పరాత్పరుం డంబరునిశక్తి ధరియించినాడు. ॥ప్ర॥

నరశ్రేష్ఠులు పరమ్ముగోరి మొఱల్ పెట్టగాను
అరలేక వసుంధరాధవుండు ధరకు వచ్చినాడు. ॥ప్ర॥

పరమ్ము గోరిన నిరాత్మలెల్ల పరమ్ము జేరెదు
మరందెల్పి అంబరాతీతుడు పరమ్ము నిచ్చినాడు. ॥ప్ర॥

యతులైన సంతతులకెల్ల పతిగ నున్నాడు
మతిగన్న సమ్మతులకెల్ల గతిదెల్పినాడు. ॥ప్ర॥

ఎట్టిచూపులో అట్టి బ్రహ్మమై నటియించినాడు
గట్టిగ మనసు పట్టితే లోకం పట్టిదె యన్నాడు. ॥ప్ర॥

అచలాత్ముడై ఆవరింపుచు అన్నిటనున్నాడు
హజరత్ మొహమ్మద్ మహాబూబై అవతరించినాడు. ॥ప్ర॥

నాసికాగ్రమున నటించు హుస్సేన్ నాయకుడైనాడు
వాసిగ భగవద్దాసు మనసున వసియించుచు నున్నాడు. ॥ప్ర॥

బొరాయిమాామై ప్రబలుచు నాయునిపల్లెను నున్నాడు
ధారణి ఖాదర్ తెలిసి వారి దరిజేరినాడు. ॥ప్ర

4. రాగము - కామవర్ధన - త్రిశ్రజాతి లఘువు.

నూటిగను పూలాలి సుందరవనములో
పాటించి కొమ్మాలపాటి పురంబులోను
మాటిమాటికిని దలచి మనసునం దనుదినంబు
పాటించి పలుకరయ్యా సర్వవిభుని మహిమ జగతి. ॥నూటి॥

ఇందు వదనలార! మనసు ఇటుల నుంచరే
పొందుగ నీ పాలాలివదముగాంచరే
ముందు వెనుక సందులేక యెందు జూచినగాని
అందు తా వెలుగుచుండి ఆదరించు ప్రాణవిభుడు. ॥నూటి॥

జ్ఞాన పురుషులార! నిదాన సహితులై
మానసముననుంచు డభిమానరహితులై
స్వానుభవము గలుగుటకును సంజ్ఞలన్ని తెలిసి మదిని
నేను నీవ నను భ్రాంతి ఇంచుకైన లేకయుండు. ॥నూటి॥

[illegible]లార! తొలగియూరుచుండరే
[illegible] మగనియు మనసు మరుగనుంచరే
[illegible] గురునిగని చెండివేసి అభిమానమును
[illegible] దని కావలనున్న పండువన్నెలైన బయలు. ॥నూటి॥

[illegible] యనగరాని యిట్టి సౌఖ్యము
[illegible] వెలుగుచుండు ఆర్యవాక్యము
[illegible] భక్తిగలిగి సఖి పురుషులార! మీరు
[illegible] గురునినమ్మి చెంతజేరె ఘనులకెల్ల. ॥నూటి॥

[illegible] లీల కనులగాంచరే
[illegible] ములయిన మాయజాల మెంచరే
[illegible] కారణముల మూలమైన వరాలాలి
[illegible] వెలుగుచున్న ప్రబలమయిన విభుడుగనుక. ॥నూ॥

ఖండరూపమయిన షట్చక్రమ్ము మానరే
అండగాను దిశలనేలు నతని పూనరే
ఎండమావులరీతినుండు మాయనెల్ల చెండివేసి
నిండుగను సకల బ్రహ్మాండములు నేలునతడు. ॥నూటి॥

దారిదప్పకను ప్రభుని దయను చేరరే
చేరి నాయునివల్లె చెలిమగోరరే
పోరి మాయతోను మాయదారి గుణములన్ని బాసి
చేరి హంసనయ్య కరుణగోరె ఖాదరాత్మలోను. ॥నూటి॥

5. రాగము - శంకరాభరణము - చతురస్రజాతిలఘువు

అండజాక్షులార ! కొనియాడుకొందమా
దండిప్రభుభూరె షైదు ధర్మము విందామా
ఖండాఖండములుగా శఖండమయి బెల్లము
కొండశిఖరమందు నిలిచి తాను సిద్ధుడైన స్వామిగనుక. ॥అండ॥

వారు వీరనెడు మాయ చేరనియ్యడు
వేలుగా జగములెల్ల నేలు ధీరుడు
బారుగాను జనులుకొల్వ భయముల దీర్చుకొలుతు
మేరు శిఖరమందు నిలిచి మేలునొసగు జగతియందు. ॥అండ॥

ముద్రలకు నాదిముద్ర ముక్తినాయకుడు
భద్రమయిన బ్రహ్మమనెడి భాగ్యదాయకుడు
ముద్రలన్ని మీరి చిన్మయ ముద్రలో నివసించు ధీరుడు
చిద్రూపుడై గుడగిరికిష్టైన నిద్రించియున్నాడు గనుక. ॥అండ॥

వండిత కవులకు నెల్ల పరమ సౌమ్యుడు
నిండు తపస్సు కలిగినట్టి నిత్య పురుషుడు
చెండి యభిమానమును చలన మేమి లేక విభుడు
ఉండి గిరికిపైన తాను ఊహసేయు జగములన్ని. ॥ఆండ॥

భక్తి మానసమున స్వామి పదము గందామా
యుక్తిచెడని పదమునం దూహాచే తామా
భక్తిగలిగిన పుణ్యులకు ముక్తి తెలిపేవాడతడు
శక్తిసహితమైన మాయ సంసార భ్రమలులేని విభుడు. ॥అండ॥

వాదభేదములేక ఒక్కటాయెగా
బోధ తెలుపు హంసనయ్య భూరిపైడుగా
గాధలేమిలేక ప్రణవనాదమైన ఖాదరాత్మ
బాధలన్ని తీరి నాయునివల్లె వాగమందు నిలిచె. ॥అండ॥

6. రాగము - మాయామాళగౌళ - త్రిశజాతిలఘువు

దీక్షచే గురునందు లక్ష్యము నిల్పిన
దక్షులయా దేవ ప్రదక్షులయా
అక్షయ మనుచును రక్షణ చేసెడి
సాక్షాత్కారుని వక్షాపాయా. ॥దీక్ష॥

వాసిగ మక్కాని వాసిని నమ్మిన
భాసిత యుక్తులు పొందేరయా
రాసిగ వెలిగే విలాసిని చేరియు
ఆశించి మోక్షము నందేరయా. ॥దీక్ష॥

అన్నది విన్నది కన్నది సున్నయితే
ఉన్నదె శాశ్వత మన్నారయా
మన్ననతో సుప్రసన్నమగు మోక్షమున
భిన్నము నెడబాసి యున్నారయా. ॥దీక్ష॥

భూతమ్ములైదు సంభూతమయి యున్నట్టి
పాతాళగగనము బాసేరయా
జాతమ్ముగాని సుజాతమ్ముగాంచుచు
రోతయిన గుణములు రోసేరయా. ॥దీక్ష॥

నిండైనయెరుక బ్రహ్మాండాదిగా నాల్గు
ఖండమ్ములైనది కన్నారయా
ఎండమావులుగా నుండు లోకములన్ని
అండబాయుటే మేలన్నారయా. ॥దీక్ష॥

ఎన్నంగ బహురూపై యున్న లోకములన్ని
సున్నను జేర్చుటె చోద్యమయా
సున్నయిన వెనుక తానున్నది యెఱిగియు
అన్నదె గొప్పయసాధ్యమయా. ॥దీక్ష॥

సారమ్ములేని సంసారమ్ము నమ్ముటే
ధీరమ్ముగా దభిచారమ్మయా
భారమ్ములైన వికారముల్ బాసితే
కారణస్వామి యాధారమయా. ॥దీక్ష॥

దీనులయి నట్టి వారలు పల్కిన
కారణమర్మమ్ము గన్నామయా
వేరుగ జూచితే తీరుమోహములన్ని
వారల నమ్మిక యున్నామయా ॥దీక్ష॥
మించి హాన్సేన్ గురుడు మంచిగనను బో
ధించి తెల్పినదె అంచితము
ఎంచి మతీతన్ను దా గాంచియు ఖాదరు
మించ తే పోయెరు సంచితము. ॥దీక్ష॥

7. రాగము - సావేరి - మిశ్రజాతి లఘువు.

ధామా నీసత్యనామమ్మరయని రామయమయి యున్నది
నామ హాపములను నీమ్నామునకు మించిసామాన్యముగాన్నిదై
కామ మోక్షములనెడు నిట్టి ప్రేమరూపంబైన మానస
[illegible] మాని నీ కృపదగులు వారికి దైవమైన. ॥ధామా॥

ఎన్ని [illegible] హై యున్న లోకములు నీకన్నా యేలు టెవ్వరూ
[illegible] నిట్టి [illegible] భిన్నములను ఉన్నతములుగావునీవు
[illegible] నీకన్న దైవము లేడటంచును
[illegible] నమ్మికొని కొనియాడు చుందురు భూతలమందున.
[illegible] కారణమును మహాకల్పమైనది మాయ
[illegible] యుగములైనిలిచెను నీదాయ
నిశ్చలమాయ
[illegible] జలవాండములను మిగిలి యావల
[illegible] తీతమైన మకా ॥ధా॥

మించీ సర్వమును గల్పించీ యొక్కటిగాక అంచితమైనావు
ఏమియుగావు
మంచిగ నభిమానముంచి జీవులను స్మరింపుచున్న
దేవుడొక్కటిగావు
ఎంచీ గుణములు ద్రుంచీ నీకృపగాంచువారికి మంచిగను బో
ధించి శాశ్వత వస్తువును పాలించితివి నిజముగను మక్కా.

వాదభేదము లేక నొక్కటై తనువనే వావివరుసలు మీరి
నీకృపగోరి
మోదమలరగ నీపాదాబ్జములు నమ్మి గాథలన్ని యుదీరిగణనకు జేరి
సాధన చతుష్టయంబుల సమరసంబున జేరు మహాత్ములు
బోధరూపకమైన నీకృప బోధ్యులై సమవేద్యులై రట. ॥ధామా॥

పట్టులేకను ఒక్క పట్టుచే లోకములు గుట్టుగా గల్పించినీవై పెంచి
పుట్టిగిట్టుచునున్న రట్టుమాయను నీకట్టులోపలనుంచి నీవై మించి
పట్టువిడుపులైన నీకృప యెట్లు తెలియదేమొ కాని
మట్టుచేసి భ్రమలు అన్ని మాపు వారికి మరుగు దెలియును.

దండియగు మహనీయ ధర్మమునెడి పదవిదాగేను నినుజేరి
నిండిన మనసుచే నినుజేరుఘనులెల్ల నిశ్చయించిరిదారి
నిష్ఠలు మీరి
చెండి యీ యభిమానములను చలనమేయు లేని మహాత్ములు
ఉండి నీమహాకుక్షిలోపల పండిసుఖులై యుండినారట. ॥ధామా॥

భూతిలోకములకు మాతృనయెరుక సంభూతమ్ముగను పూని
దాతృత్వమునీవై ధర్మాధర్మములు కుతగిన మహిమలతో నీవై పూని
నీతిగల్గిన వారలకు నీమూతలన్నియుదీసి నీకృప
దాతగను బోధించు గురువై ధాత్రికి నరుదెంచినావట. ॥ధా॥

వాసిగ మర్త్యానివాసివయి జగములోవచ్చిన గురుదేవ
మహానుభావా
వాసిగ జగముల రాజ్యమేలుచు నీవు రమ్యమైనజీవా
నిర్గుణవు త్రోవా
భాసితాత్మ్యుండగు [illegible] బ్రహ్మమయి నాయునివల్లె ని
వాసి [illegible] వ్యాదయమునకు వైభవంబు బోధపరచెను. ॥ధా

8. రాగము - నాదనామక్రియ - మిశ్రజాతి లఘువు.

[illegible] పంచకమును గన్నది జగన్మాతతానై వెలుగుచున్నది.
[illegible] మాయనాతగా లెదు [illegible]
[illegible] తల్లిగా సమభూతమై యేలికై ఎల్లిగా. ॥భూత॥
[illegible] లోకములను గన్నది తానివరించ వశముగానున్నది
[illegible] ములుగ నీ మాయ గల్పించి
[illegible] మహాశక్తిగా తానకలంకమగు ముక్తికాంతగా.
[illegible] పరమై యున్నది
[illegible] వారలై ధన్యులన్నది
[illegible] ముగాక వెలుపల లోపల
[illegible] మునా ప్రసన్నమైయున్న నిర్లేపము॥

హరిహర ధాతలగన్నది తానవని యాకాశములై యున్నది
పరివరి విధముల పదియాఱు కళలను
సరిగా ఆజ్ఞను నిల్పుకొన్నదితనసంజ్ఞచేనాడింపు చున్నది,
నాతి పురుషులుగాని చందము జనని
నాదాంతమగు బ్రహ్మానందము
జాతి జన్మములను నీతి రహితమైన
జ్యోతిగ వెలిగే విలాసము ప్రఖ్యాతిగనున్న కైలాసము. ॥భూ॥

నిండు జగముల నేలుచున్నది బ్ర
హ్మాండరూపము తానయి యున్నది
మండలత్రయ మను ఖండా ఖండములలోన
ఖండదీపికయైనమూలము జగమంత యేలెడుదండి కాలము.

నిగమాంతమున నూరుకొన్నది తిరిగి
నిగమాగమముల బలుకుచు నున్నది
సగుణనిర్గుణములకు సాక్షి జగజ్జనని
అగణితమై తాను మీరియు జనని
యనుభావుల వచనమున చేరియు. ॥భూత॥

బాధలన్నియు బాపుచున్నది అమ్మ
సాధుల రక్షించెద నన్నది
సాధనములు నాల్గు సమకూడు ఘనులకు
బోధరూపకమైన మోక్షము మహా
పుణ్యులకెల్ల ప్రత్యక్షము. ॥భూత॥

ఓంకారమైన గైర్వాణిగా
మక్కాని వాసికి హితమైన రాణిగా
భీంకారములచేత ఝాంకరించెడు మాయ
శంకలన్నియు తాన త్రుంచును తల్లి
సంభ్రమమున బుధుల పెంచును. ||భూత||

మించి లోకము తేలుచున్నది ధరను
మంచివారల మఱవ దన్నది
అంచితమ్ముగ హనుమ్సేనార్యులు ఖాదరు
గాంచి చూపిన లోకమాతగా నన్ను
ఘనముగా పెంచెడు దాతగా. ||భూత||

9. రాగము – మాయామాళగౌళ-మిశ్రజాతిలగువు

ఐదుభూతములైన మాయా మెన్నో
మైదులు చేసినాదయా
ఐదింటిని కూడి అన్ని జీవములను
మైదులోబడవేసి కడతేరనివ్వదూ. ||ఐదు||

వింత వింతలైన మాయ దీని విధమెట్టిదో తెలియదయా
కాంత పురుషులను గల్పించుచును ధాత్రి
సంత కూటమునందు చాల భ్రమలు పెట్టు. ||ఐదు||

పట్టువిడుపులైన మాయ దీని
పట్టవశము గానిదాయె

పుట్టిగిట్టుచునున్న రట్టు జీవములను
ఎట్టుచూచిన దీనిగుట్టు తెలియ దేమొ. ||ఐదు||

కల్ల నిజములైనమాయ యిట్టి కర్మరూపంబైన దాయె
వల్ల జేనుకొని యీ యుల్లము జతగూడి
యెల్ల మోహములచే నెటుతోచనివ్వదూ. ||ఐదు||

చాలావిధములైన మాయ దీని
మూలమెట్టిదో తెలియదాయె
స్థూలమందున నెన్నో లీలలు చూపుచు
కాలాకాలములందొక లీలచే నుండదు. ||ఐదు||

పరి పరి విధములైన మాయదీని
భావమెట్టిదో తెలియదాయె
సరిదప్పకను మక్కాస్వామి జేరితెగాని
హరిహరాదులకైన నలవిగా దబ్బబ్బా, ||ఐదు||

లక్ష లక్షణమైన మాయదీని దక్షుడెవ్వడో తెలియదాయె
రక్షకుడగు హుస్సేన్ శిక్షగలిగిన ఖాదర్
దీక్షచే నిలిచితే దిక్కు తెలియు నేమో, ||ఐదు||

10. రాగము — సింహేంద్రమధ్య - చతురశ్రజాతి లఘువు.

నయనములోపల నమరిన బిందువు
అద్వయ బ్రహ్మంబైనది
ఆయమాత్మాయను ననుభవమునకు
నాదిమూలంబైయున్నది. ||నయ||

నయనసుషుమ్నానాడి తేజమున
నాదబ్రహ్మంబైనది
నయనాంబరమున నాపాజ్యోతిగ
నంతట వెలుగుచునున్నది. ॥నయ

కనకాంబర దినకరరూపంబై
కారణ తేజంబైనది
వెనుకముందు తనకెదురు లేదనుచు
వేదాంతుల గనుగొన్నది ॥నయ

జలజజాండములకు జగద్విభుండయి
జగముల నేలుచున్నది
సలలితముగ తనసంజ్ఞ తెలిసిన
సర్వజ్ఞుల పరమైనది. ॥నయ

ఇనతేజంబున నిరవుచేసుకొని
ప్రణవరూపమయి యున్నది
కననేర్చిన గురుకారణ్యులకు
కారణమదియై యున్నది. ॥నయ

నీలతోయదమని నిజముగను వనిషత్
నిత్యము పల్కుచునున్నది
మూలప్రదంబై మంత్రపుష్పమున
ముద్దుగ దెల్పుచు నున్నది. ॥నయ

అంగలింగము సంగము దెలిసిన
జంగాత్ములు గనుగొన్నది
మంగళప్రదమై మహాశైవులకు
మహాలింగంబై యున్నది. ||నయ||

అష్టవూర్తుల యనుభవ మెఱిగిన
హరిదాసుల పరమైనది
ద్రష్టగజూచే వైష్ణవాత్ములకు
అష్టాక్షరిగా నున్నది. ||నయ||

అష్టకమలముల కావల బ్రహ్మా
నందమై తా నున్నది
నిష్ఠగజూచే దృష్టాత్ములకు
నిష్ఠ లింగమై యున్నది. ||నయ||

కలగని మేల్కొని కన్నరీతిగా
కల్పము జూచుచు నున్నది
ఇలలో మోహము లేమియు లేకను
వెలుపల లోపల నున్నది. ||నయ||

రాగ ద్వేష త్యాగ మొనర్చిన
యోగాత్ములకు లక్ష్యమది
యోగములో సంయోగము తానై
వెలుగుచునున్నది దక్షతది. ||నయ||

బాసి భ్రమలు చిద్బ్రహ్మముతానై
ప్రపంచమంతట నున్నది
నాసికాగ్రమున కాశీపురిలో
వాసిగ వెలుగుచు నున్నది. ||నయ||

భారము లేకను భవలోకములకు
పతియై వెలుగుచునున్నది
నారమును ఆధారము జేసుక
నారాయణుడై ఉన్నది. ||నయ||

వాసిగానుచిద్భానుర పురమున
భాసితమ్మయిన బ్రహ్మమది
రాసిగ పరమాకాశములో ప్ర
కాశమైన నివాసమది ||నయ||

ధీరుడు హుస్సేన్ దేవుడు చూపిన
దేహములో వెలిదైవమది
వేరుగాక యెల్లప్పుడు ఖాదరు
విడువక చూచెడు యోగమది. ||నయ||

11. రాగము - మాయామాళగౌళ - తిశ్రజాతి లఘువు

చిన్ననాటినుండి అన్నమె తిన్నాము
అన్నముతో ఇంతకన్నామయా
అన్నముదీరితే మన్నాయె దేహంబు
మన్నయితే ఇక నేడ ఉన్నామయా. ||చిన్న

అన్నరసముతోనె అలబిందురసమని
ఆర్యులు చెప్పంగ విన్నామయా
అన్నరసముచేనయిన జీవనములకు
అన్నమ్మె ఆధారమన్నామయా. ॥చిన్న॥

అన్నమే స్త్రీ పురుష ఆనందమూలమై
అన్నిలోకము లిట్లాయెనయా
అన్నమహిమమెన్న అవనిలోతరమా నె
అనుభవమ్మున మరుగుకన్నామయా. ॥చిన్న॥

అన్నమ్మె నీవునేనని యార్యులన్నట్టి
యభిమానరూపము లాయెనయా
మన్ననచే దీని మరియాద తెలిసితే
మరుపులన్నియు వీడిపోయెనయా. ॥చిన్న॥

అన్నమే శివునకు నర్పించి ప్రమథులు
ఆనందముగ పూజచేసేరయా
అన్నమయకోశము ఆమూర్తి ధరియించి
అందఱిపై దయ చూపేనయా. ॥చిన్న॥

అన్నమయముచే విష్ణు వక్షమునందు
అతివను జేర్చుక నున్నాడయా
అన్నమయముచే నభవుడు గంగనుబూని
ఆ జడలలో నుంచుకొన్నాడయా. ॥చిన్న॥

అన్నమ్ముచే నుద్భవమైన మోహముచేత
అజుడు భారతినోట బూనాడయా
అన్నమయమ్ముచే అహల్యను ఇంద్రుడు
ఆశించి ధర్మమ్ము మానాడయా. ॥చిన్న

దశకంఠుడొకనాడు తగిలి అన్నమయము
దశరథ సుతునితో బోరేనయా
వశమైన వనియై (శ్రీ)వనితనాథుడు వెళ్ళి
వాని జంపితే వనితీరేనయా. ॥చిన్న॥

అన్నముచే మరువు అయిన రాఘవులు
అడవను మలయాద్రి జేర్చేనయా
అన్నము లేనట్టి అరణ్యముగనుక
ఆకలి తపమున కోర్చేనయా. ॥చిన్న॥

అన్నమయముతోను అష్టభార్యలు పది
యారేలతివలతో నాడుచు
నున్నాడని (శ్రీ) కృష్ణుడున్నతుడై కూడ
దారిలో సిలాగు విన్నామయా, ॥చిన్న॥

కాంతి మహిమచేత కురురాజు ధర్మజుని
కాశీయుండ కడవికంపేనయా
ఆకలైన అన్నము తీరెను.గనుకను
వారెంచి కూరసిని బంపేనయా. ॥చిన్న॥

ధర చక్రవర్తులు తాము ఆరుగురు
నర శ్రేష్ఠులు పృథివినాథులెగా
తారక మైకూడు తగిన బలమ్ములిచ్చి
తాను నేననుమాయ తగిలేరుగా. ॥చిన్న॥

పరహితులైనట్టి పదియారుగురు ధాత్రి
పాలించుటకు రాజులైనారుగా
సరిదప్పకను కూటిసారమ్ము చేతనే
సకల పరివారమును బాయరుగా. ॥చిన్న॥

అశనమ్ము గలిగితే అవని స్త్రీ పురుషులు
వశమైన పనులెల్ల వలచేరుగా
దృష్టి చాపల్యమున సృష్టిలో పలివెల్ల
స్త్రీలు పురుషులఁగోరి తిలకింతురుగా. ॥చిన్న॥

కూటిచేతనే సమకూడె లోకములన్ని
గురుశిష్యులైనట్టి గురుతుకదా
దీక్షైన అన్నము తీరెను గనుకను
దీపమప్పుడె మణగి పోయెగదా. ॥చిన్న॥

నిండుగ అన్నమ్ము నిర్మించి యీమీద
ఖండమ్ములను గల్పించేగదా
దండిగ మొహమ్మదు ధాత్రి నవతరించి
మండలములను పాలించెగదా. ॥చిన్న॥

అన్నమ్ముచే రెండు అధికారములాయె
అజ్ఞానము రెండు ప్రజ్ఞానము
ప్రజ్ఞానులైనట్టి ప్రాజ్ఞులు ఘనులైరి
అజ్ఞానులు నష్టమైరిగధా. ||చిన్న||

అన్నబలముచేత నాయెసత్తు చిత్తు
అంతరంగమున నిజనానందము
అన్నములో మరుగు అన్న విన్నవారు
కన్నచోటనెముక్తి కలిసిరిగా ||చిన్న||

తరచితే అన్నము తారకమైయుండు
మరచితే అన్నము మాయేగదా
తెలిసితే అన్నముదేవ స్వరూపము
తెలియకుంటె మరుపుతెచ్చుగదా. ||చిన్న||

అన్నాముపెట్టియు నాదరించినవారి
అధికుల గొప్పయేమందునయా
మన్ననచేవారు మహనీయలోకమున
వన్నెమీఱగ కూడియుండేరయా. ||చిన్న||

గుట్టుగవాఉస్సేను గురుస్వామి తెలువగ
గురుశిష్యులు అన్నమయిరిగదా
పట్టుగనాయునివల్లె ఖాదరు తెలియ పా
పమ్ములు వీడిపోయెగదా. ||చిన్న||

12. రాగము – మాయామాళగౌళ-చతురశ్రజాతిలగువు

అన్నంత అనుకొన్నంతేమొ కాదుగా
ప్రాప్తమున్నదే మొకాక తప్పిపోదుగా
ఎన్నవశముగాక తానై యున్నదేవ మరుగున వ
సన్నుతైన బుధులవలన కన్నదే నిజమానుగాని. ॥అన్న॥

ఇట్టిభ్రాంతులుండె నీకు నెట్లరా జీవా
వట్టి మోహములు కట్టిపెట్టరా
పుట్టిగిట్టుచున్న మాయపుడమిలో నభిమానములచే
మిట్టిపడుటె కాని దీనిమేలేమో తెలియరాదు. ॥అన్న॥

రోతేగాని యేమిలేదు లోకము మృషయై
ఘాతచెందు తుదకు దేహపాకము
వాతపైత్యశ్లేష్మములచేత కూడినయిట్టి తనువు
చేతగాదు దీనినిలుప చెలిమికీరి పోయేవేళ. ॥అన్న॥

కాయమనెడి పేరు గలిగియున్నది అయ్యో
కారణమ్మెరుక లేక యున్నది
మాయచేతనిట్టి మరుపు లాయెగనుక దీనిబతుకు
మాయమయ్యేదాని జతబాయ నేర్చుటే మోక్షంబు.

రాక పూర్వమెవరో నిన్ను గన్నావా నీవు
రాగ నిటకు వనేమొ ధర్మము విన్నావా
లోకత్రయమును అవలోకించి నీలోను నిన్ను
నా కనరకమనెడు దేహపాకము నీకేల గనుక. ॥అన॥

పట్టువిడువు్రలై నదే అజ్ఞానము ఇహ
పరములనుచు వలుకుటె అభిమానము
పుట్టుబతుకు మితము లేదు రట్టుచేయుచుండుగాని
మట్టుపెట్టువీటిని నొక్కటట్టు నిల్పితే మేలగునీకు. ॥అన్న॥

నీవుగన్న వారలెల్ల నున్నారా జీవ! నిన్ను
గన్నవారు నిన్ను గన్నారా
తావు దెలిసియుండు నీకు చావుపుట్టులు కావుగనుక
రావుపోవు దేవుడీవై తావునున్న నివాగారి. ॥అన్న॥

జీవా! నిన్నుకొనియాడు కొంటివి నీ
తావుగన్న దేవుడీవెయుంటివి
లావుగన్నమైనయిట్టి తావులకు మిగిలి ఒక్క
తావుగన్నవారలు నీతావుచేరి నివైనారు. ॥అన్న॥

వర్గములకు మిగిలినీవై యున్నావు మక్కా
వాసివీవై జగము నేలుచున్నావు
వర్గములు బాపుచున్న హుస్సేన్ సాములవారు ఓం
కారరూపులై ఖాదరూపాలో నివసించినారు. ॥అన్న॥

13. రాగము - పూరికళ్యాణి - మిశ్రజాతి లఘువు

వాసిగ మక్కానివాసి రూపంబై నదది
బాసి అభిమాన మేళ రాసిగ నున్నదది. ॥ వాసి॥

అంచితముగా నీ ధర పంచభూతంబులకు
సంచితమై వ్యాపించు మించిన బ్రహ్మమది ॥నా॥

అంతటను క్రమ్ముకొని యింతయనరాని దది
పంతములు లేక గురి కంతముగ నున్నది. ॥నా॥

అండాండము పిండాండము బ్రహ్మాండము [illegible]
ఖండములుగాక యఖండముగ నున్నదది ॥నా॥

దండిగను హుస్సేన్ గురుని నింపుకొని [illegible]
చెండి యభిమానమును ఉండిబోధించెను. ॥నా॥

కల్లగాక నాయునివల్లె నివాసమున
ఉల్లమున ఖాదరు ఊహచేగన్నది. ॥నా॥

13. రాగము — మాయామాళవగౌళ - [illegible]

చేతుల కందని పండు — మంచి నీతిమంతుల కేది [illegible]

చెట్టుమూలము లేదు — ఎట్టు తెలియగరాదు
గుట్టు తెలిసితె మంచిగురు తేగదా
చెట్టుకిరువదియైదు చెలిమిచే కొమ్మలు
పట్టయిన ఒకకొమ్మపైగానె యుండు. ॥[illegible]॥

మొగ్గలు పువ్వులు ముచ్చటయిన [illegible]
ఎగ్గులేమియు లేక [illegible]
నిగ్గయిన కొమ్మపై నివసించి [illegible]
తగ్గు మొగ్గనేమి [illegible] యుండు. ॥[illegible]॥

[illegible] మృగములు చెలిమిచే నుండును
[illegible] నేకము గలిగుండుగా
[illegible] పొదను నున్న కొదమసింహముతోను
[illegible] యుకదంతి ఆడుచునుండు. ॥చేతు॥

[illegible] మహిమంబు నింతనియనరాదు
[illegible] తేటగదా
[illegible] బండమును కనిపెట్టి ఒకకోతి
[illegible] మింగిన వింతగనుండు. ॥చేతు॥

[illegible] ముద్దుగ ముచ్చాట అరువది
[illegible] మ్రాను మేయగను
[illegible] మేకలన్నిటి మ్రింగ
[illegible] మఱది మూలోపల నుండు. ॥చేతు॥

[illegible] సభలము లోపల
[illegible] సోద్యముగ
[illegible] పల నివసించు ఘనులతో
[illegible] సంపుగనుండు. ॥చేతు॥

[illegible] కదిసి మార్జాలమును
[illegible] రాచేగదా
[illegible] పిద్దలమ్మొద వచ్చి
[illegible] కీరియుండు ॥చేతు॥

చెట్టులోపల నొక్క చెలిమిచే కోమలి
పుట్టయొక్కటైయుండు పూర్ణముగ
అందులోపలనున్న ఆదిశేషుడే మొ
అంటక లో వెలియాడుచునుండు. ॥చేతు॥

నిగమాలు చదివిన నిశ్చయింపగలేరు
ఆగమాలు చదివిన అందదుగా
మగువ పురుషులుగాని మరుగులోపలివండు
తెలివిగల్గిన వారి తెలివిలోనుండు. ॥చేతు॥

హాజరత్ హుస్సేనయ్యగారి కరుణ
గలిగినవారెల్ల గందురుగా
పట్టుగ నాయునివల్లె ఖాదరు చూడ
గట్టుగ నొకచోట గుప్తమైయుండు. ॥చేతు॥

15. రాగము - ధీరశంకరాభరణము - మిశ్రజాతిలఘువు

ఎంతని తెలిపెద నమ్మా ఆది మ
ధ్యాంతములు లేని యచలమోహమమ్మా!
ఇంతింత యనరాని యీ దేవమర్మమ్ము
అంతటను వ్యాపించె అతిరహస్యమమ్మా. ॥ఎంత॥

వలను చిక్కిన చేపరీతి చూడ
నిలమోహములన్ని యిటులాయె నాతి
కలగని మేల్కొన్నగతి

[illegible] బహుగుణములు [illegible]
[illegible] మనసుచే [illegible] మాయమ్మా. ॥ఎం॥

[illegible] మంచి
[illegible] ఫిర్యాదు
[illegible] మీదు
[illegible] చెప్పిన మూడు
[illegible] మమ్మా. ॥ఎంత॥

[illegible] నీవు
[illegible] మరియాదవూను
[illegible]
[illegible] చేరెడు మరుగు
[illegible] సాధించుమమ్మా. ॥ఎంత॥

[illegible] బమ్మా
[illegible] చేరి
[illegible]
[illegible] లయమందు
[illegible] మమ్మా. ॥ఎంత॥

[illegible]
[illegible]
[illegible]

పదిరెండక్షరముల ప్రబలుచునుండియు
పదిలమైన బట్టబయలు గదమ్మా. ॥ఎంత॥

ఖండాఖండములైన మాయ యిట్టి
కారణరూపమై కనుపించుచుటాయె
మండలత్రయమైనదాయె
అండబాయక బ్రహ్మాండరూపములచే
నుండుమాయకు మిగిలి యున్నదోయమ్మా. ॥ఎంత॥

ఉన్నదిలేనట్టు చూచిలేక
ఉన్నదె నిజమని యూహింపజేసి
ఉన్నతము లన్నియు బాసి
విన్న కన్నవిరెండు సున్నగ గనిసుప్ర
సన్నముగను వెలుగుచున్నదోయమ్మా. ॥ఎంత॥

ఆశలన్నియు నెడబాసి మక్కా-
వాసిపదాబ్జముల వైభవముచూచి
కోసి దుర్గుణములురోసి
వాసిగ హుస్సేన్ విలాసినాయునిపల్లె
వాసి ఖాదరు హృదయవాసమేయమ్మా. ॥ఎంత॥

16. రాగము - ధీరశంకరాభరణము - మిశ్రజాతి లఘువు.

ఇందువదన ! మాట వినవెదండి
వందనులను జేర్పవె వేదాకనవే

ముందు వెనుక యెడసందు లేని యచలమ్ము
పొందమన్న గురుని బోధ చేకొనవే ॥ఇందు॥

కోరి సద్గురు పదము చేరి నీవు
దారి తెలుసుకొనవె ద్వైత్యుల మీరి
వేరె దుర్గుణములు తీరిపోరె మాయతో నీవు మీరి
సహస్రారమున చేరి సుఖింపవె చలనమ్ముదీరి. ॥ఇందు॥

వాదులతో పొందుమాను దండి
వారిని సేవించు వాసనపూను
సాధుల సంగతితోను కాదు లేదని క్రిందు
మీదు వల్కినవారు పాదుగానక చెడిరి బహుదుఃఖములతో.

పుట్టి వచ్చితిమి యీ ధరణికి మనము
ఇట్టి ప్రారబ్ధము నీ దేటి కొఱకు
వట్టి మోహములలో జొరకు గట్టిగ గురుకరుణ
యిట్టిదనుచు గనిపట్టి మాయను పూను వదిలేటి వఱకు.

కాలమ్మె బ్రహ్మస్వరూపము
యిది కమలజాదులకైన కనరాని రూపము
స్థూలమ్మనమ్మట పాపము
చాలా విధములచే లీలోద్భవమ్మైన
మూలము తెలుసుకో ముక్తి స్వరూపము. ॥ఇందు॥

ఇంతింత యనరానిబాట మనకు
విదితముగను గురుడు ఇచ్చినమాట
అంతట వ్యాపించెతేట శాంతమలరహుస్సేన్
చెంతజేరిన ఖాదర్ వంతమ్మొలిక లేప్రవదవానుమాట.

17. రాగము - శ్రీరాగము - చతురశ్రజాతి లఘువు.

అక్కా! నేనేమనందును నా ప్రాణనాథు
ప్రక్కలోనున్న సౌఖ్యము
నిక్కముగను వినుడి మక్కువగలిగియిట్టి
చొక్కమైనట్టికేళి మున్నెక్కడ చూడలేదు. ॥అక్కా॥

కంటికి నిదురరాదమ్మా యీతడు నన్ను
కలిసిన దారభ్యమున
గెంటించి మూలద్వార మింటి తలుపుదీసి
ఒంటిగ ననుజూచి అంటినవానిజాడ. ॥అక్కా॥

ఎంతలో నెంతచేసెను ఇతడు నన్ను
ఇంతలో అంత చూపెను
కాంతరో వినుడి నాపై నెంతో మోహము గలిగి
చెంతకు జేర్చుకొని చెలిమిచేసినజాడ. ॥అక్కా॥

రంగులో రంగు చూపెను చల్ రంగు నువ్వి
రంగులో రంగు చేసెను
భంగమ్మొగాక యితని సంగమ్ము కోరినట్టి
అంగనామణులకు మంగళప్రదమైయుండు. ॥అక్కా॥

అందఱు ప్రాణ లేరమ్మా యీతని కేళి
నందితే మాన రేకొమ్మా
వందనమ్మని యితని బొందనేర్చిన గొప్ప
మందయానల కెఱుక మాతల్లి వినవమ్మా. ॥అక్కా॥

జాడయొక్కటి చూపెను నాలోనునున్న
పాడుగుణములు బాపెను
వాడవాడల దాటి వరుసదప్పక యాపై
మేడలోనన్ను నిల్పి కూడనున్నట్టి జాడ. ॥అక్కా॥

ఆటలో ఆటనల్పెను ఇతడు గొప్ప
మాటలో తేట దెల్పెను
పూటపూటకు నాతో కూటము చేయుచును
నాటకమైయున్న చిన్నికోటలో నన్ను నిలిపె. ॥అక్కా॥

భారమ్ము తొలగునోయమ్మా ఈ కేళిలో శ్రీ
కారము గనిగనే కొమ్మా
వేసారకను తన్ను గోరువారల కెల్ల
శ్రీసమ హంస్సేనయ్య దిక్కయి పొందిన కేళి. ॥అక్కా॥

ధామునకో వినవోయమ్మా నాయునివల్ల
[illegible]యి మామె కొమ్మా
నిమమ్ములను ఖాదర్ ప్రేమగలిగి యిట్టి
కామమ్ము దీర్చుకొనుటకు కారణుండాయెనమ్మా. ॥అక్కా॥

18. రాగము - నాదనామక్రియ - చతురశ్రజాతి లఘువు

వైభవముగ నీమాయా నిధిపై
పారధిగట్టితినమ్మా
వదలక సద్గురువై పునజేరిన వారలుదాటిరి కొమ్మా.
భక్తియనే యీ గుణార్ధముచు నేబాగుగనెత్తితినమ్మా
యుక్తియనెడి యూసూటి పూనుకొని
వింతలు చేసితి కొమ్మా. ॥వైభ॥

నడవడియనియెడి నక్షత్రంబున
నాథుని గొలిచితినమ్మా
యెడతెగకుండిన యోగులందఱికి
నెదురుగ పిలిచితి కొమ్మా. ॥వైభ॥

మానం బనియెడి కుందిని అందులో
మంచిగ జేసితినమ్మా
మఱవక జ్ఞానం బనియెడి వత్తిని
మహిమగ జేసితికొమ్మా. ॥వైభ॥

సత్యం బనియెడి జ్యోతిదానిపై
సాక్షిగ నిలిపితినమ్మా
నిత్యంబుగ గురుబోధ తైలము
నిజముగ వేసితికొమ్మా. ॥వైభ॥

సగుణం బనెడి పనివాండ్రకును మంచి
సంభ్రమమూయెగదమ్మా
ఆగుణం బనెడి ప్రభుసన్నిధి జేరి
బెగడక నిలిచితి కొమ్మా. ॥వై॥

ఓర్పు నేర్పులను నొద్దిక గుణముల
నొనరగ గలిపితినమ్మా
నేర్పుతీర్పులను సత్తును దెలిసియు
నెనరుగ జూచితికొమ్మా. ॥వై॥

తారక సాధన చతుష్టయంబను
స్తంభము నెత్తితినమ్మా
తలపులనెడి వలువంకలు దీర్చియు
దట్టము చేసితికొమ్మా. ॥వై॥

మొత్తంబుగ గురునీతి వాక్యములు
మొత్తలు పెట్టితినమ్మా
ఉత్తమ ధర్మంబనెడి సున్నము
నొప్పగ గొట్టితినమ్మా. ॥వై॥

వైరాగ్యంబను నినుమును దాని
వరుసను బెట్టితినమ్మా
వదలక భావన మేకులు కొన్ని
వాటికై విరిచితికొమ్మా. ॥వై॥

షోడశాక్షరి యనియెడి మార్గము
సొంపుగ దిద్దితినమ్మా
అక్కడ యెరుకనే కారుబారుబల్
ఎక్కువాయెనె కొమ్మా. ॥వై ధ॥

దీక్షచే పదిరెండక్షరములు స
దీప్తి ఆయెనోయమ్మా
రక్షకుజేరియు వాక్యత్రయముల
రాజై యుండెనె కొమ్మా. ॥వై ధ॥

ఇన్నింటికి తెలివే ముఖ్యారై
నిధిబంధించె గదమ్మా
అన్నివిధములై యున్న మాయను
ఆజ్ఞను నిలిపితికొమ్మా ॥వైధ॥

ఎరుకైన బ్రహ్మాండకటాహము
నెంతనియంచును నమ్మా
యెరుకైనా తెలివికన్నియు
నెరుకై యుండునె కొమ్మా. ॥వై ధ॥

పాయలు మూడు వారధిచుట్టు
పాఱుచుండునోయమ్మా
పట్టుగమూడు కలిసినచోటనె
పరమ రహస్యమె కొమ్మా. ॥వై ధ॥

వరుస తప్పకను వారధిదాటితే
ఒక్కటియుందదోయమ్మా
తరచుమాటలిపియేల మీకివి
తర్కవాదమే కొమ్మా. ॥వై భ॥

నిధిదాటుటకు వారధియెక్కిన
నిత్యులెఱుంగుదు రమ్మా
పదిలంబై నిర్వాణపదంబై
ప్రబలుచున్నదే కొమ్మా. ॥వై భ॥

పన్నమీరి యీమెట్టుదాటిన
వారెధన్యులోయమ్మా
యెన్నవశముగాని పూర్ణమై
యేకమైయుండునె కొమ్మా.
మాయనిధని దాటించు హంస్సేన్ గురు
మహనీయు లెఱుగుదురమ్మా
పాయక నాయునివల్లె ఖాదరను
భవమున దాటెనె కొమ్మా. ॥వై భ॥

19. రాగము - శుద్ధకాంభోజి - మిశ్రజాతి లగువ

ఇహపరాతీతమై వెలుగుచున్న ఆత్మ
ఎవరి మెంతని తెల్పేది
అగణితమై సర్వమావరించుచు తాను
... ... మున్నది

యుగ యుగంబుల మిగిలియూవల
నిట్టిదనుటకు వశముగాకను
సుగుణాకరముగ చూచువేత్తల
సూక్ష్మాతీతంబైన మోక్షము. ॥ఇహ॥

కల్లెమయిక మొహితాని గురులకు గురువైన
గురు మొహమ్మదు వాక్యము
గుణసగుణములనే గుణములంటక ని
ర్గుణమౌను పరసౌఖ్యము
గుణములకు మొదలైన మొటుక
గుణమువలెనే గురువుశిష్యులు
గురువులై బోధించుకొంటకు
గుటుతొనొక్కటి చూపుక్రియ. ॥ఇహ॥

అలీఫ్ కయే నొక్తా ఆ రేఫ్రాల్ వజుదని
అలివారు బోధించిరి
గాలిమన్నునీరు గగనమ్ములకు మించి
ఘనవస్తువును గాంచిరి
కాలిమిచే భూమండలంబున దండివారలు వలికిరిటువలె
శూలితమ్ముచూలికైనను సూక్ష్మాతీతం బిదియని. ॥ఇహ॥

అన్నది విన్నది కన్నది మృషయని
యన్నది గురువాక్యము
ఎన్నగ బహురూపై యున్న లోకములన్ని

మన్న చేయుటె సౌఖ్యము
అన్న విన్న కన్న యెరుక ఉన్నదో లేకున్నదోయిక
అన్నది యున్నంతజఅకు కన్నదంతా నిజము దోచును. ॥ఇహ॥

పదియారుకళలచే పరి పరివిధములై
ప్రబలుచున్నది యొక్కటి
పదరెండక్షరములై పరిపూర్ణమనేపేరు
పూనియున్నది యొక్కటి
పదియునై దక్షరములను పట్టువిడువు రెంటి సందున
మదికి అందీ అందకను బల్ మర్మమైనది యోదార్కనుడి. ॥ఇహ॥

దండిగ పరమాత్మ తానుగ గనుమని
తెలిపోయు మహావాక్యము
నిండి అన్నిటియందునే గారడము లేక
నిలచెను పరసౌఖ్యము
పండితులు మదినుంచవలదు పంతమున నే బల్కినానని
రెండిఅభిమానములు గురుని చెంత జేరి యూహించి కనుడి. ఇహ.

వాసిగ మక్కానివాసి పాదాబ్జమి
లాగమ్ము తా యెఱిసి
మోహమెన్నటు లేక మోక్షమార్గమునందు
ముదయుచు తానిలిచి
రామకంఆగ నానుస్సేన్ బ్రహ్మమై నాయునివల్లని
నామముగ తారాయిమామై నిశ్చయించెను ఖాదరాత్మకు.

20 రాగము - నాదనామక్రియ - త్రిశజాతి లనువు.

ఎన్నడెన్నడు గల్గు నీ సేవ్వ సమరసం
బెన్నడెన్నడు గల్గు నీ పరమసుఖము
విన్నంత గురుకరుణ వివరంబు దెలుసుకొని
కన్నంత స్వర్గంబు కనవచ్చు మహిమ
విన్న కన్నవి రెండు సున్నగా భావించి
యెన్న వశముగాక వెలుగుచుంట యోగము. ॥ఎన్న॥

చదరుపుట్టుచునున్న చలనంబు రహితమవి
కదలకను ఈమనసు కదలన్ని తీరె
కుదురైన బ్రహ్మాండ కూటస్థలంబునను
అదురు బెదురును లేక అమితమగు యోగము. ॥ఎన్న॥

ధీరుడై చంద్రికల దివ్య ప్రకాశమున
వేరుగాక నునెపుడు యోగము నిలిచి
సూర్య చంద్రుల నొక్కసమముగా బంధించి
ఆఋపురమందుదాటు నచలమగు యోగము ॥ఎన్న॥

వికట సంసారగుణము మహాసాగరముదాటి
ప్రకటమా మనసు గురుపదమందు నిలిపి
సకల మోహాదులుతీరి సమరసానందమై
అకలంక హుస్సేన్ గురునందేటి భాగ్యము. ॥ఎన్న॥

ఇంత నిశ్చలయోగ మీగలడు సద్గురుడు
చింతమీకేల మతిస్థిర మొందరయ్యా
ఎంతకైనను గురుని నేమరకను నమ్మి
అంతటగని ఖాదరందేటి భాగ్యము. ॥ఎన్న॥

21. రాగము - సావేరి - తిశ్రజాతి లఘువు

ఏది మహాలింగ మీమహాత్మునికంటె
ఏది మహాతత్వ మిటు దెల్పరయ్యా. ॥ఏది॥

ద్రష్టనిరామమే దైవస్వరూపమని
యిష్టమె పలికినది వేదాంత వాక్యము
అష్టతనువులు మఱచి యనుభవం బెఱిగిన
నిష్ఠగలిగినచోట నిజపదవిగాదా. ॥ఏది॥

ఆకాశశ్శరీరం బ్రహ్మమనుచును శ్రుతి
జోక బలుకుచునున్న జ్యోతిగనరయ్యా.
ప్రాకటంబై యున్న ప్రత్యగాత్మను దెలిసి
ఏకమైచూచెడు వెలుగు అదికాదా. ॥ఏది॥

నయన బిందంతర్ మనము ప్రాణముద్రయని
నయ్యనను బల్కిరి సర్వజ్ఞునెల్ల
నయమునకు వ్యాసముని యుపనిషత్తుపై లెస్స
దయగల్గి చూపిన దారింబదికాదా. ॥ఏది॥

అకల్పితం స్వయం జ్యోతియని భగవాన్
ఆధారుడయి పల్కె నర్జునునితోడన్
ఆవరించుచునుండి అన్ని దిశలకు నెల్ల
అగణితంబై యున్నదదియు తాగాదా. ॥ఏది॥

'అల్లాహూలాషరీక్ లహు' అనుచు అరబ్బిలో
ఆధారమై పలుకునాదిపదము
అదియు నవలోకించి అలనిరామయమందు
ఆవరించిన తెల్వియదియు తాగాదా. ॥ఏది॥

దర్ నజర్ దర్ నజర్ దర్ నజర్ అనుచు
ధాత్రి ఫార్సిపల్కె ధర్మవాక్యంబు
అరలేక మానస మాలోకమంటితే
అంతకంటె వేరనుభవము గలదా. ॥ఏది॥

నజరో నజర్ దే ఖనుచును దఖనిలో
నమ్మకంబై యుండు నద్వైత పదము
నాదబిందుకళలు – అః లీనమగుతావు
అదియు అమనస్కమని నమ్మకముగాదా. ॥ఏది॥

ఇష్ట ప్రాణ భావ మివి మూడు కలియుటే
ఇదియు అమనస్కమని వివరించె శైవం
అష్టదళములకుపై అది తా దెలిసితే
ఆ మహేశ్వరరూప మందుటే కాదా. ॥ఏది॥

నారాయణ యనేటి చతురక్షరములందున్న
సారాంశమును దెలిసి సంతోషముగను
కారుణామృతమంది పారాయణుండైతె
నారాయణుండనగ నగునకే గాదా. ॥ఎది॥

సోమసూత్రమె అతనిజూచుటకు మూలమని
నీమము న బల్కిరి నిర్వాణులెల్లన్
ప్రేమచే మది పరంధాముని జేరితే
నామ రూపములన్ని నష్టమేగాదా ॥ఎది॥

భాసితాత్ముడు హంసస్సన్ బ్రహ్మమైధాత్రిలో
భాగ్యశాలురకిట్టి భావంబుదెల్పె
వాసివస్త్రము లేక యొక్కటై ఖాదరు
హద్దులను దాటినవైపు ఇదిగాదా ॥ఏది॥

22. రాగము - మధ్యమావతి - చతురశ్ర జాతి లఘువు.

నాథుని నాడరమ్మా గురునాథునికూడరమ్మా
కామ లేకనే మాయవాదులు కనరాక
పాదుగ నివసించి పరితాపములు వాపె. ॥నాథు॥

ఆడెదమ్మా నెంచరమ్మా యీ కలుగు మాయ
పాడెదమ్మా కొంచరమ్మా
నీడనె నెరెంటిలో నుండు తేజమ్ము బ్ర
హ్మ ప్రకాశము నాల్గు బడిమ్మును జూపె. ॥నాథు॥

స్థూలమ్ము నెంచరమ్మా మీలోన
సూక్ష్మమూలమ్ము గాంచరమ్మా
స్థూల మిరువదియైదు సూక్ష్మమ్ము పదియేడు
లీలాకారణమని చాలగ బోధించె. ||నాథు||

లీలను కూడరమ్మా మీలోననున్న
బాలతో నాడరమ్మా
వాలాయముగ మూడు కాలమ్ములై యున్న
ఫాలభాగమునందు నోలలాడుచునున్న. ||నాథు||

వాడలు తిరుగరమ్మా మీలోను అన్ని
జాడలు మరుగరమ్మా
ఇడాపింగళా జతకూడగ నవ్వుచునున్న
జాడయొక్కటి మంచి జన్మని బోధించె. ||నాథు||

జాతమ్ము తెలియరమ్మా మీలోను శుద్ధ
జాతమ్ము కలియరమ్మా
భూతమ్ములకెల్ల మాతైన యెఱుకను
దాతగా బోధించి ధర్మమ్ము నిలిపిన. ||నాథు||

అంగమ్ము తెలియరమ్మా గురుకరుణచేసి
స్సంగమ్ము కలియరమ్మా
రంగయిన అలివేణి సంగమ్మనే మంచి
అంగన జతకూడి మంగళప్రదమైన. ||నాథు||

సారమ్ము తెలియరమ్మా నేర్పెరిగి యోగ
సారమ్ము కలియరమ్మా
భారమ్మనే సంసారమ్ము దాటించె
కారణాచార్యులై కన్పించుచున్న ||నాధు||

అందమ్ము తెలియరమ్మా మీలోనుమూల
కందమ్ము కలియరమ్మా
వందనమ్మని మక్కా-వాసిని నమ్మియు
బంధమ్ము లెఱుగని భక్తిచేయుక్తిచే. ||నాధు||

పోరుల మానరమ్మా జగమున మంచి
వారల పూనరమ్మా
వీరువారనకుండ ధీరుల రక్షించే
వారు దస్తగీర్స్వాములని తెలిపిన. ||నాధు||

కల్లను మీరరమ్మా మీలోను మోక్ష
ముల్లమ్ము చేరరమ్మా
ఉల్లాసమున గురుహుస్సేను దయచే ఖాదర్
ఎల్లాస్వాములని యేమరకను నమ్మి. ||నాధు||

23. రాగము – మాయామాళగౌళ-చతురశ్రజాతిలగువు

విమలమైన గురుని కరుణ విదితముగ బొందినపుడు
అదియే జ్ఞానము భక్తుల కమృతపానము. ||స్వా||

ఆజ్ఞ మీరరకను బుధుల నంచితాత్ములను గన్న
ప్రాజ్ఞులౌదురు మంచి యోగులౌదురు. ॥విను॥

భక్తి క్రియ జ్ఞానములను బాయకెపుడు భరితుడైన
అతడె ధన్యుడు చూడనతడే మహానీయుడు. ॥విను॥

రాగద్వేషగుణములన్ని త్యాగముగ వైరాగ్యుడైన
పుట్టనెఱుగడు - అతడు గిట్టనెఱుగడు. ॥విను॥

వేఱుచేసి అన్ని భ్రమలు తీరుగాను నిలచుమదికి
గలుగుసౌఖ్యము నిష్కలితవాక్యము. ॥విను॥

సందేహములుమాని యెఱుకసంధి దెలిసియున్న
ఘనులుబంధ మెఱుగరువారలు భవము నెఱుగరు. ॥విను॥

కాలకాలమున గనియు కర్మరహితులైన ఘనులు
చెడకయుందురు - ఎందున పడక యుందురు. ॥విను॥

పట్టువిడువు దెలిసినట్టి పతి హుస్సేన్ స్వామిదయను
యోగులౌదురు దండిభోగులౌదురు. ॥విను॥

శ్రీకరంబుగను మంచిసిద్ధి అయితే ఖాదరాత్మ
యెవరిజేరును అతడేమి గోరును. ॥విను॥

24. రాగము-మాయామాళగౌళ-తిశ్రజాతి లఘువు

కంఠీరవము గురుని దాయ చూడ
గజముఃవంటి దగును మాయ
కంఠీరవమును గని గజము కూలిన పగిది
ఇంటిలో భ్రమలన్ని యెచ్చోట చసిపోవు ॥కంఠీ॥

వహ్ని వంటిది గురుని దాయచూడ
వసుధ మలయాద్రి యగునాయ
వహ్ని సోకియు మల వసుధ చెడిపోవు క్రియ
ఇన్ని యభిమానమ్ము లెచ్చోటి కేగునో ||కంటి||

వట్టు మారుతము గురునిదాయ చూడ
పయోధరము వంటిదగును మాయ
వట్టుసోకినయపుడె పయోధరము పోవుగతి
మానావమానములును మరువులెచ్చటికేగునో| ||కంటి||

దినకరుడు సద్గురునిదాయె చూడ
తిమిర మంటిదియగును మాయా
దినకరోదయమున తిమిర మణగిన మాడ్కి
అను విను భ్రమలన్ని హతమగుటేడనో ||కంటి||

మాధుర్యమగుట ఖాండ్సేన్ దాయెచూడ
మధువంబువలె ఖాండదాయె
మాధుర్యమునుగ్రోలి మధువంబు చెడినక్రియ
మానాభి మానముల్ మఱవు లెచ్చోటనో ||కంటి||

25. రాగము - చక్రవాకం - మిశ్రజాతి లఘువు

విడబాయకున్నమాయ యెందుబోయెనో తెలియదాయె
వింత వింతలు చేయుచును బహు సంతను వనిభ్రానుకొని
చింతలోనివసించి యాడుచు నంతా నేనని పలుకుచుండి ||విడ||

చిన్ననాటి స్నేహము చాల గొప్పతనమె బహుచిక్కులలీలా
అన్న విన్న కన్న భ్రమలు సహ లోపల జేరుటాయె
ఎన్నవశముగాని యీ చల మోహము జూచిన వికసూయె ॥విడ॥

తనువు మోహముని తనయుడు సేయు కొమ్మ
తరచి చూచితె తాలాయె కొమ్మ
తనువు త్రిగుణములు తీరిపోవ సత్త్వమె యీ తత్త్వమాయె
తానె శాశ్వత బ్రహ్మమాయె చనకదే లేకపోయె ॥విడ॥

నీమ నిష్ఠలు కలిచేక పోవు
కామ మోక్షములు కానంగరావు
ఏమొ ఏమొ యనుచు నేను ఎన్ని విధముల వెంచి చూచిన
నామరూపాల్ లేని మూలము యెన్నడగిక వస్తువాయె ॥విడ॥

వేఱు లేదో యేమొ కాని
యెంచి చూచితె వివరమూని
మనసు లీనంబైనదాయె మంచిచెడ్డలు తొలగుటాయె
పట్టువిడుపులు లేకపోయె బయలె శాశ్వతబ్రహ్మమాయె ॥విడ॥

గురుని కరుణను దెలియుటాయె
గురుడు హుస్సేన్ స్వామియాయె
వరము – ఇహము మిగిలి నాయుని
పల్లె ఖాదరు తరచుటాయె
పూర్ణమే పరిపూర్ణమాయె ప్రజ్ఞానము లీవలాయె ॥విడ॥

26 రాగము – మాయామాళవగౌళ - చతురశ్రజాతి లఘువు.

అవనిలో బహుదినములు నివసించిన అయ్యా నిద్రించె
అంతట తానై యఖిలలోకముల నాతడావరించె ||అవ||
దండిగ గుంటూరు పురముమీద బహుదయగలిగియుండె
మండలాత్మ్రుడాపురికిని పడమర ఆ దజూచి పండె ||అవ||
ఖండము బాసియు కల్పములేక ఆకల్పంబున జేరె
కుండలీంద్రుడు గుణనిర్గుణములకు గురుడై తామీరె ||అవ||
బూటకమనె జంజాటము తీరియు తేటగు తానిలిచె
హాటక గర్భుని కూటములో వెలయు చలంబున గలిసె ||అవ||
అఖిలయోగ సంధానంబులలో నిద్యుడు తామించె
నిఖిలమహిమ లీయవని జనులకు నెన్నో చూపించె ||అవ||
కాలకాలములు కనియు మీరిన కారణ ధన్యుండు
లీలచూపె నీజగమునందున చాలా మాన్యుండు ||అవ||
భక్తిని నా ప్రభు పాదాబ్జములు పట్టిన భాగ్యము
ముక్తి చెడని యీ మానవులకు విదితమగు భోగ్యము ||అవ||
మహాత్ము లిద్దరొక్కచోటనె వాటిసిద్ధించిరి చేరి
మాయ కల్పములుదాటి చూపిరి మహిమలన్ని మీరి ||అవ||
ఏమి లోపములేక యిద్దరు వెలుగుచునున్నారు
స్వామీ మొహిదీన్ షా స్వామీ మస్తాన్ షాగారు ||అవ||
వారి రూపమే హుస్సేన్ గురుడై వారిని చూపించె
చేరి నాయునివల్లె ఖాదరు చెలిమిని సేవించె ||అవ||

27. రాగము - శ్రీరాగము - చతురశ్రజాతి ...

కంటి-ప్రణవము చెవుల వింటి-సద్గురు దయచే
గొంటి - అజ్ఞానము లంటవకుంటి
ఇంటిలోను వరిమింటి ద్వారమున
నంటియున్న ముక్కంటి ప్రకాశము

ఖండములో వెలియక డమైనట్టి వెలుగు
ఉండగ జూచితి కనులవిండ
మండల త్రయమున నిండగనున్న
కుండలిపై మార్తాండ తేజము

ఎందు జూచినగాని యిందు చిన్మయాకారము
ఇందున కూడి అన్నిటందు
ముందు వెనుక యెడము లేక
ద్వంద్వము సత్తును ... తేజము

వింతవింతలైనది కాంతాపురుషులై మా...
నంతుగనున్న లోకము ...
అంతట వెలిగెడు నవ ...
రంత రాత్మని చెంత ...

కాంచి-ద్వయమైన ...
ద్రుంచి-యానందము ...
అంచితముగ భువి ...
మంచిగ నను బోధించిన ...

పట్టివాంఛలు వీడగొట్టి యీ తనువులోన
పుట్టిన భ్రమలు కట్టి పెట్టి
గట్టిగ నను చేపట్టి... గురువరు
డిట్టిదనుచు తామిచ్చిన పదమిది ||కంటి||

స్వర్గాలనూ క్ష్మ కారణా... కాదిగనున్న
లీల కంటిని నాలో చాలా
చాలాయముగను ... గమున
కాలంబై తా కనుపడు తేజము ||కంటి||

అన్నది కన్నది యంతా సున్న అనే తీ పలుకు
మున్న దానికి మిగిలియున్న
మున్నకు మిగిలియున్న పదార్థము
కన్నవారె మా కార... కలని ||కంటి||

కోసి-నః దేహములను రోసి-మఱువనే పారను
దీసి - చెయదిగిన పనులు చేసి-
వాసిగ మక్కా-కివాసి హుస్సేన్ గురుని
చూచియు ఖాదరు సుఖము పొందుటకు కంటి

28. రామ-నామనామక్రియ - త్రిపుటి లఘువు

మానవప్రదము పేరున్న... ప తెన
మరియాద తెలియ తే దేనికు ?
హీనమైన యభిమానము జలిపోడి

జ్ఞానము నిలుపలేడెందుకు ? అ
జ్ఞానియై చెడిపోయేటందుకు మాన

పుట్టుట గిట్టుట తెలియలేనిది తాను
పుట్టి యిలను చెడిపోయేది
పట్టు విడుపులై న గుట్టుమాయను దెలియ
పట్టుబడదు ఎవని చేతను ఈ భవము తీరును పరజ్ఞాతను

భూత పంచకమైన జీవుకు తన
దాత యెవ్వరో తావు కానడు
వ్రాతగ అన్నిటికి మహిమైన కాలము
చేతయినట్లెల్ల తా పెంచును తుదకు
చెలిమి దీరితె అదియె తుంచును మాన

తన్ను తానెఱుగుటె మోక్షము బుధులు
తెలిసి పలికినదే ప్రత్యక్షము
మిన్నులైదును దాటి మితములేని వస్తువు
విన్న కన్న వారె ధీరులు దండి విదిత బోధకులైనవారలు

ఇంత రహస్యము తనలోనున్నది నరుం
డేమి తెలియక మఱచియున్నది
కాంతా పురుషులందు అంతటా దిశలందు
ఎంతవారైతేమి కానరూ గురుని
చెంత జేరితె కనక మానరు మాన

[illegible] లక్ష్మియు పై పూతగా పీటి
[illegible] వట్టి రోతగా
[illegible] సమ్మతమున దెలిపిన
[illegible] నవారె యోగ్యులు మాయ
[illegible] సినవారె ప్రాజ్ఞులు   మాన

[illegible] మతిస్థులైనందుకు పుర
[illegible] లేరెందుకు ?
[illegible] ంధవుసకు ముఖ్యులై
[illegible] మ లయ్యెదెందుకు ? మీరు
[illegible] యించి నందుకు   మాన

[illegible] దుకు ముక్తి
[illegible] దెందుకు ?
[illegible] యునదే దైవస్వరూపమని
[illegible] లకుచున్నది; దీని
[illegible] మోక్షమన్నది.   ॥మాన॥

[illegible] మాలలు చూడ
[illegible] కోటి పాటలు
[illegible] మీరినవారు
[illegible] దురు తుదకు
[illegible] మను.   ॥మాన॥

కులము నెన్నుట వట్టికూతలు దీని
గురుతు నిలువని జలముపై వ్రాతలు
ఇల జన్మములకు నేకులమేదో యెన్నితే
కులము గురుకులమై జగమున్నది మాయా
గుణము వీడుటె గురుని కన్నది. ॥మాన॥

అంతరాత్ముని చేరేటందుకు ఈ
సంతకూటము ప్రేమ మదెందుకు ?
శాంత మలర హుస్సేన్ చెంతజేరితె ఖాదర్
వింత వింతల ప్రేమ మెందుకు? మనకు
ఇంతేఫలము పుట్టినందుకు. ॥మాన॥

29. రాగము - శ్రీరాగము - తిశ్రజాతి లఘువు.

ఎంతో చిత్రంబాయెనమ్మా యీ మనసు మహిమ
మింతని యనరానిదెకోమ్మా
చింతింపగాను దీని పంతము లెన్నబోతె
రంతులమూలమెగాని శాంతముగలుగ నివ్వదు. ఎంతో.

మేలునకు కీడు తెచ్చుగాని కీడులో మంచి
మేలు - అంతలో హెచ్చువూని
బోలు తనువుబోను తాలు మాటలాడుచును
తోలుబొమ్మలు ఆడె కీలు దెలియనివ్వదు ॥ఎంతో॥

నాదినీదని పలుకుచుండు తానై నరూపు
ఆది - అంతము తెలియకుండు
వాదీప్రతివాదైన పట్టిమాయనువ్రాని
యేదీ తనమూలమని యెరుకలేకనే యుండు. ॥ఎంతో॥

అండజగమైన మనసు రూపుభావింప నూర్ధ్వ
కుండలితేజము దీనిదాపు
ఎండమావులరీతేయుండేమాయను మీరి
ఖండాఖండములైన కల్పమ్ము దెలియనివ్వదు. ॥ఎంతో॥

సగుణనిర్గుణమైన జాడ తెలిసెదమన్న
సమకూడ నివ్వదేమొ చూడ
ఆగమ నిగమములకు నాధార స్వరూపమై
ఆవరించుచున్న యచలము పొందనివ్వదు. ॥ఎంతో॥

శక్తిసహితమైయున్న మనము లోకము
లీలాగు సమకూడియుండు దీని జయము
యుక్తిచే తన్ను తాను వివరించి మీరుఘనుల
ముక్తియోగమైయున్న ముచ్చటలివేనట. ॥ఎంతో॥

కపటమ్ములేక దానిగన్నవారలకెల్ల
నవలోకమైనదాయెనన్న
నిపుణులయి మక్కా-వాసి నిజపాదములు నమ్మి
కపటమ్ములేక మాన్సేన్ కరుణ గల్గితె ఖాదర్. ఎంతో.

30. రాగము - శంకరాభరణము - మిశ్రజాతి లఘువు

వాసిగ మక్కానివాసిని నమ్మినవారె శాశ్వతులనవె
పాసి దుర్గుణములు కోసి భ్రమలు ఏకరాసిగ వెలుగు విలాసిని
చూచుచు
వాసనత్రయమును బాసియు వర్గముల నారించి గెలిచియు
భాసురంబై వెలుగు కేవల భావమునగల భర్గుడతడని. ॥వాసి॥

అండబాయక నాల్గుఖండములకు నెరుక ఉండురూపము
తెలియవే
ఎండమావులరీతి నెదురు తన్నెఱిగియు ఏకమందున గలియవే
చెండజేసియు నిట్టివాంఛలు కుండలిని పెకలించియావల
ఖండఖండములనెడి భ్రమలు గాకయుంటే కలుగు నచలము.

ఇట్టిరూపములకు నేమియంటకయున్న విదితభావము పొందక
గట్టిగ గురుడు చేపట్టిబోధించిన ఘనతత్త్వమునందవే
పట్టిదనుచు మట్టిదేహము వదలెడి సదుపాయమేదో
గట్టిగనుసాధన చతుష్టయ కార్యములచే కర్మతీరును. ॥వాసి॥

బూటకములుచేత పుట్టిగిట్టుటెకాని పుడమి జననము తీరదా
మాటమాటకు నభిమాన మిడితెకాని మగ్నతలో చేరదా
వాటముగ వ్యాపించుచున్న కూటమందున చేరినవై.
నాటకుడు గల్పించిన జంజాటము తీరితె జయమా. ॥వాసి॥

మంచివారలు ఏమరకయుండిన మర్మము గనుగొనవె
ఘొంచినిన్ను నీవు ఏకమైనమూల మెక్కడున్నదో గానవే

మ...చే మూడు గుణముల సాధించే గురుతు త్రుంచి వేసియు
తా..దేవరవారి పదములంచితాంబుగ మించుకొలొ అకై. ॥వాసి॥

...పంచకముల వెలితానై యుండి సంభూతమైనది చూడవె
...నే మాయజన్మములకు మీరి జ్యోతిని జతగూడ వే
...మునకు ముత్యములు సంభ్రమమున సమకూడిన క్రియ
...గను వ్యాపించు వరంజ్యోతి నీవైభవము మీరు. ॥వాసి॥

...పరిపూర్ణమై యున్న పతి మొహమ్మదు
దేవుడూ
...తాను ఎల్లాతో జతగూడి యతడేమహానుభావుడూ
...ములకు తాన సాక్షిగను వ్యాపించుచుండియు
...అచలుండాతడన్నిటందు. ॥వాసి॥

...తానైన మొహమ్మదు హరిహరాదులకు గురుడూ
...లోకములను నేలుచు మక్కాలో వెలుగుచున్న వరుడూ
...జగతి మొదలు ఉర్వియాకాశంబు లన్నియు
...నేలుచున్న స్వామియు చటనవతరించె. ॥వాసి॥

...మాయకారణ పురుషుడై కన్నుల గనిపించి
...తులలో నివాసమయి తామించి
...పాలించుచుండియు దస్తగీరు స్వామివారై
...నిజగురుండు లోకములకు. ॥వాసి॥

అకలంకుడగు హుస్సేనయ్యవారై యిట్టి యవనికి నడుదెంచె
సకలేశుడగు మక్కాస్వామి మహిమలన్ని సంధమముగ
బోధించె

నికరముగ విలాసతత్వము నీతిమార్గము ఖ్యాతిపదముగ
ప్రకటముగ బోధించెనాయునివల్లె ఖాదరు హృదయమునకు.

31. రాగము - ధీరశంకరాభరణము - మిశ్రజాతి లఘువు.

ఇరువదైదింటితో కూడి యింత విశ్రాంతముగ మనము
వృధివి జతగూడి యిరవైన హంసాఖ్యనాడి తునకు
విధులు బాసిన వేళ యిన్నిటి వీడి. ఇరు

మాయతనువు జతబోనిదండి మర్మమయి వ్యాపించె
మరియాదమాని హానిపొందెడు భ్రమలు
రానిపోని తెలియదు వానికానిపై వాని. ఇరు.

అన్నపానాదుల దండికలిగి అహం
కారగుణమ్ములమితముగనిండి
యున్నగర్వముచే నుండి తన్ను
నూహించ నేరదు ఉచితమయిదండి. ఇరు.

పుట్టిగిట్టుచు నుండెదాటిపిడదు
పుణ్యపాపములనే వృధివిని చేరి
కట్టుబడును మాయగోరి దీని
పట్టువిడదు యోగపద్ధతి మీరి. ఇరు.

అరిషడ్వర్గములయిన శ్రేణిపూని
యాడుచుండెడి భ్రమలు ఆనందమయుని
హరిహరాదుల గన్న దానినమ్మి
సరిగా తెలియదు గురుని సన్నిధికోని. ఇరు.

చచ్చువారల కనులజూచి తనువు
సత్యమనుచు గురుని సన్నిధిబాసి
వచ్చిపోయెడి కుండమూసి దీని
నెంతో బాగనమ్మి విడుచునురోసి. ఇరు.

వచ్చిచర్మముపైని పూతదీని
బ్రదుకు తెలియుదమన్న వసలేనిరోత
నచ్చికచేయుకేఘాత దీని
మరియాద వినబోతె మహిజలమ్ముపాత. ఇరు.

కలలో ముచ్చట దీనికీలుమాడ
కపటమోహాములైన కర్మలబోలు
ఇలను మోహాములింకచాలు హుస్సేన్
ఈశుడే ఖాదరును విదితముగనునేలు ఇరు.

32 రాగము - కేదార - తిశ్రజాతి లగువు.

మాయను గెలిచిన మహాత్ముల తెలివి
మనసుతో వెలియున్న మర్మము అలవి
కాయముమున సూక్ష్మకారణ మెఱిగియు

కాయము విడుముక్తి గనువారి తెలివి
కాయములో నాత్మనాయకు డలవి. మాయ.

తన్ను తాను తెలిసియు తానైన తెలివి
తనువులో వెలియున్న దైవము అలవి
మన్ను మిన్నై గాక మఱపు లేమియు లేక
మిన్నులైదింటికీ మీదయిన తెలివి
కన్నులలో వెలి కారణ మలవి. మాయ.

బూటకములు మాని తేటైన తెలివి
మూటిగెలిచి పొయ్యే మూలమ్ము అలవి
వాటముగను ఆటుకూటములకు మించి
బాటతప్పక బట్టబయలైన తెలివి
మాటదాగెడు దంసేమర్మము అలవి. మాయ.

సగుణ నిర్గుణ ప్రణవ సాక్షియౌ తెలివి
యుగయుగమ్ములకుపై విదితమ్ము అలవి
అగణితముగ సర్వమావరించుచు నున్న
నిగమాంత వేద్యులచే నిలిచిన తెలివి
పగలు రేయొకతీరౌ పరిపూర్ణ మలవి. మాయ!

గుట్టులన్ని మనకు గుఱుతయిన తెలివి
పట్టువిడువు లేని పరసౌఖ్యమలవి
పుట్టిగిట్టుచునున్న రట్టుమాయను మీరి

యెట్టుచూచినగాని యేకమౌ తెలివి
పుట్టిగిట్టుటలు లేని పూర్ణము నలవి. ॥మాయ॥

ఖండవాంఛలు కోరిక లేని తెలివి
మండలమ్ములు మించె మర్మమ్ము అలవి
అండపిండ బ్రహ్మాండాది మొదలుగ
నిండజూచుచున్న నిజమైన తెలివి
దండధరుని గెలిచే ధర్మమ్ము అలవి. ॥మాయ॥

ఆశ లేమియు లేక నచలమౌ తెలివి
కోశములను దాటె గోప్యము అలవి
వాసిగ మక్కానివాసి పదమునమ్మి
రాసి హుస్సేన్ గురు నివాసమయిన తెలివి
భాసితముగ ఖాదర్ బయలయ్యెదలవి. ॥మాయ॥

33. రాగము - కేదారి - తిశ్రజాతి లఘువు

లోకాలువచ్చి - లోకాలు పోచ్చి - అ
లోకమైపొయ్యె వివేక మక్కడనే. ॥లో॥

నిగమము లాగములయి అగమము లితిహాసములై
అగణితమయి పొయ్యె ఆది అక్కడనే
గణములు ఎనిమిది ఘనపంచములు పల్కి
అనుసూత్రమునచేరే అర్థమక్కడనే. ॥లో॥

యతి ప్రాస మొదలుగ నెన్నో లక్షణములు
మతిలో చనిపోయెడి మర్మమక్కడనే
మంత్రమీమాంసాది మహిత శాస్త్రములన్ని
తంత్రమైపోయెడి తత్వమక్కడనే. ॥లో॥

సగుణశాస్త్రములాది సంధ్యలాచారములు
అగుణమైపోయెడి అవధియక్కడనే
ఎన్నగ బహురూపెయున్న శబ్దములన్ని
సున్నలో జేరెడి సూక్ష్మమక్కడనే. ॥లో॥

బూటకములు ఎన్నోనోట బలుకుచునున్న
మాటలీనంబయ్యేచోటు అక్కడనే
జాతముల నెన్నుచు నీతులు పలికేటి
నాతిపురుషులు చేరునాద మక్కడనే. ॥లో॥

నీవు నేనను నభిమాన నిపుణత గలిగి
తావులు మఱచెడి ధర్మమక్కడనే
ముందరగతి తెలిసి పొందనేర్చిన ఘనుల
బంధమ్ములూడేటి భావమక్కడనే. ॥లో॥

వింతగ గనుపించి యెంతో చిత్రముచూపె
చింతలుపొయ్యే అంతమక్కడనే.
వాదిప్రతివాదులై నాది నీదని బలికే
ఆదివిడిచిపొయ్యే అంతమక్కడనే. ॥లో॥

కాలము నాడి స్థూలభ్రమలనెడి
జాలము మఱచెడిజాడ అక్కడనే.
కొమ్మపురుషులనె ఇమ్మహికిని మించి
క్రమ్మిక యున్నట్టిసొమ్ము అక్కడనే ॥లో॥

కోరిసద్గురు శరణచేరి సుఖించెడి
వారికి సిద్ధించు భాగ్యమక్కడనే
వాదభేదములేని బోధపడసిన వారు
మోదమలరగ పొందే మోక్షమక్కడనే. ॥లో॥

సంచితములు బాపి మించినహంస్సైన విభుడు
అంచితముగ చెట్టునచల మక్కడనే
పట్టుగ నాయునివల్లె బాదరుచూడ
దిట్టమై చెడనట్టి దివ్యమక్కడనే. ॥లో॥

34 రాగము - మధ్యమావతి - చతురశ్రజాతి లఘువు.

వూను రుచిబుట్ట కుంటెమాను పిలచెదికాదీ
మేను చెప్పితి నిజముగాను
తాను నేననకున్న స్వానుభవము లెస్స
నేను చెప్పితిదయతోను నీబాగు కొరకు. వూను

సాధులు పొందినట్టిబోధ నమ్మిండుచూడు
వాదుల పొందు పీకుగాధ

మొదమలరనాల్గు సాధనమ్ములచేరి
వేద వేద్యమైయున్న వేదాంత రహస్యమిది. పూను.

(శ్రీ)కారమైన గురునిసిద్ధి నమ్మియుచూడు
స్థిరముగ నిలచును నీబుద్ధి
చేకొనివారి యాజ్ఞ సేవ జేసితివన్న
రాకపోకలుమాని యేకాంతమయ్యేదపూ. పూను.

ఆది మధ్యాంతముగానిది అంతటతానై
నూదిమోప సందు లేనిది
నాది నీదనె మాయవాది ప్రతివాదై గాక
ఆదీకనాద్యై యున్న. అగమ్యామాయ గనుక. పూను.

పట్టిచూపేటి రూపుగాదు ఎ మొయనుకోకు
గట్టిగనమ్మదీని పాదు
పుట్టిగిట్టుచునున్నరట్టు భ్రమలుమాని
యిట్టిమరుగు దెలియనె కాంతముగావలెను. పూను.

గొప్పకొద్దియనుటమాని నమ్మినఘనులకు
చెప్పిచూపనార్యులెగాని
తిప్పలుబాపియు (శ్రీ)యః పతిగానుగురుడు
అప్పారమ్మని పిలచి అంతలో చూపినది. పూను.

ముందు పెద్దలుగన్నమరుగు మహాపద్ధతియనుచు
పొందునీకెమిలేదు తరుగు

ముందు వెనుకంతటమక్కావాసి రూపము
యందుజూచినగాని సందులేనిది గనుక.   పూను.

మక్కానివాసివిభుడేగురుడు మనసుచెనమ్ము
మెక్కువైనట్టి పరాత్పరుడు
చక్కగపలుసేన్నుడు సందేహములు బాపి
నిక్కముగ ఖాదరుకు నిజమని చూపినది.   పూను.

65. రాగము - మాయమాళగౌళ - చతురశ్రజాతి లఘువు.

పెద్దలు చెప్పినబుద్ధి నమ్మితే
పెరుగువరెన్నముచద్దీ
పెద్దలయాజ్ఞను ప్రేమచెమదిలో
పెద్దలె గురుదైవంబని చూచితే   పెద్ద

ఆర్యులు చెప్పినబోధ పెరుగున
నంటినమీగడ మేధ
కార్యసిద్ధులకు కర్మరహితమిది
ఆర్యోదయచె ఆనందంబిది.   పెద్ద.

నిత్యులు చెప్పిన చాయ చద్దిని
నిమ్మరసపు టూరగాయ
సత్యవాక్యమని సరసులు నమ్మిరి
నిత్యులుచెప్పిన నీతిమార్గము.   ॥పెద్దలు॥

బుధజనవాక్యమెనీతి నమ్మిన
పుణ్యులకతి ప్రఖ్యాతి

సదమలమంత్రార్థము వినువారలు
ముదమున గనిరి మోక్షప్రదంబని. ॥పెద్దలు॥

ధీరులు చెప్పినమాట నమ్మిన
దేవలోకమునకు బాట
వేరుగాకవారిచ్చిన ధర్మము
చేరికవును నిశ్చలమని నమ్మితె. ॥పెద్దలు॥

వారుచెప్పు మర్యాద నమ్మితె
వసకూడును ఘనబోధ
ఘోరమైన యహంకారంబనియెడి
పోరుదీరి మహాపుణ్యుండౌను. ॥పెద్దలు॥

ధన్యులు చెప్పిన వాక్యము నమ్మితె
దరిముట్టును పరసౌఖ్యం
అన్యుల సరసమునంట నివ్వనది
ధన్యులు చూపినదైవ మార్గము. ॥పెద్దలు॥

మహనీయులగని మ్రొక్కుచుండదు
మనసున వేరెచిక్కు
మాన్యులగనుగొన మనసునిలకడౌ
మాయ గెలుచుట మరియాదౌనది. ॥పెద్దలు॥

సకల మార్గములు తేట హుసేన్
స్వాములు చూపిన బాట

సకలైశ్వర్యము సమకూర్చునయిది
అకలంకంబనియుందితె ఖాదర్. ॥పెద్దలు॥

36. రాగము-నాదనామక్రియ - చతురశ్రజాతి లఘువు

తన్ను తా నెఱుంగు టెవ్వరో యీ దేహమందు
తన్ను మరచి తిరుగు టెవ్వరో
ధన్యులైనవారి గురులు తెలుపగానె తేటపడిరి
భిన్నమైన పామరులకు నెన్న వశముకాదుగనుక. ॥తన్ను॥

మాయతీతులైన దెవ్వరో యీ దేహమందు
మాయసహితులైన దెవ్వరో
కాయములుమూడు నొక్కమాయ రూపమాయ గనుక
బాయ సేర్చినట్టి ఘనులు భావమందు తేటపడును. ॥తన్ను॥

అయిదుపూనియున్న దెవ్వరో యీ మాయలోను
అన్నిమానుకొన్న దెవ్వరో
అయిదు నైదులైన యిరువదియైదు మర్మములను గనియు
మైదు లేమిలేకనున్న మహాత్ములకును తేటపడును. ॥తన్ను॥

కన్యపురుషులైన దెవ్వరో యీ జన్మమనెడి
వన్నెమీరియున్న దెవ్వరో
అన్న విన్న కన్న భ్రమలు సున్నలోను చేర్చి నవ్వ
సన్నమైన విభునిచేరి యున్న వారికలవియగును. ॥తన్ను॥

ఆరుగలసియున్న దెవ్వరో యీ యారుగాక
వేరుగా నేయున్న దెవ్వరో

వారువీరులనెడి భ్రమలు వేరుజేసి యోగమందు.
ధీరులైన వేత్తలకును దివ్యముగను తేటపడును. ||తన్ను||

కాలరూపు సహితులెవ్వరో మ జ్జగమునందు
కర్మమున కతీతులెవ్వరో
స్థూలసూక్ష్మ కారణముల మూలమైన దేవమునగు
లీలలోనె దెలసి తన్ను నిల్పువారికలవి యగును. ||తన్ను||

మోసమేమిలేని దెవ్వరో మక్కానుజేరి
ముక్తి దెల్పుచున్న దెవ్వరో
వాసిగనాయుని పల్లె నివాసి యగుబారాయిమాం
భాసురాత్ములైన హుసేన్ బాగుపరచె ఖాదరాత్ముడు తన్ను

37. రాగము – శంకరాభరణం - చతురశ్రజాతి లఘువు.

ఇదిగదా యోగంబువివరించు ధన్యులకు
వదిలాత్ములైనట్టి భక్తజనులార ||ఇది||

శక్తిసహితంబనె సంసారమునుండి
రక్తిగలిగియు గురురాయుజేరి
భక్తి క్రియజ్ఞాన భావజ్ఞరూపమై
ముక్తిసుందరినంటి ముచ్చటాడగను ||ఇది||

అయిదు భూతములందు నావరించెడివాని
మైదులన్నియు దెలసి మరియాదతోడన్
అయిదైదులకుపైన నచలాత్మగనుగొనియు
అయిదును గానట్టి యార్యులకు నెల్లన్ ||ఇది||

ఆరింటితో పొందునంటి నటియింపుచును
ఆరింటిలో వెలి యామగాగు దెలసి.
ఆరుతామైగాని యేకైక మూర్తిగని
వేరుగాకయున్న యేకాత్ములకు ॥ఇది॥

రాకమును పెవ్వరో రాపటకు పనియె మొ
పోకమును పెరాక పోకలను దెలసి
లోకత్రియంబనెడి జోకలన్నియుదీరి
యేకాత్మలైనట్టి వేదాంతులకునెల్ల ॥ఇది॥

జగములను నిర్మించి జగతి రూపముదాల్చి
జగములకు వెలిలోను చాలవ్యాపించి
జగములకుదూరమై జగతిరూపముగాక
నిగమాంతుచేరిన నిర్వాణులకును ॥ఇది॥

భాసితంబుగ మక్కావాసి పరిపూర్ణులై
వాసిగల వైభవము వర్ణించు ఘనులన్
మోసమెన్నడులేని ముక్తిదెలిపెడు హుసేన్
దాసులకు చెడనట్టి దైవమెకాదా ॥ఇది॥

ఎందు జూచినగాని యేమి లోపము లేక
ముందు వెనుకనరాక మోక్షమైనట్టి
పొందు దెలిసిన రాకపోకలకు దూరమై
యుండునని ఖాదరు మొందూహా పలికెన్ ॥ఇది॥

38. రాగము - మధ్యమావతి - చతురశ్రజాతి లఘువు

ఊరు నాయునిపల్లెసుమ్మీ కొమ్మాలపాటిలో
నునికి జేసితి గురునినమ్మి
పేరునమించి యల్లగారుపెట్టిన ఫలము
తీరునధాత్రిని నొంతవారలకైనగాని. ఊరు.

ఎవరికి తెలియరాదోయమ్మా దైవమ్ముతాను
ఎట్లావ్రాసెనోగాని మహిమా
యవనిజీవులకెల్ల నాధారమైనవాడు
అంతరంగుడై సూత్రమాడింపుచుండుగనుక. ఊరు.

పుట్టిపెరిగినమంచిపేట దానికిమారు
పుడమిలో రుణముతీరెబాట
పుట్టిపెరిగిన స్థలముగిట్టిపోయ్యేటివరకు
గట్టిగనుండునని పట్టి చెప్పంగరాదు. ఊరు.

తాతతండ్రుల నాటిపురము విడువగవలసె
వ్రాతతప్పింప నెవరితరము
చేతగాక నెకముల జాడులై నట్టివారు
ధాత వ్రాసినవ్రాలు తప్పదని పలికిరి. ఊరు.

తృణము మహామేరువుగజేయు మహామేరువును
తృణముగ నంతలోనె జేయు
అణురేణువులు తానై యతిరహస్య మహిమనిలిపి
క్షణములో పుట్టించును క్షణములో గిట్టించును ।ఊరు।

ఎండమావులరీతిగనున్న లోకమ్మలెల్ల
ఖండవాంఛలన్నియు నున్న
చండజేసియు నిట్టి జగతి మోహములన్ని
అండబాయక బుధులయాజ్ఞ నమ్మితే నిజము ॥ఊరు॥

చాలావిధములుగనున్నది యీమాయ యెన్నో
లీలలు జూపుచున్నది
కాలమె బ్రహ్మమ్మని కారణస్వామి హుసేన్
మూలము దెలిసి యతని యేలలు బాడకలయు ॥ఊరు॥

దండైన మనోహరము మాలావిస్వామి
దయచే నున్నట్టి పురము
నుండి ఖాదరు హృదయవాసమై వెలుగుచును
నిండిబారాయిమామై నిలుకడ జూపెనమ్మా ॥ఊరు॥

39. రాగము - నాదక్రియ- త్రిశజాతి లఘువు

అయ్యా నావని మీరింది యీ
యహంకారుని పని తీరింది
అయ్యాయిటువంటి భయమ్ము తీరి మా
య య్యామాయతోకయమ్ము జేసితె. ॥అయ్యా॥

పోరితె యీ మాయ తొలగింది నా
దారికొకవట్టు కలిగింది
చేరి మీ పాదములుసేవించిమదిలోను
దారిదప్పకను మీదరిజేరినప్పుడె. అయ్యా॥

నన్ను పొరినమాయ యణఁసింది నా పట్టు
దీని తో గెలచిందీ
తన్ను తా దెలసేటి తత్వము మీదాయె
మిన్నులుదాటి ప్రసన్నునిజేరితె. ॥అయ్యా॥

అయిదింటితో పొందుదెలసింది యిరువ
దైదింటిని గోటమీటింది
మైదుగయిరువది అయిదు విధములైన
తైదులుదాటి మీకడ చేరెనవ్వాడె. ॥అయ్యా॥

ఎంచి గుణములు విదళించింది యీ
సంచితములన్ని ద్రుంచింది.
గాంచినిన్ను నన్నుమంచి యోగముచేత
రించగనెంచి మీ పంచనుజేరితె. ॥అయ్యా॥

ఆరింటితో పొందుదాటింది పది
యారింటినిబట్టి విడచింది
వారువీరనెంచి వేరుగల్గినమాయ
వేరుగభావించి ధీరుని నమ్మితె. ॥అయ్యా॥

ఆశలన్నియు విసబాసింది మాకా
వాసిపదము నమ్మి చూచింది
రాసిగ హుసేన్ విలాగసిగతనముద్ర
వేసి ఖాదరునుల్లాసిగజేసి ॥అయ్యా॥

40. రాగము-ధీరాశంకరాభరణం మిశ్రజాతి లఘువు

ఎన్నవశముగాని రమ్యంబై యీ బ్రహ్మమెవ్వడు
ఎచటనూ చిన వెలుగ గమ్యంబై
అన్న విన్న కన్న భ్రమలు సున్నగచూచేటి యార్యులు
కన్నదై కొడుకున్నదై ప్రసన్నముగ తానున్నదదియా. ॥ఎన్న॥

లోకాలోకము గాక యున్నదై యీ బ్రహ్మమన్ని
లోకములకు నేకమైనాదై
రాకపోకలజోకలని యెడిపాక మెరుగని ప్రాజ్ఞులందేదు
లోకమందున చేరి వెలుగుచు నాకనరకముగాక యున్నది.

పట్టువిడుపులు లేక యున్నదై యీ బ్రహ్మమెవ్వడు
మట్టుమీరియు వెలుగుచున్నదై
పుట్టిగిట్టుచున్న మాయక కట్టులోపలపట్టు పడక
యెట్టుచూచితె అట్టుతానై చట్టువలె తాకదలకున్నది. ॥ఎన్న॥

కొమ్మపురుషులుగాక యున్నదై వెలుపలలోపల
కొదువలేకను వెలుగుచున్నదై
యిమ్మహిస్థలమందుగురుడు ఇట్టిదనిబోధించగాగని
నమ్మినేర్చిన ధన్యులకును సొమ్మువలె తాక్రమ్ముకొన్నది ॥ఎన్న॥

ఖండాఖండముగాక యున్నదై యీ బ్రహ్మము
బ్రహ్మాండమెల్ల కమ్ముకున్నదై
మండలత్రయమైన మాయఖండములు తనకుక్షిలోపల
నిండుగాను చేర్చుకొని నిత్యమై వ్యాపించుచున్నది. ॥ఎన్న॥

కాలాకాలముగాక యున్నదై యీ సాంఖ్యతారక
లీలలకు తా మిగిలియున్నదై
స్థూలసూక్ష్మకారణంబనె జాలములకు మూలమైన
లీలలో వెలివ్యాపకంబై నిత్యమై నిరామయంబై. ॥ఎన్న॥

వాదభేదము లేక యున్నదై యీ బ్రహ్మమెప్పుడు
నొక్కటిగ వ్యాపించుచున్నదై
గాధలేముయు లేక యిట్టిబాధలకు తావట్టుబడక
మోదమలర హుసేన్ గురుడు బోధపరచిన శాశ్వతంబు ఎన్న.

మంచివారే మారకున్నదై యీ ధరనుదండి
మహాత్ములుగని చేరుకున్నదై
అంచితంబు గగురు స్వాములు అందజేసియు భక్తగణ్యుల
మంచిగ నిదియును బోధించె ఖాదరు హృదయమునకు. ॥ఎన్న॥

41. రాగము – మాయామాళగౌళ - త్రిశ్రజాతిలఘువు

ప్రజ్ఞానం బ్రహ్మమని పలుకు ఋగ్వేదములో
ప్రబలు సాక్షాత్కారము
సుజ్ఞానులైనట్టి సుగుణాత్ములకులెల్ల
సుఖమైన యాధారము. ॥ప్రజ్ఞా॥

అహంబ్రహ్మాస్మియని యానందముగ బల్కె
నవని యజుర్వేదము
అదియువిని కన్నట్టి యజ్ఞానరహితులు
అందరికి సుఖమోదము. ॥ప్రజ్ఞా॥

సామవేదమునందు తత్త్వమసి యనిపల్కె
ధన్యుల సుఖవాక్యము
సామాన్యముగాని యుపదేశ క్రమమెల్ల
సంభ్రమముగ నిది సౌఖ్యము. ||ప్రజ్ఞా||

సంపూర్ణ వాక్యము చాటించి పలికెను
సత్యమథర్వణ వేదము
అయమాత్మ బ్రహ్మమని అఖిలవేత్తలుగాని
చూడుచుండెను భేదము. ||ప్రజ్ఞా||

చతుర్వేదములందు చతుర్వాక్యములు నిల
చాటించి పలికినవి
వేదంబులును నాల్గైచల చూచినగాని
మొక్క వేమియు గానివి. ||ప్రజ్ఞా||

ఒక్క వేదముగాదు వర్ణించవలెనంటె
పెక్కు వేదములుగావు
ఒక్కముగ భావింప నిర్వాణముగ నాల్గె
యింతెకంటెను లేవు. ||ప్రజ్ఞా||

ప్రతిబింబనగ ప్రకాశమగు తేజంబు
ప్రపంచాతీతం
అసిపదంబులలో నైక్యమగు మానసము
అమనస్కములో సహితము. ||ప్రజ్ఞా||

ఆపైన నీలమున నాదములో బిందొకటి
యానందమై యున్నది
నీలమున నాపైన నిర్వాణముగ
నిలచియొక్క నాదంబున్నది. ||ప్రజ్ఞ||

సత్కాంతియైన కళ సమముగ అచ్చోట
సర్వమున వ్యాపించెను
సత్తమాత్రముగాను సర్వజ్ఞులూహించి
సర్వంబునకు మించెను. ||ప్రజ్ఞ||

ఇవిమూడువర్ణాలు ఇన్ని బాహ్యత్రిపుటి
వేదాంతులైనవారు
అన్ని మెరుపులో తెలుపు నెరిగి తెలుపులో నలుపు
ఇటువలెను చూపినారు. ||ప్రజ్ఞ||

ఇందులో తామ్రవర్ణంబొకటి భావించి
విశ్రాంతముగ గన్నది
ఇది బాహ్య త్రిపుటియని విదితబోధకులు నెల్ల
వినుపించతరమైనది |ప్రజ్ఞ|

సునీల దీపతి స్ఫటికమనియెడి మూడు
శోధించి కన్నవారు
వాలాయముగ మంత్ర త్రిపుటి యిదియని
బుధులు ఆనతి యిచ్చినారు |ప్రజ్ఞ|

తనువులు ఎనిమిది తత్త్వనిధులందురు
ధన్యులైనట్టి వారు
తరచి జీవేశ్వరుల తనువు విభాగించి
ధాత్రిలో బల్కినారు ॥ప్రజ్ఞా॥

స్థూలంబు మొదలు మహాకారణంబువరకు
సమకూడె చతురంగము
మూలమై జీవుండు మొనసి పెనుగుచునుండు
మోహించి వాసాంగము ॥ప్రజ్ఞా॥

ఆనందచిన్మయ చిద్రూప శుద్ధతనువంటి
యీశ్వర రూపము
అధికారియై తాననె సామర్థ్యముల
నాపేటి నిర్లేపము ॥ప్రజ్ఞా॥

జీవాంతరాత్మలు జీవస్వరూపమై
జీవముగ నిలచినవి
జీవాత్మ మొదలు నిర్మలాత్మవరకు
స్థిరముగ నాల్గున్నవి ॥ప్రజ్ఞా॥

సాక్షికూటంబనెడి స్థానంబుగను గొనియు
సమరంబైనవారు
సాక్షాత్కారముగ జీవేశుల రెండింటి
[illegible] మందినారు

చేతనా చేతనములు రెండువిధములై
జీవేశ్వరుల వాసము
జ్యోతి స్వరూపమైనాతి పురుషులలో
ప్రఖ్యాతమగు కైలాసము ॥ప్రజ్ఞా॥

సాధులును రక్షించె స్వామి హరుసేన్విభుకు
సర్వాత్ముడై మించెను
మొదమలరగనిట్టి బోధ ఖాదరు కొసగి
బాధలను తొలగించెను. ॥ప్రజ్ఞా॥

42 రాగము - నాదనామక్రియ - త్రిశజాతి లఘువు.

ఎంతని యందునమ్మా గురుకరుణ
అంతట తానె కొమ్మా గురుకరుణ ॥ఎంత॥

భక్తి క్రియజ్ఞాన భావజ్ఞ రూపమై
యుక్తిచేతనుగనె శక్తి దెలిపినదే గురుకరుణ ॥ఎంత॥

నాదభేదములనె గాథలన్నియుదీరి
మోదమలర హంసపాదు జేర్చినదే గురుకరుణ ॥ఎంత॥

కందోవరేకుల పొందికగని మీరి
బిందు పీఠమునందు పొందచేసినదే గురుకరుణ ॥ఎంత॥

వన్నెమీరగ నైదువన్నెలకునుమీరి
వన్నుగ వ్యాపించె పదము దెలిపినదె గురుకరుణ ॥ఎంత॥

భూతమ్ములైదు సంభూతమైనచోట
ఖ్యాతిగ వ్యాపించె జ్యోతి చూపినదెం గురుకరుణ ॥ఎంత

బాటలారును నొక్క కూటమున చేరెడి
చోట వెలుగుచున్న తేటదెలిపినదెం గురుకరుణ ॥ఎంత॥

వెలుపల లోపలనేమి లోపము లేక
ఆపోజ్యోతిని చేరి వ్యాపించున్నదెం గురుకరుణ ॥ఎంత॥

దండి హాసేన్గురుడై వమ్మనుచునమ్మి
నిండజూచితె మంచినిజమయ్యున్నదెం గురుకరుణ ॥ఎంత

ఖామరో నాయునివల్లె ఖాదరులోను
ధీరుడై వ్యాపించె దీప్తమైనదెం గురుగరుణ ॥ఎంత॥

43. రాగము - ధీరశంకరాభరణం - తి(శజాతి లఘువు

అదిగో మనకు గొప్ప ఫలమందెనమ్మా హాసే
నయ్యాగారి కరుణలెస్స అబ్బెనమ్మా
యిదిగో చెప్పెదను జగధీశుడైన దస్తగీరు
వదిలముగ హాసేన్విభుడై పరమపదము దెలుపుటకు ॥అ॥

గురునిదయచె ముక్తి సమకూడెనమ్మ జగ
ద్గురుని మహిమచేత గుణము లీడెనమ్మ
గురుహరి హరుడై గురుడే యజుడై
గురుడె పరాత్పర గురిగలవారికి ॥అది

కపట సహితులైన జనులు కానరమ్మ మంచి
నిపుణులైనవారు కనియు మానరమ్మ
విపరీతంబయ్యున్న మన వింతలన్నిదీరి ఘనులు
నెవముబూనుకొని గురుని నేర్పుచె గన్నట్టి వస్తువు ||అది||

యింత గొప్ప పదవి లోకులెరుగరమ్మ గురుని
చెంతచేరితె నీ మరుగెరుగునమ్మ
యంతొ నమ్మకమున బుధులు ఏకమైన మనసుచేత
అంతరాత్మయనుచు గురుని యభిముఖంబులోను గనిరి

కారణ గురుదయ లేకుంటె గలుగదమ్మ నిర్వి
కారమందు మనసునిల్వగలుగునమ్మ
సారెకు సద్గురుని కరుణా సాగరంబులోను జేరి
ధీరులైన మృతము గ్రోలి సుధీజనంబు లెల్లగన్న ||అది||

మంగళ ప్రదమైన యోగమర్మమమ్మ చ
లంగుచున్న గురుని కరుణ ధర్మమమ్మ
రంగుమీరగను నంతరంగమందు గురుడు సర్వ
సంగతీతమనుచుదండి సంజ్ఞచే దెలిపిన పదవి ||అది||

భాసురమయ్యున్న యోగభావమమ్మ
భావమ్ములో భావమైన భావమమ్మ
రాసిగ వెలుగుచు మక్కావాసి రూపంబైన హుసేన్
భాసితంబగు ఖాదరాత్మ బ్రహ్మమై వెలిగెడి విభుడు.

44. రాగము - మాయమాళగౌళ - చతురశ్రజాతి-లఘువు.

పన్నగ నిర్గుణ పదమును జేరిన
భావజ్ఞులకే సంధానం
తన్ను నెరుంగక తత్త్వము బలికెడి
తక్కువవారల దభిమానం ||పన్నగ||

ఓంకారంబను యుచిత పదంబున
వైభవ మెరుగుట సంధానం
భీంకారంబను బిరుదు వహించెడి
భిన్నుల జేరెడి దభిమానం ||పన్నగ||

కాలాకాలములుకాని బ్రహ్మమై
కలిసియుండుట సంధానం
స్థూలంబను యీ జాలము మరువక
మూలంబెరుగని దభిమానం ||పన్నగ||

లీలలో వెలి నిర్మలాత్ముని
నిశ్చయించుట సంధానం
స్థూలసూక్ష్మ కారణమున కాది
మూలంబెరుగని దభిమానం ||పన్నగ||

రానిపోని గురిదెలు పనావల
దాని గన్నదె సంధానం
మేని గుణంబులుపోని సాధనల
పూనియున్నదె యభిమానం ||పన్నగ||

వేదాంతంబను నిరుక్త పదంబును
వివరింపనదె సంధానం
వాదభేదములు మానక యెప్పుడు
వసుధ చరించుట యభిమానం ।వన్నె।

యెన్నడు చెడకను నున్న బయలు
చేరున్న వారిదె సంధానం
విన్న కన్న భ్రమలెప్పుడు విడువక
యున్న వారిదె యభిమానం ।వన్నె।

ప్రబలాత్మ్యండై ప్రబలు హుసేన్ గురు
పలుకుననున్నదె సంధానం
బయలైనా యునిపల్లె ఖాదరు
బాసెను క్షణమున నభిమానం ।వన్నె।

45. రాగం - మాయమాళగౌళ-త్రిశ్రజాతి లఘువు

మఠమునకు పోదాము రారే దండి
మనసుతో పయనంబుగారే
వట వృక్షములవంటి ఘటములోపల మనకు
హఠయోగమును దెల్పె ఆనందమున్నాదు ।మఠ

యతులు సమర్థులున్నారు. అచ్చోట
యోగులందరు తీరుబారు
మతిదప్పకను ఘనుల మరియాదగలిగుంటె
గతిదెల్పుచున్నారు కనినమ్ము వారలకు ।మఠ।

సతులైన పతులైనగాని మంచి
సమరసబుద్ధిచే బూని
అతిమోహమున బ్రహ్మానుభవ మెరిగితే
సుతులు భాగ్యముగలిగి సుఖము సిద్ధించునట ।మత।

వేరుగా కనునడువరన్న మంచి
యోగములు గనుపించునన్న
ఆరింటిపైనున్న అనుభవ మెరిగితే
ధీరుడై వెలుగొందు దివ్య యోగున్నాడు. ।మత।

యిష్టముగ నడువవలెనన్నా మంచి
కష్టములు విడిపోవునన్న
అష్ట తనువులు మరచు ననుభవంబెరిగించి
నిష్టచె బోధించు శ్రేష్టులున్నారటా ।మత।

అంచితంబైయున్నదన్నా ప్రణవ
పంచాక్షరి పదవి గన్నా
పంచానన కులమున ప్రబలుచు నొక ఘనుడు
మంచిగా భక్తులకు మరుగుదెలుపుచునుండు ।మత।

కొమ్మ పురుషులు కోరిజూడ చిమ
కుత్తిరి మఠమున జేరిచూడ
యిమ్మహిలో వెలసి వీరబ్రహ్మేంద్రులై
నమ్మువారలకు నున్నట్లు బోధించు ।మత।

దండి యుక్తిని మనసుబూని యీ మాయ
దైత్య స్వభావంబు మాని
నిండి వెలుగుచునుండి నిజహంసేన్నురు కరుణ
పండి భాదరు ఇటుల బలుకుచున్నాడు. ।మరి।

46. రాగము - నాదనామక్రియ - మిశ్రజాతి లఘువు.

హాటకగర్భుని కూటములో వెలి
నాటకధారుని నమ్మవెలలనా జన్మపావనమా. ।హాట।
సన్నజాజుల సదనంబునను
పున్నతపురుషుని వదలకెమగువ జన్మపావనమా. ।హాట।
మంగళప్రదుడగు రంగనిజేరితె
సంగము మరియుప్పొంగునెచెలియా జన్మపావనమా. ।హాట।
కన్నులపండుగగని ప్రాణేశుని
పన్నుగ కౌగిటపండవె బాల జన్మపావనమా. ।హాట।
వరివరి విధముల ప్రాణనాధునితో
సరిదప్పక క్రియసలుపవె చెలియా జన్మపావనమా ।హాట।
మందయాన యీ కందర్పునితో
పొందిన సౌఖ్యమెందునగాన జన్మపావనమా ।హాట।
వాసిగ మకాన్కనివాసి పదంబులు
బాసితె నినుచేపట్టడే బాల జన్మపావనమా ।హాట।
ధరను హంసేన్నుకుదయచె భాదరు
వరమరహాస్యముబలికెనె కోమ్మా జన్మపావనమా ।హాట

47. రాగము - అరభి - మిశ్రజాతి లఘువు

గురునికి దయగల్గి గురియుంచమ నేను
నరునిలో వెలియున్న నటననగను మనేనూ. ॥గురు॥

వటవృక్షమువంటి ఘటములో మహిమ
హఠయోగమున నీవవలోకించ నేనూ. ॥గురు॥

స్థూల మిరువదైదు మూలము దెలసి
లీలలో వెలియున్న నిజముగాంచ నేను. ॥గురు॥

దీక్ష చెమనసాక్ష తీరుగనిలిపి
సూక్ష్మమై వెలిగేటి సుఖముగాంచ నేను. ॥గురు॥

కలిగిన మాయాంతః కరుణచేపూనీ
కారణమైనట్టి కళల గాంచ నేను. గురు.

సొగసైన జాగ్రత స్వప్న సుషుప్తి
అగుపడి అంటావు నవలోకించ నేను. గురు.

ధీరమయ్యున్న మహాకారణమందు
భారములంటవు బయలుగాంచ నేను. గురు.

పది యారింటితో కూడిపని బూనుకొని
పనులు జేసెడివాని పరిశోధించ నేను. గురు.

పది రెండింటితో కూడి పనిబూనుకొని
పదిలమైన స్వానుభవము గాంచ నేను ॥గురు॥

అకలంకద స్తగీర్ హజరత్ హుసైనై.
సకల భావము భాదర్ సాధించు మనేను ॥గురు॥

48. రాగం-నాదనామక్రియ - చతురశ్రజాతి లఘువు

తనువు పోషణకు ధరలో దీరును
తత్త్వమెరుగుటకు తీరదు
వినుమని సద్గురు వివరము తెలిపిన
విదితమునకు మది కోరదు ॥తనువు॥

కూటికొరకు పాటించుట తీరును
మూటి గెల్చుటకు తీరదు
యేటికి యని ఇలధాటి గుణంబుల
మీటెని జమునకు తీరదు ॥తనువు॥

ఉదరపోషణకు నుర్విని తీరును
నుచిత మొందుటకు తీరదు
నిదురబోవుటకు నెంతో తీరును
నిత్య మెరుగుటకు తీరదు ॥తనువు॥

బూటకమనె ఇలఆటకు తీరును
మాటనిల్పుటకు తీరదు
చాటకోటి జంజాటకు తీరును
తేటపరచుటకు తీరదు. తనువు.

కాంతలపై భ్రమకలుగుట తీరును
గర్వమణచుటకు తీరదు
యెంతో చిత్రితమునకు తీరును.
అంత మెరుగుటకు తీరదు. తనువు.

రాగద్వేషమనె రాజికి తీరును
యోగమందుటకు తీరదు
సాగరమను సంసారమునకు తీరును
సకల గుణములీడుటకు తీరదు తనువు।

కానుకవాంఛలు కలుగుట తీరును
కపటమీడుటకు తీరదు
దాసులగని దూషించుట తీరును
ధాత్రి మొక్కుటకు తీరదు. తనువు।

ధనము గూర్చి యిలదాచగ తీరును
ధర్మమిడుటకు తీరదు
తనువు నమ్మి భ్రమ తగులగ తీరును
తన్ను తెలుగుటకు తీరదు. తనువు

ఇల భోగముల కెంతో తీరును
వివరమొందుటకు తీరదు
కలసమహా యీ కర్మకు తీరును
కామమిడుటకు తీరదు ।తనువు

పద్దుమీరుటకు తీరును గురుని
ఆజ్ఞ నిల్పుటకు తీరదు
కద్దులేదనెటి పద్దుకు తీరుని
రద్దిమానుటకు తీరదు ॥తనువు

వాదములాడెటి వరుసకుతీరును
భేదముడుగుటకు తీరదు
ఖేదమోదమనె బాధకు తీరును
నాదమందుటకు తీరదు ।తనువు।

అన్యుల గుణములు నెన్నుట తీరును
సున్న నెరుగుటకు తీరదు
కన్నుల గనసిల కాంక్షకు దీరును
కారణ మెరుగుట తీరదు ।తనువు।

నాది నీది యనె వాదికి తీరును
ఆది నెరుగుట తీరదు
వీధివాదముల కెంతో తీరును
వింతలణచుటకు తీరదు. తనువు.

పాచిపనులకు సరి పరిదీరు
పరసౌఖ్యమునకు తీరదు
వాసిగమకా నివాసి పదంబులు
నాసించుటకును తీరదు. తనువు

హీనమైన అభిమానికి తీరును.
జ్ఞానమెరుగుటకు తీరదు
మానసమున పాలుసేన్గురు కృపమహి
అజ్ఞానిలో చేరను. ।తనువు।

యీ ధర పనులకెంతో దీరును
ఏని యుక్తనుటకు తీరదు
ఖాదరు వాక్యము కాదన తీరును
కలసి తెలియుటకు తీరదు. ॥తనువు॥

49 రాగము - మాయమాళగౌళ - మిశ్రజాతి లఘువు

రాగముండుటపనికి రాదయ్యా యెవ్వరికైనను. రాగ
రాగమునదశకంఠుడు శ్రీరాముసతిని చెరలంబెట్టియు
బాగుపడకను నష్టమైన భావమెరుగరులోకజనులు. రాగ

ద్వేషమున హిరణ్యకశిపుడు
ధీరుడగు ప్రహ్లాదునమ్మిన
దేవుని దూషించితాను
దేవునితోదూరమాయెను. ద్వేష.

కామమున నరకాసురుండు
కన్యలను మోహించి మిక్కిలి
వాను దేవునిచేత జిక్కి
వముఖలో పేరణగిపోయెను. కామ.

క్రోధమున బకాసురుండు
బాధపెట్టియు విప్రవరులను
బాధపడుచు భీమునిచే
భంగమాయెనట్టి శూరుడు. క్రోధ.

లోభమున దుర్యోధనుండు
లోకమునన నపకీర్తి పోందియు
పాండు సుతులచేతజిక్కి
భంగమాయెను క్షణములోపల. లోభ.

మోహమున దశరథుడెంతో
ముద్దుగ సతిమాట నమ్మి
రాముఁలను నడవులకు బంపి
రమణిచేత నెరంగుచెడెను. మోహ.

మదమునను జమదగ్ని హోమము
మరుగఁగానక కార్తవీర్యుడు
పుత్రిగ మనము నమ్ముకొనియును
పుడమిలో చెడిపోయెగనుక. మద.

మత్సరంబున శిశుపాలుడు
మనసుశుద్ధిలేనివలననె
కృష్ణునిపై భవము నొప్పక
కూలిపోయెనతనివలననె. మత్సర.

ఈర్ష్యమున అరుణాక్షుడు
యితర కష్టముచూడ గోరియు
సరివారిని చెరుపు గోరియు
సమసి పోయె నెందుగాకను. ఈర్ష్య!

అన్యాయంబున పౌండ్రకేశుడు
హరినామము ఎదుటవలదని
వాసుదేవునికి విరోధై
వసుధలో చెడిపోయె గనుక. ॥అన్యా॥

దంబమున తాజేయుపనులు
ధాత్రికెమెప్పుండ వలెనని
వసుధలోన పూర్వుడు
దూర్వాసునిచె భంగమాయెను. ॥దంభ॥

దర్పమున త్రిలోక శత్రువు
ధాత్రినాకుసాటి యవరని
అచ్యుతుండగు రామునిచే
హతంబాయెనట్టి శూరుడు. ॥దర్ప॥

హంకారమునను బలసియు
వంధులై మధుకైటభులును
విష్ణుతో వైరంబు జేసియు
నష్టమైరి యందు లేకను ॥హంకార॥

బుద్ధిశ్రేష్ఠంబైన ఘనులు
వద్దికె రానివ్వరీటిని
శుద్ధిగలిగిన మానసంబున
చూచిపాసిరి వీటి చర్యలు. ॥రాగ॥

వక్కగుణమున చిక్కినట్టి
వారికింత చెరుపు గలిగెను
యిన్నియును వక్కనికి యుంటె
ఏమియగునో వాని బ్రతుకు. ॥రా॥

బాసియిది పదమూడు మక్కా
వాసికరుణచేరు వారికి
మోసములెన్నటికి లేక
మూలబ్రహ్మంబెనుటనుండు. ॥రా॥

కంఠీరవ మొకటి వెయ్యి
గజములను గూల్చు పగిది
ఇంటిపై భ్రమమాను వారికి
యిందులో వశమైన నంటదు. ॥రా॥

అతి మోదంబున హుసేన్
పతిని నమ్మిన ఖాదరాత్మ
మతియు నిలకడజేసిమాయ
మర్మమెల్లను తెలిసి పలికెను. ॥రా॥

50. రాగము - మాయమాళగౌళ - ఖండజాతి ఏకతా.

సన్నిధికోరి రమ్మనెనే సద్గురుమూర్తి
వన్నెలైదునువక్కవరుసతో గూడియు
వన్నెగనున్నట్టి పద్మముపై

ఉన్నతముగ సుప్రసన్నముగను యుండి
తిన్నగనున్నట్టి దీప్తినిచూచుచు ||సన్నిధి||

భాసురముగ చిద్బ్రహ్మమై వెలిగేటి
వాసముగని యష్టావర్గాములా
బాసియు మహనీయభావమయ్యుండియు
వాసిగ వెలిగె చిద్భాసురమందున. ||సన్నిధి||

ఖేద రహితముగ వేద వేద్యమయ్యున్న
శోధన గోలుచు భోగ్యుడవై
మోదములరనాల్గు సాధనములు పూని
నాదబ్రహ్మములో వినోదమునందుచు. ||సన్నిధి||

అంజలియొగ్గియు నార్యుల కరుణకు
కంజదళాక్షుని కన్నులను
రంజిల్లుచును పాప పుంజములను వెడలి ని
రంజనమ యున్న కంజాప్తుచూచుచు. సన్నిధి.

[illegible]మమౌ రసట్టి నిశ్చల మెరిగియు
పామరములు బాపెవర సౌఖ్యమై
నామ రూపమైగాసి సీమలోచేరి మోక్ష
కాముడై యున్న చందమామతో జతగూడి. సన్నిధి.

[illegible]మైనాకున్న ధర్మము దెలసి యు
[illegible] మర్మములో

కర్మ రహితమైన కారణునిదయ
నిర్మల మెరిగియు నిశ్చలమై. సన్నిధి

జీవ దేవుల రెంటి తావుల నెరిగియు
నీవునని మహానీయ మెరిగి
కావున హాసీవ్విభుడు ఖాదర్ కు దెలిపిన
దేవమర్మములో సందేహముంచవలదు. సన్నిధి.

51. రాగము - శంకరాభరణం - త్రిశజాతి లఘువు.

కారకుడై జగతి కల్పన జేసిన
కర్తదైవము మాకు
సారముభూమి మారు తమగ్న్యంబరముల
సారములను దీసి సంభ్రమముగను దండి. కార.

దండైన తన సూత్రి తగిన మహిమ చెగల్గి
దనరలోకములన్ని
నిండిపాలించుటకై నిర్మించి సర్వము
నుండి శాశ్వత నివాసమందున తాను. కార.

నిండుగనున్న మహానీయ సూత్రములచె
నిర్మించిరవి చంద్రుల
మండల త్రయములు మంచిగ వెలుగుచు
అండబాయనిజ్యోతి నంచితముగ నిల్పి. కార,

మూరి బ్రహ్మాదులదారి విభాగముగ
వారిని గలిపించి
[illegible] వారితో కూడ జననమై సుతుల
[illegible] సంచారిగాకను యుండి. కార.

[illegible] జనకులచే జన్మము లేర్పడె
[illegible] టివూనీ
[illegible] వీనరాక కనరాని మర్మము
[illegible] కిక్యముగను యుండిఅంతట. కార.

[illegible] ముమేరువు గిరి తృణము చేయుచునిట్టె
[illegible] పాపములను
[illegible] ములో గల్పించి తృణములో వలదృంచి
[illegible] తములో తన యధికారమునిల్పిన. కార

[illegible] న యులవిగాకున్న లట్టిదీ
[illegible] ముపూనీ
[illegible] యనరాని యీా మహామహిమచే
[illegible] కము రవ్వంతలో గల్పించీ. ॥కార॥

[illegible] వూని యఖిలదిక్కులకెల్ల
[illegible] వ్యుండి
[illegible] ములలో వెలితానయ్యేలుచు
[illegible] మెల్ల తన మహిమచే. ॥కార॥

పతి మహాత్ముండై యిహపరము దెల్పుటకై
ప్రబలుడై జన్మించి
పతిత పావనమైనసతి ఆమీనమ్మకు
సుతుడై యవతరించె సుందరమూర్తిగ. ||కార||

చేరి నమ్మిన మంచివారికెల్ల దస్త
గీరుస్వామీవారలై
మీరి పోషింపుచుమి తములేనిదయచె
చేరి నిర్వాణమున జగధీశుడై నట్టి. ||కార||

వాదభేదము లేని బోధదెల్పిన హుస్సేన్
పాదాబ్జములనమ్మి
మోదమునను ఖాదర్ ముచ్చటారగను
నాదాంతునిదయనమ్మి మానసమున. ||కార||

52. రాగము-ధీరాశంకరాభరణంమిశ్రజాతి లఘువు

యేటిదాన వెముద్దుగుమ్మ నిన్ను
యెవరని విచారించెదను చెప్పవమ్మ.
బోటిరోసనుగోరి భోగించుటకు నెంత
నూత్నైన పురుషుణ్ణి చూపించవమ్మ. ||యేటి||

సుందరమైనట్టి రూపు నీది
అందమై వ్యాపించు నకలంక చూపు
పొందనేర్చిన ఘనుల దాపు

కుందా దన నిన్నుకూడ నేర్చిన ఘనులు
కందర్పులై నిన్ను కలియంగగలరు. ॥యేటి॥

అతి కోనీవున్న పురము దండి
హరిహారాదులకైన నంద దుస్తరము
అతి మైన సుందరము
శృతిస్మృతులకునైనచూడ శక్యముగాక
యతులైన పరులకు వరతిపై శివమ్మ. ॥యేటి॥

ఎంతయందు నీ తీరువుక్రి
కాంతిని బలికిరి ఘనులంనీ పేరు
వింత వింతలు లేనివారు
శాంతమలర నిన్ను చాలగ మోహించి
నినుబుధులు కలసిరోయమ్మా. ॥యేటి॥

రాగ ద్వేషములన్ని మానీ రాజ
యోగమందున మనసు యేకమై పూనీ
బాగుగ దెలసి యున్నానీ
మొచని మోక్షసాగరమునవారు
మరచి నిన్ను చెందిరోయమ్మా. ॥యేటి॥

శైలైనసీ యొుక్క మేడ నీ
మేమనవచ్చు నిజమైనజాడ
కములు వీడిచూడ

వూట వూటకు త్రికూటాగ్రమునసీకా
గీట చేరినవారి మాట వినవమ్మ. ॥యేటి॥
దండైన మక్కానివాసి కరుణ
నిండిన ఘనులెల్ల నీపురవాసీ
చండి గుణములన్ని రోసి
పండి సచ్చిదానందం పతిహుసేన్ కరుణచే
వుండి ఖాదరుయిటుల వూహించెనమ్మ. ॥యేటి॥

53. రాగము – శంకరాభరణం - చతురశ్రజాతి లఘువు.

అలవిగాని గురుని కరుణ నందుకొని సేవించెను.
బలమైన యవిద్యరూపు భంగముగ భావించెను. అలవి.
త్రోవకడ్డమయ్యుండేటి కావరము దీరెను.
జీవదేవభావమెరిగి దేవుతావు చేరును. ॥అలవి.
పట్టువిడుపులనెడి మహిమ గుట్టుదెలసి పట్టెను
మిట్టిపడెడుమాయ నట్టెటు జేసినెట్టెను ॥అలవి॥
భద్రమైన నయనములంతర్ ముద్రనె మోహించెను
ముద్రచెసంయోగానంద నిద్రచె వ్యాపించెను. ॥అలవి॥
అకలంకసద్గురుహుసేన్ అతడై ప్రకాశించెను
సకలమోహము దీరి ఖాదర్ సమరసమువలంభించెను.

54. రాగము - శంకరాభరణం - మిశ్రజాతి లఘువు

ఎంత చిత్రంబకోయీమాయ పోవుటకు
శాంతమలరగ గురుని సాధనముచేతన్. ॥ఎంత॥

అనుమానములేని ఆర్యుసిబోధచే
తన్ను తానుగనవలెను తరచి శాశ్వతము. ||ఎంత||

దినకరుం డుదయమున తిమిరమణగినమాడ్కి
అనువిను భ్రమలనెడి అజ్ఞానముడిగెన్. ||ఎంత||

మింటిపై నొక రూపు మేలుంగలిగినమూఢో
కంటిలో చేర్చి మహాకారణంబైతే. ||ఎంత||

కంఠీరవముగనిన గజము కూలిన కరణి
మంటిపై భ్రమలన్ని మాయమైపోయెన్. ||ఎంత||

సలలితము గగురుని సవిశేషదృష్టిచే
వెలలేని వేదాంత వేద్యగనిపించెన్. ఎంత

ఇలను వహ్నియుజొచ్చి మలనష్టమైనగతి
కలవంటి సంసారకర్మములుడుగున్. ఎంత

వాలాయముగమూడుకాలములుంకనుగొనియు
లీలలో వెలియున్న నిజమునందగనూ. ఎంత

మేలైనగాలిచే మేఘములు చెడినక్రియ
కాలాయె సంసార తాత్పర్య మెల్లన్. ఎంత

అకలంకమగు హుసేన్ నార్యులిల ఘనులకు
సకల సంతోషమగు సారంబు దెలిపెన్. ఎంత

మకరందమును భృంగి మరిగి గ్రోలినవతు
మక్కువై ఖాదరుమతలకు నించెన్.

55 రాగము - ధీరశంకరాభరణం - మిశ్రజాతి లఘువు.

కోరి సద్గురు కృపకుచేరి సుఖింపుచును
పోరియిలదీరికని దారి నీవుమీరి. కోరి.

అంచితమైన పరమార్థమును
గాంచి భ్రమవ్యంచిమదినుంచి నీవుమించి. కోరి.

ముందుగ సచ్చిదానందుని గనియిందు
నీ కందునీ చెందునీవు పొందు. కోరి.

రేపుమాపనియిల కోపులులేని గురి
రూపైదాని డాపైఘన చూపై నిర్లెపై. కోరి.

ముందు వెనుక లేనందు చూచినగాని
అందు త్రయ బిందువరసందు నీవందు. కోరి.

మోదమలర గురుబోధను చేరినీవు
గాధాపిడు బాధనాతో వాదాయిదిరాదా. కోరి

దీనీ సాధనములు పూని నాల్గింటిని
రానీయుందు పోనీ పైదాని గనుగోనీ. కోరి.

చావుపుట్టును లేనితావును చూపుగురు
నీవు అవుతావుగన బోవుయిక రావు. కోరి.

మించిపలుసేన్ గురుమంచిగ ఖాదరును
గాంచి మరిపెంచి పాలించి బోధించినది. కోరి.

56. రాగము - నాదనామక్రియ - త్రిశ్రజాతి లఘువు.

ఎంతవారలైతేనేమి అంతు దెలియ వశమె కొమ్మ
అంతు దెలియుటకు గురుని చెంత చేరవలెనోయమ్మ. ఎంత.

గురుడె యజుడు గురుడె ప్రభుడు గురుడె అచ్యుతుండు సుమ్మి
గురుని కంటె లేరె పరాత్పరుడు లేడు నమ్ము కొమ్మి. ఎంత.

చేరి గురుడు దెలిపినది చేరి నమ్మవలెను బాల
వారి కరుణగల్గి ముక్తి దారి దెలుసుకోవే చాల. ఎంత.

వింతవింతలైన మాయ యెన్నొ చిత్రములను చూపు
ఎంతమాత్రమైన దీని చెంత వలదు కల్లరూపు. ఎంత.

కలగొకన్న రూపము లిలను నమ్మరాదోయమ్మ
జలముపైన బుద్బుదంబు జాడ దీని బ్రతుకు కొమ్మ. ఎంత.

నీటిపైని వ్రాత యంతో నిలకడౌను దానితీరు
ఎటికిట్టి భ్రమలు నీకు దాటి శాశ్వతమును కోరు. ఎంత.

రథము కున్న బొమ్మ తానె రథము మోసినట్టు చూపు
అధములైనట్టి జనులు ఆడుచుందు రిమ్మరూపు. ఎంత.

అంధులైరి జ్ఞానచక్షు లనుభవంబు లేని వారు
బంధములను బాయలేని భ్రష్టులై నరకము చేరు. ఎంత.

దేశికుని నమ్మి ఘనులు దేహభ్రాంతులన్ని వీడి
ఆశరహితమైన గురుని యనుభవంబు గనిరి కూడి. ఎంత.

కారణునిచే శాశ్వితంబుకన్నవారె ధన్యులమ్మ
వేరుగాని బ్రహ్మపదవి వెత్తిలేని మాన్యులమ్మ. ఎంత.

సాధనములు నాల్గుగురునిబోధగలుగ జేసు ఘనుల
మోదమలర తెలియరమ్మ భేద రూపమై జనులు. ఎంత.

దీక్షగలిగి ఘనులు దేవుడనుచు నమ్మి వేద.
అక్షయంబనుచు గురుడు అభయమివ్వగతీరె బాధ. ఎంత.

అట్టివారి ప్రాప్తమెన్న అజునికైన తరముగాదు
పట్టిచూవతరమె వారి పరమసౌఖ్యమైన పాదు. ఎంత.

మక్కావాసియైయున్న విభుడు మహికి గురుడై వచ్చెనమ్మ
యెక్కువైన మోక్షపదవి వేత్తలకు నిచ్చెనమ్మ. ఎంత,

శాంతమలర దస్తగీరుస్వామి వారి దయను చేరి
అంతరాత్మలైన వేత్తలన్నియై గాకుండెమీరి ఎంత.

అంచితముగ హాలుసేన్విభు ఆజ్ఞమీరవలదె కొమ్మ.
గాంచినట్టిఖాదరాత్మ మంచిసుఖముగలుగు నమ్మ. ఎంత.

57. రాగం – శంకరాభరణం చతురశ్రజాతి లఘువు

అవనిలో మక్కాపురములో జన్మం
బాయెను హాజరత్ గారు
అరువదిమూడు వర్షంబులు ప్రభు
అవనిలో తామున్నారు. అవనిలో॥

దండిప్రభు అబ్దుల్లాగారికి
తనయులైనవారు
తల్లి అమీనాగారికి ముద్దు
తనయులు దేవరవారు. అవనిలో॥

మండలతీతుడు మాయలేక నిజ
మాయ రూపుధరియించె
అండపిండ బ్రహ్మాండమేలుట
అవనిలో నొతరించె. అవనిలో॥

ఖండాఖండమైయుండె యెరుకను
కారణముగ గలిపించె
చండజేసి యభిమానంబుల
నిశ్చయముగాను బోధించె అవనిలో॥

సగుణనిగుణ ప్రణవంబులకు
సాక్షై వెలుగుచునుండీ
అగణితుడై ముల్లోకములో
వెలినంతరాత్ముడై నిండీ. అవనిలో॥

పగలురేయు గల్పించియు నవ్వల
పరమ రహస్యమైదండీ
నిగమాంతంబగు మహాలోకంబున
నిజతత్త్వంబై యుండీ. అవనిలో॥

భూతపంచకములుగాక తానీ
భూమ్యాంబరములుగాక
మాతగ అన్నిటికుండెటి యిట్టి
మా యకల్పములు లేక. [illegible]

జాతంబని యీ యభిమానంబున
జన్మంబునకును రాక
ధాతగ జగములు యేలెటందుకు
తానై వూనను రాక. [illegible]

మించి యఖండవాక్యంబులను
మేదినిలో బోధించి
కించగనున్న మానవులమది
కీలకమును సవరించి. [illegible]

వంచన లేక వెలుగువాక్యముల
వైఖరియును వినిపించి త
దంచిత ఘనులయ్యెండె వారికి
మంచి సుఖము గన్పించి. [illegible]

పట్టువిడువులేకుండగ వక్క
పట్టుచేసీ లోకములు
గుట్టుగగల్పించెనీ ప్రభు
గురుతుల నెడి పాశములు. [illegible]

మట్టుమీరి రూపములైన
మహిమనేక లోకములు
పుట్టుచుగిట్టుచునుండె మాయ
ప్రడమిలో యీ రూపములు. ॥అవనిలో॥

జగములు గల్పించిన విభుడే
జగములోనౌతరించె
జగములలో వెలియుండేడి పూర్ణుడే
జగములను పాలించె. ॥అవనిలో॥

జగములన్నియు జగదీశ్వరుడన
జఠరంబందునవుంచె
జగన్నాయకుండవనికి గురుడై
జగములో తాగనిపించె. ॥అవనిలో॥

ధీరుండరువదిమూడు వర్షములు
దిక్కులన్ని పాలించె
వేరుగా నిదగుమహానియ్యత్వాం
ఎకముగా బోధించి. ॥అవనిలో॥

పేరుగల్గిన యూతారంబును
వేరుచేసి తామించీ
తారకుడనియెడి మహాపురుషుండ
కల్పనంబై వ్యాపించె. ॥అవనిలో॥

అంతటకొన్ని దినములకును తా
అవనిలో అవృతరించీ
శాంతమలరగ దస్తగీర్ ప్రభుస్వామి
యె తానైమించీ. ॥అంత॥

వంతుకెక్కియా దేవరవారు
వైభవములు బోధించీ
చింతలు బాపియు లోకంబులు శ్రీ
శాంతుడై పాలించె ॥అంత॥

గట్టిగ మాసేన్గుస్వాములై
గర్వంబులను ద్రుంచీ
యిట్టి శాశ్వతభావము బుధులకు
విదితముగ బోధించీ. ॥అంత॥

పట్టి నాయునివల్లె ఖాదరుకు
పరమ సుఖము పాలించీ
వట్టిలోకమయ్యెండెనే భ్రమలరి
వర్గంబుల విడిపించీ. ॥అంత॥

58. రాగము - ధీరశంకరాభరణం - [illegible]

సమాజులో మర్మమెరుగక కొందరు
నాక్షేపింతురు దుష్టులు
సమాజులో ముక్తి యనుభవమౌనని
నమ్మిచేతురు శ్రేష్ఠులు [illegible]

యిరుమూడువేళల విదితులుం నమాజు
విడువక మదివూనీ.
యిరువైన మోక్షము విశ్రాంతముగ పొంది
వికారములుమానీ విశ్వముతోనీ. ।నమాజు।

దేవుని యాజ్ఞచే దేవమంత్రముననం
దేహము విడనాడి
కావున మనసునా దేవునిపైనిలిపి
తావుల భ్రమలూడీ తత్త్వముగూడి. ।నమాజు।

ఆరు మతములవారి యాచారమంటని
యతీత యాచారము
వారువీరనె శంక వేరుసేయకనొక్క
తీరైన యాధారము యీసారము. ।నమాజు।

తనను గల్పించిన దైవమును ప్రార్థించె
ధర్మమైన నామము
కన్నువారల చెదుమ్మర్మ్మలెజనులుం
కానరు యీ నీమము ప్రభునామము. ।నమాజు।

అంచితముగ మొహమ్మద్దారు దెల్పుట
కవనీలో జన్మించే
అయిదు వేళల పూజయా దేవర వారు
ఆజ్ఞతో నిర్మించే తానై మించే. ।నమాజు

కపటజ్ఞానులు దుష్కర్ములైయుల యందు
కానరు యీ ధర్మము
చవలాత్ములయ్యాచారము లెరుగక
చదిరి తెలియక మర్మము గురుధర్మము. ।నమాజు।

తనువుశుద్ధిచేత తలచేడి జపమని
ధన్యులు గొనియాడే
మనము శుద్ధికొంకు మహామంచి జపమని
మహాత్ములు జతకూడి మాయను విడి. ।నమాజు।

అంతు దెలసిచేయు నార్యులు యవ్వరో
అంతు తెలియని దెవ్వరో
వింతకూతల చేత వివరింపకరమానె
యీ పూజ చేయువారు హీనులుగారు. ।నమాజు।

నమాజు మరువకనమ్మి చేసినవారు
నవలోకించిరి మోక్షము
నమాజుదైవధ్యానముగాను సలుపుము
నమ్మిరి ఘన లక్ష్యము ప్రత్యక్షము. ।నమాజు।

రోజాముప్పది దివసములు మొహమ్మద్గారు
లోకమందున చెప్పిరి
సుజనగుణముననను శుద్ధైనమానసులు
సుఖమని యది యొప్పిరి నిజమిప్పిరి. ।నమాజు।

నియ్యత్తై యుండె నీతిమార్గమె కాని
నిలుపుటకును కాదు
నియ్యతనగదాని నిజము నేదెల్పెద
నిలకడ చేసిపోదు యేమికోరదు. ।నమాజు।

పిండివలహారము తిండికి లోనైన
మొండివ్రతముగాదు
దండైన రోజాతో ధాత్రిలో సమమౌనె
ధన్యులు విడలేదు యిట్టిపాదు. ।నమాజు।

హిందూవులకైన మహమ్మదీయులకైన
నిదియె సత్యోపవాసము
యిందుకెనార్యులు యిలను శ్రేష్టులకెల్ల
విన జేయునుపవాసము చిద్విలాసము, ।నమాజు।

చక్కగ భక్షణాలు మెక్కనేర్చియున్న
వక్కపొద్దులుగావు
నిక్కమాగమనను నిలకడవ్రతమిది
నిష్టలు చెడిపోవు నిశ్చలతావు. ।నమాజు।

వాసియున్నమునీరు మహిమమిళితము పరకు
మనసుచలనము లేక
వ్రాసిచెప్పెడి గొప్ప పుణ్యుల వ్రతమిదీ
[illegible] చెడిపోక పూర్ణముపోక. ।నమాజు।

మున్నూటరువైది వసములలోన కడుగొప్ప
ముప్పది దివసములు
ముందుపై గంబర్లుమునులు మహాత్ములు
ముందుగడిపిరి దినములు యుపవాసములు సమాజ

పూనితె యన్నముపూని తినవలెగాని
మానితె అన్నము మానవలెను.
మాని యన్నమును మనసైన భక్షణలు
పూనియుండెటి వ్రతముకాదుగా అదిలేదుగా. సమాజ

ప్రభు మొహమ్మద్దారు ప్రజలకీభక్తి
పద్ధతి వినచెప్పిరి
పతియాజ్ఞమీరని ప్రాజ్ఞులు ధరలోన
పరసౌఖ్యమని యొప్పిరి వరమిప్పిరి. సమాజ

సత్యముగను హుసేన్స్వామి వారికిదియె
సంతసముగు ధర్మము
నిత్యముగను ఖాదరిది గోరి ప్రార్థించె
నిజము దెలిసె మర్మము సూకర్మము. సమాజ

59. రాగము - కల్యాణి - మిశ్రజాతి - ఝంపె.

సత్తుచిత్తానందమై యీ యొసక
సమరస ఘనబృందమై యీ యొసక
ఉత్తమ పురుషార్థమై యీ యొసక
పూహాస్వరూపములై ఓంకారమై. పల్లవి

భూతపంచకమైనదై. యీ మెరుక
దాత అచ్యుత అథవులై యీ మెరుక
దైత్యదానవరూపమై. యీ మెరుక
ధాత్రి స్వరూపమైన, ధర్మములై ॥సత్తు॥

చింతాచింతలైనదై యీ మెరుక
కాంతపురుషులైనదై, యీ మెరుక
సంతకూటమైనదై, యీ మెరుక
ఆనందరూపములైన యాకారమై. ॥సత్తు॥

లోకాలోకములైనదై, యీ మెరుక
లోకత్రయములైనదై, ఈ మెరుక
నాకనరకములైనదై, ఈ మెరుక
పాకమెరిగిన ఘనులకు పావనమై. ॥సత్తు॥

ఖండాఖండములైనదై, ఈ మెరుక
మండల త్రయమైనదై, ఈ మెరుక
కుండలి యాధారమై, ఈ మెరుక
నిండుగయున్న ఈ బ్రహ్మాండములై. ॥సత్తు॥

కాలాకాలములైనదై యీ మెరుక
స్థూలసూక్ష్మములైనదై యీ మెరుక
ఫాలభాగములైనదై యీ మెరుక
లీలగయున్న నిర్వాణమై. ॥సత్తు॥

సగుణనిగుణమైనదై యీ మెరుక
నిగమాగములైనదై యీ మెరుక
గగనమాది రూపమైనదై యీ మెరుక
సుగుణ స్వరూపములై సుఖమైనదై. ॥కత్తై॥

మాయకుమేనైనాధై యీ మెరుక
మాయకుపైనైనదై యీ మెరుక
మాయరూపమైనదై యీ మెరుక
మానసరూపములై మహిమలదై. ॥కత్తై॥

వాదభేదములైనదై యీ మెరుక
బోధకు మూలమునై యీ మెరుక
నాదవినోదములై యీ మెరుక
సాధనచతుష్టయమై సమరసమై ॥కత్తై॥

రూపునామములైనదై యీ మెరుక
కాపురములునైనదై, ఈ మెరుక
ప్రాపుదాపులకైనదై, ఈ మెరుక
చూపులో చూచె సందుసుందరమై. ॥కత్తై॥

ఈ రేడు భువనములై, ఈ మెరుక
యిన్నిలోకములైనదై, ఈ మెరుక
యింతని యనరానిదై, ఈ మెరుక
వెలుపలలోపల వివరములై. ॥కత్తై॥

తన్నుతా మెంచినదై, ఈ మెరుక
తన్నుతా గాంచినదై, ఈ మెరుక
తన్ను వూహించినదై, ఈ మెరుక
తన్నుతా మఱచీ తుదకు మించినదై. ॥సత్తు॥

తన్నుతా తరచీనదై, ఈ మెరుక
తన్నుతావరచీనదై, ఈ మెరుక
తన్నుతామురసీనదై, ఈ మెరుక
తన్నుతామరచి తుదకు తానైనదై. ॥సత్తు॥

శక్తిసహితమైనదై, ఈ మెరుక
భక్తిక్రియ జ్ఞానమై, ఈ మెరుక
ముక్తిసముదాయములై యీ మెరుక
ముద్దుగ వాసుసేన్విభుని యుచ్చాటలై. ॥సత్తు॥

కల్లను చూచినదై యీ మెరుక
కల్లను రోసినదై యీ మెరుక నాయుని
పల్లెను చేసినదై యీ మెరుక
ఉల్లాసముగ ఖాదరూహించునటై. ॥సత్తు॥

60. రాగము – మాయామాళగౌళ - త్రిశజాతి లఘువు.

అన్నదిగా యిది విన్నాదిగ
కన్నదితానై యున్నదిగ
ఎన్నగనిట్టి భిన్నములన్ని
నున్నగ జాచుచున్నదిగా. ॥అన్నది॥

గట్టిగ తా చేపట్టి లోకములు
యిట్టిమాయగల్పించెనుగ
అట్టిమహిమచే పుట్టిన సర్వం
బొట్టిదనుచునూహించెనుగ. ॥అన్నది॥

వ్యాపించి త్రికూటాగ్రమందున
నాపోజ్యోతి తానాయెగ
ప్రాపంచమున నిర్లేపము చూచుచు
ప్రాపుగనన్నిటికి దాపాయెగ. ॥అన్నది॥

శ్రీకారముగ యీ యాకారములనెడి
ప్రాకారములకు సాకారమై
రాక గలిగియు పోకలు చూపుచు
ఏకమైనవివేకమేగ. ॥అన్నది॥

చట్టుగ సర్వము గుట్టులోనిలిపి
మట్టుగనేలుచున్నదిగ
పట్టువిడుపులనె గుట్టుదెలసిన
పుట్టుమానియు చట్టాయెగ. ॥అన్నది॥

మైదుగనిరువది యైదుగనున్న
ఖైదులన్నియు దీరినదై
లేదు అన్నిటికిమీదు పదంబై
రాదుపోదు నిజపాదాయెగ. ॥అన్నది॥

ముందు వెనుక నందు లేనిదై
యెందుజూచిన యేకమెగ
పొందుగన్న యానందాలకెల్ల
ముందునడచుటకు నందాయెగ. ॥అన్నది॥

మండల త్రయమున కండగయుండి
నిండాగ నిదియె మెండాయెగ
ఖండాములో వెలియుండ వస్తువు న
ఖండరూపు తానా యెనుగ. ॥అన్నది॥

అంచితాత్ముడైన హుసేన్ గురు
ఆజ్ఞచే దెలిపిందదియె కదా
గాంచియు భాదరుగాక సర్వమై
మంచిగ నమ్మిన మహానీయుమై. ॥అన్నది॥

61. రాగము – శంకరాభరణం - మిశ్రజాతి లఘువు.

అంతలో ఈ మాయ యంతాయనమ్మ
శాంతరోదీని మహిమగనరాదె కొమ్మా
వింతావింతలచే సంతబూనుకొని
పంతంబులకు బలమయ్యున్నది. అంత

తోలుబొమ్మల తం దోరతనమునను
వాలుగ నాడించును వైభవముతోను
బోలు తనువులను మేలని నమ్మియు
తాలై పోయ్యె తత్వంబెరుగక. ॥అంత॥

విపరీతమైన భ్రమలివ్వియుబట్టి
నెపము జననీ జనకుల నేర్పులోబుట్టి
చపలద్వయంబనె జన్మములోపల
వుపము చెదనుగను వ్యూహా నెరుంగదు. ౹౮-౭౹

మరణ జననములోందు మహిమలలోను
మరణమయ్యెసప్తావరణముతోను
తరుణోపాయము దెల్పెడి గురుని
కరుణాసించదు కపటంబీడక. ౹౮-౮౹

వాలాయముగ కపటపై భవముకోకి
మాయాజాలమైన యిట్టిజగతినిచేకి
చాల విధముల సంచరించుచును
కాలంబెరుగని కర్మరూపంబై. [illegible]

పూనిలోకములోని పుణ్యపాపములు
హాని చెందను తుదకు కీని రూపములు
రాసిపోని పై వాని నెరుంగక
మాసినితుదకి దిమాయంబాను. [illegible]

అన్నపానాదులచెనైన పాంకారం
యున్నగ జేయుచుందు నెంతో వికారం.
అన్న విన్నది కన్నదితానై
యున్నయెరుకలోను చింతెరుగక. [illegible]

భూతపంచకమనె వస్త్రము ధరించి
మాతగ చేయుచుండు మహిమలు మించి
దాత్రి తను తాదరసి యెరుంగక
చేతగాసిద్ధి చెడిపోవును గనుక. ।అంత।

నాడి నీదనె స్వాయువు నింగారిలోను
ఆది అంత్యము లెరుగవు హోంకారముతోను
వాడికి తాపతి వాడై తిరుగుచు
యేది యేరుంగక యెక్కడ బోవునో. అంత

ఖండములోను గొప్ప కపటము బెంచి
మండలమందు నిట్టి మరుపులు మించి
అండదండన చెవుండ దేహమును
చండజేసి నిశ్చలము నెరుంగదు. అంత

సీటిబుగ్గలరికి సలచేది కాదు
పాటించి నిలువుటకు వస్త్రము లేదు
మాటిగ హుసేన్ స్వామిదయచే
ఖాటిగ తను తాదరచితే ఖాదర్. ॥అంత॥

62. రాగము - మధ్యామావతి - మిశ్రజాతి లఘువు.

చక్కెరములు చేయుచు మున్పూర్వులుగురు
పెద్దపద్దని కూయుచు
కన్నలేదనె పద్దుబూసము బద్ధులెయుల
... వృష్టిలె సిరుసద్దు తెలియక

యెద్దులైన మొద్దులెల్లను
పొద్దుమీరక యుందురా, దుష్కర్ములుగను
ఆజ్ఞలను గనుగొందురా. చద్రి

ఆది తెలియని దుష్టులా, ఈలోకులు
అంత్యమెరుగని కష్టులు
నాదితనువు నాదిబలము నాదసొమ్ము నాది నాదని
నాదియిల్లు భార్యనాది సంతునాది నాదని
యేది తెలియక భ్రష్టులై, చెడిపోదురు
వివర మెరుగక నష్టులై. ॥చద్రి॥

చావుపుట్టుగానరు తనను తా దెలిసి
చావు పుట్టుట మానరు
నీవు నేననె లావు సన్నము బాహ్యకోరిక
జీవులెల్లను చావు పుట్టని తావునున్న
దేవుని గురు రావు జూపితె
కావున మనసొప్పదు వారలకున్న
కష్టగతియు దప్పదు ॥చద్రి॥

యిట్టి దనుచుగానరు, ఈ దేహమందు
వింతలేమో మానరు
జట్టి మాయతో యిట్టి బలమున పుట్టిన యా
వట్టి తనువు అట్టె యముడు పట్టి బాధల
పెట్టి కొరత తా నెట్టినప్పుడు

మట్టిపాలొ కెరుగరు. ఈ మూర్ఖజీవులు
మర్మమెరిగి తిరుగరు. ॥చద్ది॥

పిన్న పెద్దల గందురు, ద్విపాద పశువులు
చిన్నమాట లందురు
అన్నవస్త్రంబున్న బలమున పిన్న పెద్దల నెన్నబూనియు
వున్నతంబనె మన్ననెరుగక భిన్నమున చెడి దున్నపోతులు
విన్న కన్న యోగ్యులా, దూషింపుచుందురు
వివర మెరుగక ప్రాజ్ఞుల. ॥చద్ది॥

జారతనమునది రుగుచు, అభిమానులై గం,
చారమదిచెదిరుగుచు,
సారమెరుగని మాయ సంసార వార్ధిలో
భారమెరుగక వారకాంతలజిక్కి అంధ
కారమైన వికారులెల్ల
ధీరమతులను గందురా వారలు చెప్పె
దివ్య వచనము లిందురా. ॥చద్ది॥

జాతకంబు దప్పదు. యవ్వరికినైన
జన్మపావన మొప్పదు
నీతిగల్గిన ధాతలైతె రోతనమ్మియు నూతగూలరు
పాతకంబుల ఘాతలైతె వ్రాతదప్పదు భూతలంబున
కూతవేసితె భాగ్యమా, తనగతియుగానక
కులము లెంచితె యోగ్యమా. ॥చద్ది॥

అండబాయని దైవము, మక్కానివాసి
అవని యోగ్యుల సాయము
ఖండములో తన అండ కోరితే
దండధరుని గండముఃను ॥చద్రి॥

చండజేసి మండలాత్ముడు నిండకృప తన
నుండ జూచితే
వండుగావతు గాంచరు చిద్రూపమైన
భరితులను సేవించరు. చద్రి

అంచితాత్ముల జ్ఞానము, యేమనగవచ్చు
అవని యోజ్ఞుల మానము
సంచితంబులు త్యంచి హుసేన్
మించియున్నది గాంచి తమలో
వంచి తల సేవించె ఖాదరు వంచగాచితె పెంచనేర్చిరి
మంచివారల కరుణచే. జీవించవలెను
మనసుదప్పక స్మరణచే. చద్రి

63. రాగము-నాదనామక్రియ - మిశ్రజాతి ఒకుప

విధము తెలిసి యా విరాటు పెండ్లికి
దీపం బట్టింది నేనేకదా
పరమాత్మునికి.ముందుగాను
పదియడుగులు నడచింది నేనేకదా. ॥విధము॥

పంచభూతముల సృష్టించియిహా
సంచితమైనది నేనె గదా
పంచభూతముల గాంచి నిల్వక
వంచనయైనది నేనెగదా. ॥విధము॥

సూర్యచంద్రుల సృష్టికి పూర్వము
వెలుగై యున్నది నేనేకదా
సూర్యుః దండ నిల్వలేకయిల
అండలు వెదకింది నేనేకదా. ॥విధము॥

బిందు బీజము సంధి వేదము
నాదంబై నది నేనేకదా
స్త్రీ రూపంబున మూటనిమూడు
దినములు నున్నది నేనేకదా. ॥విధము॥

స్థూలపాత్మహృదయాంతరాత్మ
కాధారంబై నది నేనేకదా
నాటక సూత్రధారినయ్యుయిల
నంటి పెరిగినది నేనేకదా, ॥విధము॥

ముగ్గురు మూర్తులమూలంబై శివ
పూజలుజేసింది నేనేకదా
నాదు మర్మము తెలియునివ్వక
పుట్టిముంచినది నేనేకదా. ॥విధము॥

మూలస్థంభమున తాండవమాడుచు
మురయుచు నున్నదినే నేకదా
అగ్ని వేడికి నిల్వక అంతట
పరుగులు బారింది నే నేకదా. ॥పిధము॥

యుక్తి ముక్తికి మూలంబై గురు
హుసేన్నై నది నే నేకదా
ఖాదరును పోషించె జగద్గురు
మొహామ్మదై నదినే నేకదా. ॥పిధము॥

64

నే జేసినాను యిదికూడదని నే
నెట్లైసినాను. ॥నేజే॥

నిప్పువలె యుండేటి మనసును
కప్పుకొని ఇలమోహా మొక్కటి
వప్పుగనుచండాలపాస్తు పు
అప్పులు మెండయ్యె కొరకు. ॥నేజే॥

జ్ఞానముగా యుండేటి మనసు దు
కాణముగ జేసికొనిసారా
పానము కొరవలెనను అభి
మానమనె సంకల్ప మొకటి. ॥నేజే॥

వ్రిభుసన్నిధి జేరి కోటి
ప్రభులతో యుండేటి వాడను
సబూరి యనె తపసు మరుక
సభకు సమ్మతిగాని పనిని. నేజేసి

దండిగను హుసేన్ కరుణ
ఖండముగ నిండిన ఖాదర్
ఖండసహాజము గావున
మొండిభ్రాంతి కలిగి యెపుడో నేజేసి

మేలుకొలుపు

65. రాగము - భూపాల మిశ్రజాతి లఘువు

గురుని నామమె మోక్షపదముగు
గురుని నామమె మూలతత్వము
గురుని నామమె శాశ్వతము దు
ర్గుణములను బాపున్. ||శ్రీగురుని||

భక్తి క్రియజ్ఞాన మనెడీ
భావమునను న్నట్టి ఘనులు
యుక్తి గలిగి యుతసను తాగనె
శక్తి గురునామం. ||శ్రీగురుని||

అండబాయ శతన్రుతయమై
ఆడుచును ఆడింపుచుండియు

ఖండములు నాల్గైన యెరుకను
గనెను గురునామం. ॥శ్రీగురు॥

వాదభేదములనెడి మాయ
గాధలన్నియు దీరి శాశ్వత
బోధరూపంబై నదండి
భోగమగు నామం. ॥శ్రీగురు॥

భూతపంచకమైన జగతికి
మాతగయున్నట్టి యెరుక
మూతలన్నియుదీసి హాంకృతి
ముంచె గురునామం. ॥శ్రీగురు॥

దుర్గములో యున్నట్టిషడ్వర్గ
వర్గములనుదాటి తన్ను
యెరుగనేర్చిన వారలకు
సంయోగమగునామం. ॥శ్రీగురు॥

దండి పదవిని పొందనేర్చిన
ధన్యులను పూజించుభక్తుల
నిండుగను పాలించుటకు బహు
నిజము గురునామం ॥శ్రీగురు॥

గొప్పవారలమనుచు పెద్దల
గుణము లెన్నుచు గురుతులేకను

మొప్పైలెన మూఘుంటు తల
నొప్పి గురునామం. ||శ్రీగురుని||

మండలంబులు నేలుచును
బ్రహ్మాండ నాయకుడనుచు మక్కా
ఖండములో నివసించిన మహా
కారణుని నామం. ||శ్రీగురుని||

చేరుకొని బోగదాదు పురములో
వేరుగాకను జగము లేలుచు
ధీరుడై వ్యాపించు దస్త
గీరు గురునామం. ||శ్రీగురుని||

దండిగను హుసేను దయచే
దన్నులను గనుగొనియు ఖాదరు
నిండుగను పాలించుటకు
యిదినేర్పె గురునామం. ||శ్రీగురుని||

మేలు కొలుపు

66 రాగము - భూపాళ మిశ్రజాతి లఘువు

మోదమలరగ అన్ని జగములు
ముద్దుగ గల్పించినావు
లేదు జననము లేదుమరణము లేదునీకెపుడు
లేదుచలనము లేదు లేదని

నాదము తలపోయుచుండగ
ఆదిగాన కమాయలోకులు
వాదమాడెదరు. ।గురుపతీ।

పంచభూతములైన యెరుక
ప్రపంచరూపము కొంచమనకను
ఎంచశక్యముగాని బ్రహ్మమై వెలుగుచున్నావు
గాంచి కన్నుల కళ వెలుంగుచు
మంచికర్మఫల వాంఛ లేకను
అంచితంబుగ నలుచుచున్ నీవచలమైనావు. ।గురుపతీ।

సర్వదృశ్య ప్రపంచ రూపము
మరువకను నీవు మహిమ నేలుచు
ధర్మాధర్మములన్ని తెలుపుచు దాగియున్నావు
గర్వమతులకు గానరాకను
కాయములో వెలి వెలుంగుచు
మర్మము దెలసినవారికి మాయనీవు కావు. ।గురుపతీ।

మనసుచేతను మహిమ గలిగెను
మనసుచేతనె మహిమ వెలుగును
మనసుచేత మంచికర్మఫలమాయనటియించెన్
మనసు మానాభిమానములను
మనసు ముక్తిమార్గమాటున
మనసువైనీవు కావుగనుక మనవివినవలెను. ।గురుపతీ

కాలాకాలములన్ని యేలుచు
కారణగురు రూపమయ్యును
మేలు దెలుపుచు నీమెదినిలోను
నాలుగై దుమీరి యావల నాణ్యమైనది దెలియు వారికి
కాలుని దర్శనము కాని కీలు దెలిపెదవు ।గురువతీ।

దండి మొహమ్మదు గురువులై
ధన్యులను రక్షించు ప్రభువై
ఖండాఖండములన్ని యేలుచు కారణము పూని య
ఖండవస్తువు హుసేన్విభుడై
అన్ని దెలుపుచు నవనిభక్తుల
ఉండెఖాదరులో వెలి ఓంకారతత్వంబై. ।గురువతీ।

సంపూర్ణము

దేవి స్తుతి

రచయిత : షేక్ దరియా హుసేని ఆలీషా ఖాదరిగారు

(శ్లో॥ ముక్తావిద్రుమ హేమ నీలధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణై
ర్యుక్తామిన్దు కలానిబద్ధ మకుటాంత త్వార్థ వర్ణాత్మికాం
గాయత్రీం వరదా భయాంకుశ కశాం శుభ్రంక పాలంగదాం
శంఖం చక్రమదారవిన్ద యుగళం హస్తైర్వహ న్తీం భజే॥)

మూడుకన్నులుగల్గు మోములైదు సితాది
పంచవర్ణములు దీపించుచుండ
బాలేందుచే గట్టబడి పొల్పసగు రత్న
శృంగి రీటము మస్తమున వెలుగ
శంఖచక్ర గదాది సాధనాబ్జంబులె
న్నాది కరంబులను నెన్మిదింటు మెరయ
నొకపాణి వరముల నొసగు చిహ్నము దెల్ప
నభయ ప్రదత్వ మన్యము వచింప.

గరిమ తత్వార్థ వర్ణాత్మకత నొసంగి
కళల బ్రహ్మాండముల వెలుగంగ జేయు
జాలు దేవత యామ్నాయ సమితిగన్న
తల్లి గాయత్రి విప్ర సంతతుల సురభి.

జపము చేయుచున్నను జనని యధిక
మహిమ నీమంత్ర ముపదేశ మాత్రముననె

బాడబులకిచ్చుచుండు బ్రాహ్మణ్యా నీవు
ద్విజులపాలిటి వేలుపు ధేనువమ్మా.
నీ నిజరూపము గనినట్లు
నే నెదమురయుచుంటి పుడంబా నీ
ధ్యానము సేయగనుంటి మ
హానందము నాకు గూర్పవా దయతోడన్.

దేవీనీవు పురాణశక్తివి భవద్దివ్య ప్రభావంబు మా
యావిష్టాత్మ గ్రహింపనేర కటులన్యభ్రాంతి వర్తించితిన్
గావంగాదగు నీదుభక్తి కరుణన్ గాయత్రి సావిత్రియున్
నీవే యాత్మవటంచు నేడెరిగితిన్ నిక్కంబు కాత్యాయనీ.

3. రాగము - నాదనామక్రియ - మిశ్రజాతి లఘువు

1. దండమిదె నీవందుకోవయ్యా - శ్రీశ్రీధరయ్యా - గండములకిక నుండలేనయ్యా॥
చండభాను ప్రకాశ దోర్దండ తేజ విలాసవందిత - మండలం
బులనేలు దొరవని యండజేరితి చండికర్మము - లుండె గుణ
ములు బాపుమోయయ్యా - నీమహిమజూపి - దండధరుని
దోలుమోయయ్యా - బాగుగ వినుమని - దండిబోధను
దెల్పుమోయయ్యా - నా ద్రోహములను - దండిగను
నీవెంచుకోకయ్యా - పుండరీక భవాదివినుతా ఖండనిర్గుణ
నిర్వికల్పా - జాండకోటి మండలంబులు నిండిజూచుచు
మొండికేయకు ।దండ॥

2 సందియబికి నుంచుశోకమయ్యా- ఈమాయజలధిని - ముందు
గతిని జూపుమోయయ్యా - ముందు సనకసనందనాదులు
సందియంబులు మానలేకా - నందమున గురుజేరిరని నా
డెందముతో నీముందుపడి ఇదు-వందనంబులు దీసుకోవయ్యా
గైకొనియు వెంబడే-ముందు ధర కథ దెలుపుమోయయ్యా
అవివేకి నై నేనందుకె దరిజేరితినయ్యా- యీమాటలన్నియు
- సందియంబున ననుటగాదయ్యా - మందమతులకు గురుడై
దిక్కని ముందుచను వారందరనవిని-సందియంబులు యికను
నా కెందుకని - యహర్నిశము జేయుదు ||దండ||

3. ఎటికీ యీమాయ జన్మంబు - ఆమాటగాదిం - కేటికి ఈ
మాయ సౌఖ్యంబు - సాటివారలు చనుట జూచియు
మాటలేమిటికనియు నీవది - ధాటిచే దరిజేరుదామని నాటి
బెట్టుక యుంటిని-ఇక మూటి దెల్పియు మూటి బాపయ్యా
ముమ్మూర్తులలో వెలి - బోటి చెంతకు జేర్చుమోయయ్యా -
ఆపైన నీతో - మాటుమణిగే మహిమజూపయ్యా- లేకున్న
యెడల - సాటివారిలో హీనమానయ్యా - నాటి నాటికి
వచ్చు కష్టము లేటికినిక చాలుచాలని-నేటగుకాటుక వత్తుల
కూటములో పాలగనియుదు ||దండ||

4. గట్టిగా నీమాట నేనమ్మి - నందుకు నాకిక - పెట్టెభారము
నీ దెగదనుమీ - యెట్టివారలు ఏమియనినను గట్టిగా నీ
పదమె దిక్కని - మొట్టమొదటనె నాతో జెప్పిన దిట్టతన

మును వదలి నన్నిక యిట్టులట్టుల జేయకోయయ్యా - నీవే బాగా - యిట్లు జేసితె అనేదెవరయ్యా - వేరనియునీవు - ఇట్లుజేసితె మెటులుండయ్యా - నేనున్నగాని - యెట్లు సహజము నీకు నవ్వుటయ్యా - చట్టవలె వెలిగేటి బయలును ఇట్టిదని నీవు జూపుకొరకై - దిట్టముగ నుండేటిమాయను- పట్టుకొని నీపాదములకిడు ॥దండ॥

5. ఖేదరహిత వినోద సంభరితా - కడ తెర్చుమో (శ్రీ) - ఖాదరార్య భక్త పోషక - వేదవేద్య పురాణాగమగాథలకు పోనివ్వకనను నీ - పాదముచే పరమొసగదవని మోదమున నినునమ్మి యుంటిని బాధపెట్టుట నీకు తగదయ్యా - దరి యాకువేగా ఖేద మొసగియు బ్రోవుమోయయ్యా - యిట్లు నీవు సాధునని సాధించకోకయ్యా - లోకంబులోన సాధు రేగితె చాల చెరువయ్యా - సాధనసంపద్విలాస నీదుదయను సాక్షిబెట్టి - నీపాదములకు నాశిరంబర్పణ యేదియొల్లక జేసేదానిక ॥దండ॥

రా॥ దేవగాంధారి - మిశ్రజాతి లఘువు.

(శ్రీ) సత్యగురురాయ దోసిలియొగ్గితి-కాచినను రక్షింపవే-

1. వాసవార్చిత చిద్విలాస సుగుణపోష - మోసము చేయకు దాసుడై యున్నాను - డాసి - మనసందున కోపముబాసి- నాగుణములకు పోనుపమునుజూపి-సంచితారులను విడదోసి- మర్మములను తెగగోసి-కృపజేసి-దిశలు దిక్పతులందరాకను,

యున్నదండీ – అసిపదంబును, దెలిపిమాయను – [illegible]
జేసియు, తీసివేయుము

పుట్టకగిట్టక పోలుపారనే ప్రొద్దు – యిట్టిదియనరానిను –
మట్టుమీరియునెపుడు. యెట్టుజూచినగాని – అట్టిదెలియను
తాను, అచలమై యేప్రొద్దు – పుట్టి-చచ్చుచును [illegible]
యీవట్టి-మాయలో, చిక్కకను, గట్టి – గయున్న [illegible]
ముట్టీ-నీవుతిట్టి-కొట్టి, చెప్పము నాదుమనసున పట్టవానిను
చట్టువలె యే – తట్టుజూచిన కదలకుండెడు [illegible]
తెలుపుదీనుడ

3. అన్నా విన్నామాయ సున్నైనవెనుక – [illegible]
బ్రహ్మము యేదో – ముందుసనకసనందనాదు [illegible] – [illegible]
వస్తువుయని విన్నవించితి వినకయున్న – [illegible]
రెవరన్న – నేనెవరిని వేడుదునీకన్న – [illegible]
మాయలు సున్న – యెన్నగా యీ లోకమంతయు [illegible]
జేసియు! సుప్రవరన్న – భిన్నములన్నియును [illegible]
తండ్రి నన్ను బ్రోవవె

4 కంటిమింటికి నడుమ అంటి అంటకయున్న – [illegible]
లేపియు – ఒంటిస్థంభముపై వాల్గ [illegible]
జూపి – యీ యంటు బాపుమని చేన [illegible]
వేత్తలవగను వింటి – నీదయకుపాత్రుడ [illegible]
గొంటి – అంటిపూతె మాయ [illegible]

స్వాంతెనూడగ -అంటు బోసియునన్ను బ్రోచియు - మంట
కలుపవె మాయగుణముల ॥ (శ్రీ) ॥

5. వేదాంత వేద్యమై భేదిమేమియు లేక - సాధనల కందక -
భేదరహితమైన బోధయే దో దెలిపి - బాధలన్నియు బాపి
భ్రమదీర్చ్యమంటేను - వాదా - లేశమైనదయ లేద మరి
వాసివి నీవుగాద - ఖేదరాగ్య నీబోధ - బల్ మేధా -
ఖేదమోద రహితమైన బోధయే దో తెలిపి వేగమె - గాధ
మాన్పియు దరియాటు యుమ బాధలేకుండగను
జేయుము ॥ (స్త్రీ) ॥

రాగం - మాయమాళగౌళ-మిశ్రజాతి లగువు

అందితే విందదమ్మా గురుబోధ-విందితే చెందదమ్మా గురుబోధ॥

1. సుందరాంగిరో వినవె-ఎందు జూచినగాని-అందు వెలుగుచు
తాను-సందు లేనిదిగ గురుబోధ - అందితే విందమమ్మా గురు
బోధ - విందితే చెందదమ్మా గురుబోధ ॥అందితే॥

2. పండువెన్నెల బయట-దండిగ వెలుగుచు - మొండిగుణము
లన్ని - చెండివేసినదె - గురుబోధ. ॥అందితే॥

3. అంగ లింగము రెంటి- సంగము దెలిసియు - సంగముగాక
- నిస్సంగమైనదె - గురుబోధ. ॥అందితే॥

4. నామరూపములన్ని-నష్టము జేసియు - కామరోగములన్ని -
కడకు చిమ్మినదె - గురుబోధ. ॥అందితే॥

5. రేపుమాపని యేటి - కోపూలుగాకనె - చూపులలోపల - నిర్లేపమైనదె - గురుబోధ. ॥అంది తె॥

6. స్పష్టముగను తాను - అష్టాంగములుమీరి - దృష్టి చేరియు అ- దృష్టమైనదె గురుబోధ. ॥అంది తె॥

7. కద్దు లేదని యేటి - వద్దులన్ని యుమాని - సిద్ధుడౌ ఖాదరు - వద్ద సిలిచినదే గురుబోధ. ॥అంది తె॥

8. ఇమ్మహిలోపల కొమ్మాలపాటిలో - సమ్మతిగను దరియా - నమ్మి పొందినదె - గురుబోధ. ॥అంది తె॥

రా॥ శంకరాభరణం - మిశ్రమ జాతిలఘుకు.

1 గురురాయ - సద్గురురాయ - నాగుణము నిలిపె - గుర్తుజూపు ।గురురాయ।

2. విన్నవించితి - నాయన - సన్నుతించితి - మన్ననతో సుప్రసన్న - నన్నుబ్రోవర ।గురురాయ।

3. సూటిబెట్టితి - నాయన - మూటినిదాటితి - పాటముగ మాటు మణిగె - చోటుజూపర ।గురురాయ।

4. చక్కగ నేలర - నాయన - చిక్కులు బాపర - గక్కునను నిక్క- మైన - ముక్కనొసగర ।గురురాయ।

5. ఇట్టిదిఅట్టిదె - గాక వట్టిదికట్టిదె - మట్టుమీరిమున్న బయలు - గుట్టుదెలుపర ।గురురాయ।

6. బూటకంబులు - నావినీటగల్పియు - మూటనిల్పిమూటిని దెల్పి మూటిని బాపర ।గురురాయ।

వా...దిగ _అంటు బొసియుసన్ను బ్రోచియు - మం
కలుగ మాయుగుణముల ॥ శ్రీ ॥

5 ... వేద్యమై ఛేదిమేమియు లేక - సాధనల కందక -
... బోధయే ...దెలిపి - బాధలన్నియు బాపి
... - ... - లేశమైనదయ లేద మక్కు
... - ...దరాన్య నీబోధ - బల్ మేధా -
... బోధయే దో తెలిపి వేగమె - గాధ
... ... దరియా ... యమ బాధ లేకుండగను
...॥ శ్రీ ॥

రాగం - మాయమాళగౌళ-మిశ్రజాతి లగువు

అందితే ... దమ్మా గురుబోధ-విందితే చెందదమ్మా గురుబోధ॥

1. ... వె-ఎందుజూచినగాని-అందు వెలుగుచు
... లేదగ గురుబోధ - అందితే ... దమ్మా గురు
... - ...తె ...దమ్మా గురుబోధ ॥అందితే॥

2. ... ల బయట-దండిగ వెలుగుచు - మొండిగుణము
... - ...సిన దె - గురుబోధ. ॥అందితే॥

... ము ...టి_ సంగము దెలిసియు - సంగముగాక
- ... దె - గురుబోధ. ॥అందితే॥

... ములన్ని-నష్టము జేసియు - కామరోగములన్ని -
... - గురుబోధ. ॥అందితే॥

5. రేపుమాపని యేటి - కోప్రాలుగాకనె - చూపులలోపల - నిర్లెపమైనదె - గురుబోధ. ॥అందితే॥

6. స్పష్టముగను తాను-అష్టాంగములుమీరి-దృష్టిచేరియు అ-దృష్టమైనదె గురుబోధ. ॥అందితే॥

7. శద్దు లేదని యేటి-వద్దులన్నియుమాని- సిద్ధుడౌ ఖాదరు- వద్ద సిలిచినదే గురుబోధ. ॥అందితే॥

8. ఇమ్మహిలోపల కొమ్మలపాటిలో- సమ్మతిగను దరియా - నమ్మి పొందినదె - గురుబోధ. ॥అందితే॥

రా॥ శంకరాభరణం - మిశ్రమ జాతిలఘుకు.

1 గురురాయ-సద్గురురాయ-నాగుణము నిలిపె - గుర్తుజూపు |గురురాయ|

2. విన్నవించితి-నాయన-సన్నుతించితి-మన్ననతో సుప్రసన్న-నన్నుబ్రోవర |గురురాయ|

3. సూటిబెట్టితి-నాయన-మూటిని దాటితి-వాటముగ మాటు మణిగె-చోటుజూపర |గురురాయ|

4. చక్కగ నేలర-నాయన-చిక్కులు బాపర-గక్కునను నిక్క-మైన-ముక్కనొసగర |గురురాయ|

5. ఇట్టిదిఅట్టిదె-గాక ఎట్టిదిగట్టిదె-మిన్నుమీరియున్న బయలు-గుట్టు దెలుపర |గురురాయ|

6. బూటకంబులు-నావినీటగల్పియు- మూటిసల్పిమూటిని దెల్పి మూటిని బాపర |గురురాయ|

7. అంచితంబుగ నాసంచిత బాధల-గాంచి వేగద్రుంచిమాయను-
ముంచు గురువరా ॥గురురాయ॥

8 యేదిగాని దై-అది ఆదిరనాదియై - మోదమలరగయున్న
బ్రహ్మ-బోధ నొసగర ॥గురురాయ॥

9. అండపిండమై-బ్రహ్మాండ భాండమై - నిండి వెలుగుచున్న
దాని-యండకు జేర్పర ॥గురురాయ॥

10. భేదరహిత-సుబోధసహిత - బాధలుమాన్పియు మోదము
నివ్వుము-ఖాదరు గురువరా ॥గురురాయ॥

11. అరమరలేలర - నాయన దరియను బ్రోవర - స్థిరమైయున్న
వరము నొసగి-దరికి జేర్చరా ॥గురురాయ॥

రాగం. పీలు - చతురశ్రజాతి లఘువు.

1. హాస్సేన్ హుస్సేనుల ఆనందచరితము - ఆశరహితులయి
వినరయ్యా - మోసము లేదిక దోషములంటక వేసటలెల్లను
వీడునయా! ॥హాస్సేన్॥

2. ధనధాన్యంబులు గోరకవారలు - దైవాజ్ఞను మదిగోరి
రయా - వినయముతో దుత ఈ జన క్షేమము కనిచూడగ
మరణించిరయా॥ ॥హాస్సేన్॥

3. ఘన పాపాత్ములు కానకవారిని మననివ్వని పని జేసి
రయా - చనిన వెనుక బహుచపలత జెందిరి - పనిమీరిన
నేమున్నదయా! ॥హాస్సేన్

4. స్త్రీల రక్షణమె సర్వధర్మమని-అకలంకులు నిర్మించిరయా-
సకల శాస్త్రములు సమర్థులకెగాని - కికలులకింకేమున్న
దయా! ॥ హాస్సేన్ ॥

5. తల్లిదండ్రులను తనయుల సాప్త్రు - నొల్లక దేహము వీడి
రయా - యెల్ల వేళ తమ మతము మీదను - యుల్లమందు
దయయుంచిరయా ॥ హాస్సేన్ ॥

6. శ్రేష్ఠత్వంబును వారికి దెల్పుట కష్టసాధ్యమయి యున్న
దయా - శిష్టులెవ్వారు కష్టంబులుపడి దుష్టులచే జనటాయె
నయా ॥ హాస్సేన్ ॥

7. యెల్ల జగంబులు యుల్లమందున - కల్లని మదిలో నెరిగి
రయా - అల్లాః యాజ్ఞకు దప్పనంతయు - ఇల్లాయని దేహ
మిడిరయా ॥ హాస్సేన్ ॥

8. దక్కనంబులు యెక్కువ బలికెడి - కుక్కలకిదియె మేరు
కయ్యా! - నిక్కముగ మది నిలకడ గలిగితె - అక్కరంద
రిది తీర్చిరయా ॥హాస్సేన్॥

9. సాకారంబులు జరుపుచు నుండియు - ప్రాకటమదిలో ప్రబ
లిరయా - యేకాంతరూఢ మిదియని దెలుపుచు వింతల
దేహము వీడిరయా ॥ హాస్సేన్ ॥

10. సుతులకోసమై జగములో జూడగ - పితరులు జను
యసాధ్యమయా - అతులిత సౌఖ్యము లందరికివ్వను -
మతితో జనులారెందరయా ॥హాసే॥

11. ఆట్టికార్యములు ఆనందంబుగ – గట్టిగ జరిపెతే ఘను
లయ్యా పట్టును మోక్షము ప్రబలును వారికి – వట్టి
మాటలచె కాదయ్యా! ॥హాస్సేన్॥

12. హెచ్చుగ జగమున యెక్కువైన పనుల్ – హెచ్చరి
కతోనే పింటినయా – ఇచ్చుట చచ్చుట యెవరికి వడదని-
హెచ్చుశాస్త్రములు చెప్పినయా! ॥హాస్సేన్॥

13 సాధులైనవారి సముదమునకై ఖాదరుపాదము నమ్మి
తయా! – మోదము దరియాను ముదమున నొసగియు –
వాదభేదములు మాన్పినయా! ॥హాస్సేన్॥

రా॥ కిర్వాణి - చతురస్ర జాతి లఘువు

. వేగిరమిందురావ - వేదన బావలేవ – నీకగువారిబ్రోవ –
మాకగుత్రోవగావ- ॥వేగిర॥

2 జలనిధిలోన జొచ్చితో-జలచరమై నటించితో – నిడుదగు
కొండ నెత్తితో-కిటివై జన్మమెత్తితో ॥వేగిర॥

3. ప్రహ్లాదుని గాపాడితో-బలినటుల వంచించితో – బాబుతల
గోసిరో-పట్టణమెడలగొట్టిరో ॥వేగిర॥

వల్లవులిండ్ల బడితో – గొల్లలతో, దొంగలితో – కల్లును
ద్రావి బడితో-కాళ్ళుచేతులుం లేవో ॥వేగిర॥

5. తురగావాహుడవై తివో-వరభక్తుల పాలించితో – కరుణను
దరియాందాసుతో-మురిపెములో వర్తించితో ॥వేగిర॥

రాగము — సహాన. త్రిశ్రజాతి లఘువు.

1. తరుణి నిజగురు భావము — పరిపూర్ణ మచలము — పరాత్ప
రద్వయరహితము నిర్వికల్పము నిరాకారము — నిర్గుణ
నిర్గంధరహితము. ॥తరు॥

2. తరుగు లేనిది పరిపూర్ణము — పెరుగుటయుగాక — మరుగు
లేని దచలము — ఎరుక మరుపునరాక యెప్పుడు — వాక్కు
రీతిగనున్న బయలిది — లెక్కగురుపరుచెగనుంగొనిన — తిర్గి
జన్మము మరలబోదిది. ॥తరు॥

3. ఏపెత్తనము లేకున్నది — సత్త్వజగతితో — పొత్తునెరుగక
యున్నది — సత్తుచిత్తానందరహితము — చిత్తములో యే
తప్పునెరుగక — బొత్తిగ గనలేని దేహము — రిక్తులకు
రక్త భ్రాంతి. ॥తరు॥

4. సృష్టికిని ముందున్నది — నష్టంబుగాని — ద్రష్టరహితంబై
నది — వ్యష్టియును సమిష్టిగాకను — నిష్టనీమము లేమి లేకను.
అష్టతనువుల కావలది — స్పష్టముగ గన్పట్టుచున్నది. తరు

5. మూలమేమియు లేనిది — గుర్తెరుగు దేహము — బేలైని
నే మున్నది — చాలు మెరుక జోలిలోబడి — కూలనేటి
పాలుమాలక — ఈ లీలెరిగి గురుకీలుగనుంగొన — జాలమే
నిర్ణయ మెరుగును. ॥తరు

6 ఇలను ఖాదర్ గురునీ — కృపచే — మలినమిరాడి దరియా
హుశ్శేని తెలిసి తెలియకున్న భావము — తెలిపితి నిది సత్య

ముగను - కాలకాలముగాక యున్న - లీలయెనిజమనుచు నమ్మి. ॥తరు॥

రాగము - భైరవి - మిశ్రజాతి లఘువు

దైవశోధన చెయ్యాలి - ఇలలో జనానవుడు
యికపాటుబడితె ఫలముందని-పలికె వేదములు॥

1. భ్రమలు పోనడి వెర్రిజనమూ-భజనచేయుడి భక్తితోను
ప్రేమతో ఈయుట్టి ఘటమును- పెంచి సకలము
కూడబెట్టక ॥దైవ॥

2. వుండబోదిది ఖండితముగ-కుండవలె మూనాళ్ళుండియు -
నిండుచీకటిలోన పొర్లుచు-కుండజారి పగలకమును పె ॥దైవ॥

3. అండములో పిండమై-బ్రహ్మాండమై తా వచ్చియున్నది-
గండుమీరి మాయగప్పక- పండుకోతివలె
వణకకముసుపె ॥దైవ॥

4 నాళ్ళు నరములు - కీళ్ళు యెముకలు - తోళ్ళు రక్తము
మాంసపుకండలు - మళ్ళశుక్లము మెదడు గూడక - వెళ్ళి
పోయె విధము గనుగాని ॥దైవ॥

5. తల్లిగర్భమునందుచదివిన - తొల్లి చదువు మళ్ళి చదివితె -
కల్లలేని మానవులకు-ఎల్ల కేసుగు ఎదురై నిలచు ।దైవ॥

6. బట్టబయలుగ దెలియు నెప్పుడు-వట్టిపనాటల వాదములేటికి
గట్టిగను ఎరుకంతమునగల-యిట్టిదని మది తెలసి నీవిక ॥దైవ

7. ఇత్తరి యాశక్తితో తా-నుత్తదేనని తెలిసి యావల-వృత్త
బయలెసత్తని తన-తత్తరలు అణగంగ యిక ॥దైవ॥

8. ఉన్న దున్నదన్న దానిని-సున్న జేసె గురుని జేరి -
ఎన్నివిధములనైన మొరక-కన్న శూన్యంబేది లేదిక ॥దైవ॥

9. వాదభేదము లేక ఖాదర్-పాదములకె దర్యానమ్మి
వదలక వందన మొనరగెను-బోధలను చవిచూచియిపుడు॥

రాగము - ఆనందభైరవి - మిశ్రజాతి

ఎందుకొచ్చాను-మెవ్వరో నేను-ఎరుగకున్నాను.

1. సంధిదెలిపె దాతవని నిను - సంతసమ్మున నమ్మితిగ-మంద
మతినని పీడక-తంత్రిడివలెగని పెంచినావు ।ఎందు।

2. భేదము లేక-మోదము నివ్వ-సాధురక్షక వాదభేదములను
వైదొలగియున్నావు - మాధవ నిన్నునే మరువకున్నానుగ
।ఎందు।

3. నిక్కముగాను-నిజగురుడ నీవె-చక్కగ నేలు మక్కువలరగ
నిన్ను-మరిమరి వేడితిని - చీకటి పీడగొట్టె - జ్యోతివినీవెగా
।ఎందు।

4. ఇలవేల్పులను - తల్వగబోను-నిను నమ్మినాను-సగుణనిర్గుణ
ములకు - సమకూడి యున్నావు - సత్యమేనీవని నిత్యము
నమ్మితిగ ।ఎందు।

5. తలవంచినాను - వందనమిదె - కలకాలమును, జగములు
నీవెగా-జడస్వరూపుడవు-అగములు నీవెఘనుడ-యుగము
లేలేటి విభుడా ।ఎందు।

6. గురుహుసేన్ తోడ - నెదనమ్మో - ఖాదర్ మస్తాన్ జూడ
గురుపాదతీర్థము - మరువక గ్రోలుచు
దర్యాహుసేన్ను నే - పొంచినినుగాంచితి. ॥ఎందు॥

రాగము - నాదనామక్రియ - మిశ్రజాతి లఘువు.

1 దేవ దేవ మహాభావుని- దివ్యచరితము వినరయ్యా-ఆనంద
ముగ ఆలకింపుడి - ఆర్యుల ఘనమిది గనరయ్యా. దేవ.

2. వింత వింతైన నీ పూరికి తొమ్మిది -కంతలున్నవిగనరయ్యా-
దీని అంతుదెలిసిన దొంగలార్గురు - చెంతనున్నారు చూడ
రయా దేవ

3. ఎనిమిదిమంది వేటగాండ్రు - నున్నారు వారలను చూడ
రయా - వశఃబూని వీరిని పలుకరించిన - పావముకలదు
నమ్మరయా దేవ.

4. వచ్చిపొయ్యేటి త్రోవలుగొట్టేటి - వట్టి మూర్ఖులను కన
రయ్యా - విచ్చలవిడిగ తిరిగెదరెప్పుడు - వచ్చిదొంగలను
చూడరయ్యా. దేవ.

5. రంభ ఊర్వసి మేనక ముగ్గురు - రాజ్యమేలుచు నుండె
నయ్యా - కూర్చొని లోపల కులుకుచువీరలు - కొంపలు
యార్పెరు నమ్మరయా!. దేవ.

6. వాదభేదములు వదలి ఖాదర్-బోధలువిూరు వినరయ్యా -
మాధవుండుదర్యాకిపుడు_బాధలు తీర్చెను వినరయ్యా దేవ.

. రాగము - కళ్యాణి - చతురశ్రజాతి లఘువు

1. మెరుపు బంగరు కళలు కలిగిన—ఉలుక పలుకుల చిన్నది
పలుకులో పరమార్థ మున్నది—పరమపదవికిసూటది ॥మెరుపు॥

2. పూర్ణచంద్రుని ఉదయము లలో—పుష్పలీలలు గాంచదీ-
దాని తాకారము తెలియకున్నదై - అది లెక్కకున్
మొదటున్నది ॥మెరుపు॥

3. ఆది అంత్యము లేని లేను—అచలమై తానున్నది—అది
గనగను నవరితరము - ఆద్వితీయమైనది ॥మెరుపు॥

4. సుందరంబుగ గురుని భజన—నీమందిరంబున సేయుమన్నది
బంధములు విడబాసిపోవును - సందియంబిడి
గురుస్మరణ మరువకన్నది ॥మెరుపు॥

5. నామరూపము లేసి కళయిది—కామరూపం బైనది—
ధరణి గగనమునకంటి—అగమ్యంబై తా నున్నది ॥మెరుపు॥

6. అగ్ని కాలదు గాలికందదు - అంబు చెలనము లేనిది
చలికి వణకదు. అలసి పెరుగదు—ఆలుబిడ్డలు లేనిది ॥మెరుపు

7. యజ్ఞములు భువిచేసి పోను - యాజులైన కాదది
ప్రజ్ఞ కాహంబ్రహ్మ తెలిసిన—సజ్జనుల పరమైనది ॥మెరుపు॥

8. తెలుసునని గర్వించువారల - తెలవికావలనున్నది —కంఠ
శోష్పన కన్నుగానది - ముండలకు గనరాదది. మెరుపు.

9. సంధి తెలియక మూఢజనులు—సజ్జనులను నింది తురు—అందు
తప్పని తెలియబాలక - నరకము నుగాంతురు. మెరుపు.

10. అందమైన మేడలోను - సుందరంబుగ నున్నదీ-అదిగన్న
వారికి మోక్షమున్నది-యెన్నతరముకానిది. మెరుపు.

11. భక్తులైనవారికినే - ముక్తినొసగెద నన్నది-ఏమిఎరుగని
వ్యర్థులకు - యమదండన సేనన్నది. మెరుపు.

12 వెదకిన కనబడని వస్తువు-వెంటయున్నదన్నది - సతతము
గురుహితవు తెలిసితె - పతితపావనమన్నది. మెరుపు.

13. అన్నిరోసియు నన్నుతరచితె - జన్మతీర్చెదనన్నది - జన్మ
లోకడసారి జన్మ - జన్మయిదెనని యన్నది. మెరుపు.

14. అంతటను యాబ్రహ్మముండియు-ఆటలాడుచు యున్నది -
అంతు తెలిసిన పెద్దలకు - అధికసంతసమైనది మెరుపు.

15. స్పష్టముగ నమ్మిన వారికి - ఇష్ట దీర్చెద నన్నది-
నిష్టచే సద్గురుని నామము-ఇష్టముగ ప్రార్థించది- ॥మెరుపు॥

16 ఎన్ని జెప్పిన వినదుగ- అది సున్నజుట్టిన కనదుగ
తిన్నగ తా తనను జూచిన-తానన్నదివట్టి మట్టిగ ॥మెరుపు॥

17. హంసరూపంబైనది-యేహింసలు లేకున్నది
సంశయంబులు దీరిన-పరహంస తానైయున్నది. ॥మెరుపు॥

18. నాటకంబదిచూడరా-ఇది వాటమైనది కాదది-బూటకంబున
బుట్టి చచ్చును - బాట గానపదేమది ॥మెరుపు॥

19. ముట్టురక్తము మురికి దేహము-సూత్రపురుగులగుంటది-
అనిత్య దేహము నీటిబుగ్గ - ఏమిలేదని నమ్మది ॥మెరుపు॥

20. నాటిపై నూరేండ్లు బ్రతికిన-కాటికేగక నుండది-
బాటతప్పితె బండబూతులు-బాబుకోపము జేసెది ॥మెరుపు॥

21. లేదు లేనే లేదు రాయిది - కాదు కానే కాదది -
సాధులన్న బోధవిన్న-నాదవార్తలు కలుగది ॥మెరుపు॥

22. సాధుజనులకు సాగదీసె - సాధనోకటున్నది
బాధగురువులబోధనవిన్న —గాధలోబడిపోకది. మెరుపు.

23 గుర్తుగదర్యాదం చితనే - ఖండరాత్మయున్నది - దాసుడై
యిక దోసిలొగ్గిన - ని సికాగ్ర మెనన్నది. మెరుపు.

శ్రీ గురు పాదసపర్య మంగళహారతి

రాగము - సురటి - ఖండజాతి లఘువు.

1. శ్రీమదఖండ పరశివగోపన్నా యల్ల - స్వామీ యద్వాను
బ్రహ్మమై మునిస్తోమ-ప్రేమచేసిద్ధిష్ట బిలిచి యున్నమస్వామ్-
నాము లె శ్రీ మంగళస్వాములకు-జయమంగళం మంగళం।
సద్గురుదేవా. ।మంగళం.

2. శ్రీ శుభావహమై చెలగుచున్న యచల-మేసారకను కృప
జేసి పుచ్చి-భాసిల్లుచును ఎదుర బొరదోలిసట్టి-వాసిగల
శ్రీ హాసన్ గోపికులకు ।జయ మంగళం।

3. దశదశలను నిండి పరిమళగానను దండి - అసిపదాతీతమై
యలరుచుండి - రసికులకు మూనన్న రాకపోకలు దీర్చి-
యశము గాంచిన శ్రీబాలసాహెబు ప్రభువకు ।మంగళం।

4. స్వస్తికాత్రయ సద్వస్తు విన్యస్త ప్రశస్త మస్తకమూ శ్రీహస్త
మూంచి-ప్రస్తుతిగుణాల శుభస్థితినిడియు-తథాస్థని కృపనింపు
దస్తగీరుస్వామికి ।మంగళం।

5. లక్ష్య లక్ష్యాతీతసాక్షి విలక్షణాధ్యక్షులై అక్షయ కటాక్ష
ముంచి-రక్షించి (శ్రీ) గుండా గారుక్షితీంద్రునకు-మోక్ష
మొసగిన మొహిద్దీన్ పాషా ప్రభువర్యునకు ।మంగళం।

6. నారోదార వరధీర సంతత - నిర్వికారవరా పరిపూర్ణ మేర్ప
రించి -జేరానివ్వక నెనుక నాయాధిక సేవ - లూరబ
ల్కిన మొహిద్దీన్ పీర్ ధీవర్యులకు. మంగ.

7 వాసవార్చిత చిద్విలాసావరా బహార్రుప - దేశముచె జన్మ
నాశాబుద్ధి - తీశామీడక కృపజేసితినని తృటిలో -బాస
గొన్న హుసేన్ దేశికులకు జయ మంగ.

8. ఆది అంత్యములేకనాద్యై పొలుపొంది - మేది నాకాశ
ముల ప్రాధాన్యమయి - ద్వాదశి షోడశి లేదాని నిజ
బోధ-పాదుకొల్పిన స్వామి ఖాదర్ మస్తాన్ ప్రభో. మంగ.

9. ఆర్యగాంభీర్య నిజశౌర్య పరాక్రమ ధుర్యాద్వసహాయ
చాతుర్యమని-నాద్యాథ ధ్యాత్రైశ్వర్య వైభవమిడిన-
దర్యాహుసేన్ షా ప్రభువర్యునకు జయ. మంగ.

10. భాసుర చిదచిద్విలాస పరిపూర్ణప్రకాశ - దేశముచే ఎరుకదీసి
వైచి - దేశిక నిరాకార సాక్షి (శ్రీ) ఖాదర్ - శివస్వామి
సుకీ జన మాళికి మంగళం జయ మంగళం.

నయ్యర్ మహబూబ్ - బేగం సుజానాబీ

నూరుల్ తఖ్సీం

తసనీఫ్

షేక్ ఖాదర్ మస్తాన్ అలీషా ఖాదరి

తెనుగు సేత

విభాజ్య జ్యోతి

కొమ్మాలపాడు

అద్దంకి తాలూకా

ప్రకాశం జిల్లా

ఈ గ్రంథమునకు సంబంధించిన సర్వహక్కులు నా ఆధీనము. నా అనుమతిలేక యీ గ్రంథముకాని, ఇందలి భాగములు కాని అచ్చు వేయుటకు వీలులేదు. అనుమతి పొందగలరు. రిజిష్టరు నెం. 701/48.

బిస్మిల్లా హిర్రహమా నిర్రహీం

నూరుల్ తక్సీం

1. రబ్బనా యారబ్బనా యారబ్బనా
   రబ్బనా నాహోసకె తేరిసనా

2. అల్ల అల్ల తూహమారా కిర్దిగార్
   అల్ల అల్ల తూహిహై పర్వర్దిగార్

3. అల్ల అల్ల తూహమారా హైగనీ
   అల్ల అల్ల తూహమారా హైధనీ

4. అల్ల అల్ల తూహమారా కారోబార్
   అల్ల అల్ల హంపెహో తేరా పియార్

5. అల్ల అల్ల తూహమారా హైకరీం
   అల్ల అల్ల తూహమారా హైరహీం

6. కర్తాహుఁ తేరె నబీకా మైబయాన్
   తూదియా వున్కుజహాఁమె ఇజ్జొషాన్

7. నూర్సె తేరెహువెహైఁ యారబీ
   తూబనాయా వున్కు హయ్యా తున్నబీ

8. ముస్తఫాకు తూకియా జాహెర్అవల్
   తూఘుపాయా నూర్కె దర్యామెమల్

తెనుగు సేత

విభాజ్య జ్యోతి

శ్రీ సర్వ పోషకుడవు శ్రీ జగదీశ్వరా
నీ స్తవంబును సేయ తరమౌన శ్రీకరా.

నీవె కర్తవు మాకు నిత్యసర్వేశ్వరా
పాలకుండవునీవె భక్త విశ్వేశ్వరా.

దాత నీవే మాకు ధర్మజన ప్రియుడా
కామితార్థములిచ్చు కరుణాసముద్రుడా.

సన్మార్గమును జూపు సర్వమంగళకరా
నీ ప్రేమలో ముంచు నిజనిఖిలేశ్వరా.

సర్వుల రక్షించు సాధుసజ్జన ఘనా
హిమవీక్షణంబుల మమ్మేలు పావనా.

చెప్పబూనితి నీదు ప్రవక్త సుచరితము
నీవే కీర్తించితివి ముందా బుధుని ఘనము

ని తేజమున్నొసగి ఇహామునకు బంపి
అమరునిన్ జేసి ని వొసగితివిగ కీర్తి

ముస్తఫా తేజంబు సృష్టించి నీవు
నీ తేజమను లహరి యందుంచినావు

9. ముస్తఫాకె నూర్కామా మూర్కర్
ఖుద్‌తూ ఆషఖ్ హోగయా ఉన్కేఉపర్

10. ముస్తఫాకె నూర్సెహి అయ్‌ఖుదా
తూ జమీనోఆస్మాఁ పైదాకియా

11. ముస్తఫాకె నూర్సెషంసొ ఖమర్
తూసవాఁరా ఔర్‌తారె ముఖ్తసర్

12. ముస్తఫాకె నూర్సెదో ఆలంబనె
ముస్తఫాకా నూర్హై సాబ్‌కెకనె

13. ముస్తఫాకా నూర్హైసాబ్ బాకమాల్
ముస్తఫాకా నూర్హైజల్లో జలాల్

14. ముస్తఫాకా నూర్హైసాబ్ కారోబార్
ముస్తఫాకా నూర్హైసాబ్‌మె బహార్

15. ముస్తఫాయే ఖాస్‌తేరె నూర్హై
ముస్తఫా కానూర్సాబ్ మామూర్హై

16. ముస్తఫాహై ఖాస్‌తేరె పాక్‌జాత్
వున్సె పైదాహోగయె సాబ్‌కాయెనాత్

17. ముస్తఫాకె నూర్కు లేకర్ జహూర్
తూసవాఁరా సాత్ జన్నత్కు మష్హూర్

18. ముస్తఫాకె నూర్సెహి బర్‌ఫలక్
తూబనాయా హైఖుదాహూర్లో మలక్.

బహుకాలమునకా తేజమున్దర్శించి
గాఢమౌ ప్రేమలో లీనమై దీవించి
ముస్తఫా జ్యోతితో ఓ పరమేశ్వరా
భూ నభోంతరముల సృష్టించినావయా

ముస్తఫా తేజమున రవిచంద్రులను జేసి
నక్షత్రములనందు సరిజేసి సమకూర్చి
ముస్తఫా జ్యోతిలో ఇహపరంబులు బుట్టె
ముస్తఫా తేజంబు ములోకములు నిండె

ముస్తఫా జ్యోతియే అన్నింట మూలము
ముస్తఫా జ్యోతియే మహిని ప్రకాశము
ముస్తఫా తేజమే సర్వకర్మల నుండు
ముస్తఫా తేజము బహుశాంతమై యుండు.

ముస్తఫా నిజమైన శ్రీమూల తేజంబు
ముస్తఫా తేజంబు పరిపూర్ణ పుంజము.
ముస్తఫా పరిశుద్ధమౌ నీదు రూపము
అందుండి బుట్టె నీ బ్రహ్మాండ భాండము.
ముస్తఫా జ్యోతితో ఓ భూతలేశ్వరా
సప్తస్వర్గాలను అలరించినావయా.
ముస్తపా జ్యోతితో నాకలోకంబున
సృష్టించి తమరుల సంతోషభరమునా

19. ముస్తపాకే నూర్సెధీ యేక్ బాత్
యేక్ బాజుమెభిథా జుల్మత్ ఖాత్

20. ర్ సె జుల్మత్కు జబ్ దూర్ కర్
బనాయా సాత్ దోజఖ్ కాజోఘుర్

21. సఖ్త్సె దోజఖ్ క్తైఁ పైదాకియా
వహాఁ ఖబర్ దారి ఫరిష్తోఁ కుదియా

22. ఓ ఫరిష్తే పాక్హై యా రబ్బనా
కర్తెహైఁ తేరీ హామేషా ఓ సనా

23. రబ్బనా తేరె అమర్కు భూల్ కర్
కాఫిరాఁ బేషక్ పడె దోజక్కె అందర్

24. ముస్తఫాకె హుక్మ్ పర్ జో నాచలె
ఓ హజారోఁ సాల్ దోజక్ మె జలె

నైహై ఫుర్కు ముస్తఫాకెఁ పైరవీఁ
ఫుర్కు ఉఖ్బామె నహీఁ జల్వాగరీ

జో ఖుదాకె హుక్మ్కు కర్తా ఖబూల్
జో చలేగా జగ్మె బహుక్మె రసూల్
ఓతో బేషక్ హోగయాహె రహమతీ
ముస్తఫాకె ఫైజ్సె హో జన్నతీ

ముస్తఫా జ్యోతిలో కలదొక్కమాట
ప్రక్కనాయుండెను గాఢతమ మకటా.

గాఢతమమును వ్యాప్తిపరచితి వీవు
సప్తనరకములను సృష్టించితి వీవు.

కఠినశిక్షలకది నిర్మాణ మయ్యెను
నీభటులచోట నిజదాసు లయ్యెను

పరమ పవిత్రులు నీ భటులెల్లను
నీ ధ్యానమేవారి దినచర్య లయ్యెను

పతితపావననామ నీ బోధ మరచితిరి
ఘోరమా నరకాన బహు బాధలందిరి

ముస్తఫా ఆజ్ఞల పాటించలేకున్న
వెయ్యేండ్లు నరకాన గ్రమ్గుదుఘోరన్న

ముస్తఫా బోధలు బుద్ధితో వినకున్న
భగవాను తేజము గనలేడు పరమునా

దైవాజ్ఞ పాటించు ధరయనఘాత్ములు
ప్రవక్త బోధలు విను సుచ్ఛరితాత్ములు

దైవ కటాక్షముల్ బడయుదు రందరు
ముస్తఫా దయవల్ల స్వర్గమం దుందురు

28. ముస్తఫాకె షాన్మె బోలుఁ బయాన్
తుంసునో దిల్సె మేరె అయ్ భాయిజాన్

29. హాఖ్ హువా సిర్రెఖుదాయె పాక్ జాత్
పాక్ హై రూహెమహమ్మద్ వుస్కెసాథ్

30. దాయాంమె ఖాయంనబీమె హైఖుదా
ముస్తఫా ఖుద్‌రబ్సె మిల్కర్ హైసదా

31. హైమహమ్మద్ ఔర్ ఖుదాకా యేక్ రాజ్
రాజ్‌సే దోనో జహాఁకీ సర్‌ఫరాజ్

32. మిాంకే పర్దేసె ఆయా భేద్‌సాబ్
ముస్తఫా జాహెర్‌హువె బాతిన్మెరబ్

33. గన్జ మఖ్ఫిమెఁ రఖానూరె నబీ
హాఖ్‌కియా యిస్‌నూర్కు ఆదంసఫీ

34. జబ్‌వో ఆదంకు బనాయా హైఖుదా
అప్నెనామా సాబ్‌సిఖాయా హైఖుదా

35. జిన్ ఔర్ రక్కాస్‌దేవా థేకుబల్
హోగయే పైదావోఁ ఆదంకె అవల్

36. నాలిమె వోలోగ్ హాఖ్‌సె కారొబార్
ఆఖిరత్కు వోహువెహైఁ ఖారొజార్

చెప్పబూనితి ముస్తఫా వారి ఘనములు
తమ్ములారా ! వినుడి అభిమాన రహితులు

స్వయం తేజస్కుడై యుండె దేవుడు
స్వయముగా మహమ్మదు అతని యందేయుండు

శాశ్వతంబుగ మహమ్మదందుండు దేవుడు
సర్వదా మహమ్మదు దేవుని యందుండు

సృష్టికర్తతో మహమ్మదేకమైయుండెను
గుట్టుగ ఇహపరంబుల నేలుచుండెను

మూలప్రకృతివల్ల కలిగె యీ భేదము
ఇహమందు ముస్తఫా పరమందు దైవము

చాటుగా నుంచెను ప్రవక్త తేజస్సును
ఆతేజ మందున సృష్టించె ఆదమును

ఆదమున్ సృష్టించి యారక్షకుండును
సర్వనామంబుల నెఱుకతా పరిచెను

పృథ్వియందున రాక్షసులు పూర్వముండిరి
ఆదం ప్రవక్తకు ముందె జన్మించిరి

దైవాజ్ఞలను పాటించకుండగా
తుదకు నాశనమైరి కులసమూలంబుగ

37. అ్రమసె ఆదంకు హాఖ్ పైదాకియా
ముస్తఫాకె నూర్ కాజల్వా దియా

38. హాఖ దియా ఆదంకె తైఁ ఇష్టోబహాఁర్
జబ్ కియా నిస్బత్మెహవ్వాకు తయార్

39. జబ్ వో ఆదం బీబి హవ్వాసె మిలె
ఇన్సానోఁకె జాత్కె-దర్ భి ఖులె

40. ఫైలిహె ఔలాద్ ఆదం జోఅసల్
హైవో సొబ్ ఔలాద్ హవ్వాకి నసల్

41. దాదా వో ఆదంసఫీతో యేక్ హై
వున్సె ఇన్సానా సొభి కై లాక్ హై

42. హాఖ్నె ఆదంకు బడా రుత్బా దియా
సొబ్ మలాయక్సెభి వో సిజ్దా లియా

43. బా ఆదం ఆదం హువేహైఁ బానసీబ్
బే అదబ్ ఇబ్లీస్ హువాహై బే నసీబ్

44. జో నబీ ఔలాద్ ఆదమ్కె హువే
వో సొభీ థె దోస్త్ అల్లాఃకె హువే

45. షీష్ పైగంబర్ బడేథే నామె వర్
వున్కు హాఖ్‌కాథా బొహత్ ఖౌఫొఖతర్

భగవాను డాదమున్ సృష్టించి బంపెను
ముస్తఫా జ్యోతిని అతని యందుంచెను

మహా భ్రాంతులిడి ఆదమున్ జేసెను
హవ్వాను సృష్టించి తోడుగ బంపెను

ఆదము హవ్వాలు వొకచోట జేరగా
మానవ సృష్టియె మొదలాయె జూడగ

సర్వత్ర వ్యాపించె ఆదము సంతతి
హవ్వా సుగర్భాన పెరిగెనా యుత్పత్తి

మూలపురుషు డొక్క ఆదమై యుండెను
లక్షలాది ప్రజలతనిచే గలిగెను

ఘనతలన్ రక్షకుండాదమున కిడెను
దైవదూతలు మ్రొక్క సాష్టాంగ పడుచును

జ్ఞానియై ఆదము జాతకుండాయెను
అజ్ఞాని ఇబ్లీసు దుర్గతి నందెను

ఆదాము సంతతిలో కలిగిన ప్రవక్తలు
దైవకృపను బొందగల్గిరి సర్వులు

షీషను తిరువక్త బహుగుణ శ్రేష్ఠుడు
నిత్య దైవధ్యాన సత్ప్రవర్తన రేడు

46. వున్కా భి అల్లాః దియాథా మర్తబా
అన్బియాఁకు కౌన్ జానె హాఖ్ సివా

47. యేక్ దిన్ పూఛేథె పీష్ బాప్సె
బా అదబ్ హోకర్ బడె ఇన్సాఫ్సె

48. అర్ష పె అల్లాఃకా హార్ జా హైనాం
సాత్ హై మష్హూర్ వుస్కా కిస్కా నాం

49. సున్కా జబ్ ఫర్మాయె ఆదం అయె పిసర్
బోల్తాహూఁ సున్లె ఖస్సా ముఖ్తసర్

50. గజ్జ మఖ్ఫిమెఁ ఖుదాయె పాక్ హై
నూర్ వుస్కా ముస్తఫాకో లాక్ హై

51. యేక్ హై సాబ్కా ఖుదా పర్వర్దిగార్
గజ్జ మఖ్ఫిమె రహావో కిర్దిగార్

52. బీజ్కె మానింద్ జల్లో పానహు
మోడ వుస్కా హైరసూల్ వా అబ్దహు

53. ముస్తఫాకె నూరుకా తఖ్సీం కర్
కైసెకైసె వో బనాయా ఖూబతర్

54. నూర్ పిషానీమె మేరే రఖ్ దియా
మైభి దిల్ రబ్కా హుజూరీ మే దియా

వారికా మహాకీర్తి దేవుడే యిచ్చెను
ప్రవక్తలు యెవ్వరో దేవుడే యెరుగును

ఒక్కనా డడిగెను పిత్తమ తండ్రితో
వినయంబుతోడను అతి భయభక్తితో

అరషు పీఠంబున దైవ నామంబుండెను
యెవ్వరిదో ప్రక్కన మరొక నామంబుండెను

ఆ మాట విని ఆదమిట్లనె సుతునితో
వినవయ్య జెప్పెద చరిత క్లుప్తంబుతో

అతి రహస్యంబుగ దాగున్న దాకళ
మహమ్మదు రూపమై యున్నదా సత్కళ

వొక్కడై సర్వులతా బ్రోచు దేవుడు
అతి రహస్యమైయుండె ఆ పరమాత్ముడు

బీజంబువలె నుండు యీ పరమాత్ముడు
బీజ చారగనుండె ముస్తఫా యనఘుండు

ముస్తఫా తేజమున్ వ్యాప్తిగా తాజేసి
సృష్టించె దేవుడు యెన్నెన్నొ తా భ్రమసీ

ఆ కాంతి నా లలాట మందున్నది
మనసు దేవునియందు లీనమైయున్నది

55. మేరాసె తుఝ్‌మెభి ఆయాహై జహూర్
కర్ పఛానత్ వో మహమ్మద్ కాహైనూర్

56. ఇస్ వజః సీనాబసీనా జాయెగా
భీవో ఖత్ముల్ ముర్సలీన్ హో ఆయెగా

57. పాయెగా ఆఖిర్ జమా పై గంబరీ
దో జహాఁమే హైవుసీకు ఖుస్రుయి

58. వుస్కా కల్మా అంబియామెఁ మొతెబర్
వుస్కి ఉమ్మత్ హోగయి సాబ్ భినపర్

59. తా చలె మహషర్ తలగ్ వుస్కా కలాం
అన్బియామె వో బడాహోవె ఇమాం

60. వుస్కె ఉమ్మీద్ వార్ హైఁ హం సాబ్ జన
వో వసీలా హంకుహై మహషర్మనే

61. ఇస్ తరహా ఫర్మాకె ఆదం ముఖ్తసర్
జబ్ చలె ఘుర్కా యహాఁసే హోగుజర్

62. బాప్కా ఫర్మానుకా లేకర్ జహార్
షీష్‌నె కర్కే తసవ్వఫ్ పాయె నూర్

63. ముస్తఫాకె నూర్ పర్ కర్కే నజర్
మస్తహోకె యుఁకహెవో నామెవర్

నా లోనగల దీప్తి నీలోన జేరెను
అదియు మహామ్మదు తేజమని తెలిపెను

ఈ రూపమున వచ్చు ఆ దివ్యకాంతిలో
